# సూర్య

17వ వసంతంలోకి

వైయస్సార్ కడప జిల్లా | అన్నమయ్య జిల్లా

శనివారం 23 డిసెంబర్ 2023 : పేజీలు 14


## మోక్షసిద్ధి ప్రసాదించిన మహా పుణ్య క్షేత్రం

**-ముక్కోటి ఏకాదశికి ముస్తాబైన ఆలయం -నేడు ఉత్తర ద్వార దర్శనం**

**-రామాపురంలో వెలిసిన మోక్ష నారాయణ స్వామి..**



కమలాపురం మేజర్ న్యూస్: పురాణాల్లో శ్రీరాములవారికి మహావిష్ణువు మోక్షసిద్ధి ప్రసాదించిన మహా పుణ్యస్థలం రామాపురం క్షేత్రం వైకుంఠ ఏకాదశి సందర్భంగా శనివారం ఉత్తర ద్వారా దర్శనాన్ని ఏర్పాటు చేసినట్లు ఆలయ నిర్మాణ కర్త పుణ్యభూమి చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ ప్రముఖ సంఘ సేవకులు కాశీభట్ల సత్య సాయినాథ్ శర్మ తెలిపారు, శ్రీ మహాలక్ష్మి సమేత మోక్షం నారాయణస్వామి మిగతా 2లో

## స్థానిక సమస్యలకు..

# మండల స్థాయిలోనే పరిష్కారం

**-జెసి. ఫర్మన్ అహ్మద్ ఖాన్**



**రాజంపేట,ప్రతినిధి మేజర్ న్యూస్ :** గ్రామ స్థాయిలోని సమస్యలను.. మండల స్థాయిలోనే అర్జీదారుడు సంతృప్తి చెందేలా పరిష్కారం చూపాలని.. జాయింట్ కలెక్టర్ ఫర్మన్ అహ్మద్ ఖాన్ అధికారులకు సూచించారు. శుక్రవారం రాజంపేట ఎంపిడివో కార్యాలయంలో మండల స్థాయి "జగనన్నకు చెబుదాం" స్పందన కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ ఫర్మన్ అహ్మద్ ఖాన్ తోపాటు ఆర్డిఓ రామకృషారెడ్డి హాజరై ప్రజల నుంచి అర్జీలను స్వీకరించారు.ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ నిర్ణయం మేరకు గ్రామ స్థాయి సమస్యలు.. మండల స్థాయిలోనే త్వరితగతిన పరిష్కారం అయ్యేలా మండల, జిల్లా స్థాయి అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. జిల్లా కేంద్రానికి రాలేని వారి సమస్యలను స్థానికంగానే పరిష్కరించే దిశగా మండల స్థాయిలో ప్రతి బుధ, శుక్ర వారాల్లో ఒక్కొక్క రోజు ఒక్కో మండలంలో "జగనన్నకు చెబుదాం" స్పందన కార్యక్రమాన్ని నిర్వహించేలా రాష్ట్రప్రభుత్వం అత్యంత ప్రాధాన్యతతో ఈ కార్యక్రమాన్ని ప్రారంభించడం జరిగిందన్నారు.ప్రజల సమస్యలకు మెరుగైన, వేగవంతమైన పరిష్కారం అందించే దిశగా ప్రభుత్వం "జగనన్నకు చెబుదాం" కార్యక్రమాన్ని అమలు చేస్తోందన్నారు. అర్హతలు ఉండి ప్రభుత్వ పథకాలు అందుకోలేని వారు వెంటనే వారి పరిధిలోని సచివాలయాల్లో దరఖాస్తులు సమర్పించి ప్రభుత్వ పథకాల లబ్ధి పొందాలన్నారు. "జగనన్నకు చెబుదాం" కార్యక్రమం ద్వారా అందిన దరఖాస్తులను ఆయా శాఖల అధికారులు నిర్లక్ష్యం చేయకుండా వెంటనే పరిష్కరించాలని మిగతా 2లో



వివరాలు 8లో

## కేంద్ర ప్రభుత్వానికి కాంగ్రెస్ నిరసన సెగలు



# ఆదర్శంగా జగన్ పాలన

**-జగన్ పాలనలో అర్హత ఉన్న ప్రతి కుటుంబానికి సంక్షేమ లబ్ధి**

**-జీవితాంతం వైఎస్ కుటుంబానికి తోడుగా నిలుస్తా**

**-28న రాయచోటిలో బిసి సాధికారిక బస్ యాత్ర -ఎంఎల్ఏ శ్రీకాంత్ రెడ్డి**

**అన్నమయ్య బ్యూరో,మేజర్ న్యూస్:** జగన్ పాలన ఆదర్శంగా కొనసాగుతోందని వైఎస్ఆర్ సిపి రాయచోటి అన్నమయ్య జిల్లా అధ్యక్షుడు, ఎంఎల్ఏ శ్రీకాంత్ రెడ్డి అన్నారు.శుక్రవారం మండల కేంద్రమైన గాలివీడులో జరిగిన గాలివీడు మండల వైఎస్ఆర్ సిపి కార్యకర్తలు, నాయకుల ఆత్మీయ సమావేశంలో శ్రీకాంత్ రెడ్డి పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో శ్రీకాంత్ రెడ్డి మాట్లాడుతూ జగన్ పాలన లో అర్హతే ఆధారంగా ప్రతి ఇంటికీ సంక్షేమ లబ్ది జరిగిందన్నారు. సామాజిక న్యాయం నినాదం కాదు-జగన్ ప్రభుత్వ విధానం..ఈ నెల 28న రాయచోటిలో జరిగే బిసి



సాధికారిక బస్ యాత్రను జయప్రదం చేయండి బడుగు,బలహీన వర్గాల రాజకీయ సాధికారతే లక్ష్యంగా సీఎం జగన్ పాలన కొనసాగుతోందన్నారు. 18 మంది ఎంఎల్సి స్థానాలకు గాను అందులో11 మంది బిసి లు,2 ఎస్సిలు, 1ఎస్టిలకు సీట్లను ఇచ్చారన్నారు. సామాజిక పరంగా తీసుకుంటే అసెంబ్లీ స్పీకర్ గా బిసి, మండలి చైర్మన్ గా ఎస్ సి, డిప్యూటీ చైర్మన్ గా మైనారిటీ మహిళకు ఇవ్వడమన్నది ఒకరికార్డు అని అన్నారు.వార్డు స్థాయి నుండి రాజ్య సభ దాకా 70 శాతం పదవులు బడుగు,బలహీన వర్గాలకు పదవులు ఇచ్చిన ఘనత సీఎం జగన్‌కు దక్కుతుందన్నారు. మిగతా 2లో




# రాజంపేట జనసేన ఇన్చార్జి మలిశెట్టి వెంకటరమణ ఆధ్వర్యంలో అంగన్వాడీలకు విందు



**రాజంపేట ప్రతినిధి మేజర్ న్యూస్ :** రాజంపేటలోని ఐసిడిఎస్ కార్యాలయం వద్ద 11 రోజులుగా తమ డిమాండ్లను పరిష్కరించాలని సమ్మె చేస్తున్న అంగన్వాడీలకు రాజంపేట జనసేన పార్టీ ఇంచార్జ్ మలిశెట్టి వెంకటరమణ వారికి సంఘీభావం ప్రకటించి శుక్రవారం మధ్యాహ్నంవిందు ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా మలిశెట్టి వెంకటరమణ మాట్లాడుతూ, అంగన్వాడీలకు తమ న్యాయమైన డిమాండ్లను తక్షణమే పరిష్కరించాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అలాగే జనసేన పార్టీ ఎప్పుడు అంగన్వాడి కార్యకర్తలకు అండగా ఉంటుంద న్నారు. పది రోజుల నుండి అంగన్వాడి వర్కర్లు సమ్మె నిర్వహిస్తుంటే రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి పట్టించుకోకపోవడం దారుణం అన్నారు. అంగన్వాడీలకు జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ మొన్న జరిగిన బహిరంగ సభలో టిడిపి జనసేన పార్టీ 2024 లో ఉమ్మడిగా ప్రభుత్వం చేపడుతుందని చేపట్టిన వెంటనే అంగన్వాడీల సమస్యలు పరిష్కరిం చేందుకు కృషి చేస్తానని చెప్పడం జరిగిందన్నారు. రాబోవు 2024 ఎన్నికలలో ప్రజలందరూ జనసేన టిడిపి పార్టీల ఉమ్మడి అభ్యర్థులను గెలిపించి రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డిని ఇంటికి పంపాలన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన రాష్ట్ర చేనేత వికాస కార్యదర్శి రాటాల రామయ్య,సుంకేసుల చౌడయ్య, కొత్తూరు వీరయ్య ఆచారి,అబ్బిగారి గోపాల్, గోవర్ధన్ ఆచారి, జనసేన వీర మహిళ పోలిశెట్టి రజిత, జడ్డా శిరీష తదితరులు పాల్గొన్నారు.

# పున:నిర్మించిన సిఎస్ఐ చర్చి ప్రారంభించిన ఎమ్మెల్యే



**ప్రొద్దుటూరు, మేజర్ న్యూస్:** నాలుగో వార్డు కౌన్సిలర్ వరికూటి ఓబుల్ రెడ్డి 3 లక్షల 60 వేల రూపాయల ఆర్థిక సహకారంతో జమ్మలమడుగు రోడ్డు మున్సిపల్ హై స్కూల్ పెట్రోల్ బంకు పక్కన పునర్ నిర్మించిన సిఎస్ఐ చర్చిని శాసనసభ్యులు రాచమల్లు శివప్రసాద్ రెడ్డి శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా చర్చి సంఘ పెద్దలు చర్చి పునర్నిర్మాణం కొరకు సహాయపడిన వరికూటి ఓబుల్ రెడ్డిని సన్మానించారు ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి రాష్ట్ర అదనపు కార్యదర్శి పోరెడ్డి నరసింహారెడ్డి, జిల్లా జెసిఎస్ కోఆర్డినేటర్ కల్లూరు నాగేంద్ర రెడ్డి, మున్సిపల్ కౌన్సిలర్లు, కో.ఆప్షన్ సభ్యులు, మహిళా నాయకురాల్లు, చర్చి సంఘ పెద్దలు పాల్గొన్నారు.

# అధికారుల మీదే దాడులకు దిగుతున్న ఇసుక మాఫియా

## - మాజీ ఎమ్మెల్యే నంద్యాల వరదరాజులరెడ్డి

**ప్రొద్దుటూరు, మేజర్ న్యూస్:** ప్రొద్దుటూరు లో అధికారుల మీదే ఇసుక మాఫియా దాడులకు దిగుతున్నదని మాజీ ఎమ్మెల్యే నంద్యాల వరదరాజులరెడ్డి అన్నారు. శుక్రవారం స్థానిక నెహ్రూ రోడ్డు లోని ఆయన కార్యాలయంలో విలేఖరుల సమావేశంలో మాట్లాడుతూ ప్రొద్దుటూరులో ఇసుకమాఫియా చెలరేగిపోతున్నదన్నారు. ఉన్నతాధికారులు అరికట్టాల్సింది పోయి అధికారుల మీదే దాడులు జరిగుతున్న కట్టడి చేయలేని దుస్థితి ఏర్పడిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ మధ్యనే ఒక మహిళా సబ్ ఇన్స్పెక్టర్ పై దాడి జరిగిన సంఘటన మరువక ముందే మరల సర్కిల్ ఇన్స్పెక్టర్ పై దాడి జరగడం బాధాకరమన్నారు. నేడు అటవీశాఖ జీపును తగిలించిన పరిస్థితి ఏర్పడిందని ఆవేదన వ్యక్తం చేశారు. పోలీస్ అధికారులకే భద్రతలు లేకుంటే సామాన్యుల పరిస్థితి ఏంటో అర్థం కావడం లేదన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్లు వెంకట కొండయ్య, వద్ది బాలుడు, మాజీ టిడిపి పట్టణాధ్యక్షులు ఘంటసాల వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.



# స్ట్రెంత్ లిఫ్టింగ్‌లో మదనపల్లికి రెండు సిల్వర్ పథకాలు



**మదనపల్లి క్రైమ్ మేజర్ న్యూస్ :** స్ట్రెంత్ లిఫ్టింగ్ ఛాంపియన్ షిప్‌లో మదనపల్లికి రెండు సిల్వర్ పథకాలు దక్కాయి. హైదరాబాద్‌లో జరిగిన 10వ అంతర్జాతీయ ప్రోగ్రాంలో ఇండియా తరుపున ఆడటానికి మదనపల్లి నుంచి జంగాల నందిని (సచివాలయ మహిళ పోలీస్), అలాగే అంగళ్లులో ఇంజినీరింగ్ చదువుతున్న ముడేసాయినాథ్ నాయక్, కళ్యాణ్‌రామ్‌లు పాల్గొన్నారు. వారిలో మదనపల్లి సచివాలయ పోలీస్ నందిని, సాయినాథ్ నాయక్, కళ్యాణ్ రాం లు ఇండియా తరుపున స్ట్రెంత్‌లిఫ్టింగ్ ఛాంపియన్షిప్ కోసంఆడి రెండు సిల్వర్ మెడల్స్ సాధిం చారు. వీరిని మాస్టర్ కుమార్ తదితరులు అభినందించారు.

# కోవిడ్‌పై సిహెచ్సిలో మాక్‌డ్రిల్



**ములకచెరువు, మేజర్ న్యూస్:** తంబళ్లపల్లె సామాజిక ఆరోగ్య కేంద్రంలో శుక్రవారం మెడికల్ ఆఫీసర్ వెంకట్ నారాయణ ఆధ్వర్యంలో కోవిడ్ పై మాక్ డ్రిల్ నిర్వహించారు. మరోమారు పొరుగు రాష్ట్రాలలో కోవిడ్ ప్రభావం కాన వస్తుండడంతో జిల్లా ఉన్నత వైద్యాధికారుల ఆదేశాల మేరకు సామాజిక ఆరోగ్య కేంద్రంలో ముందస్తుగా మాక్ డ్రిల్ నిర్వహించారు. ఈ సందర్భంగా మెడికల్ ఆఫీసర్ వెంకటనారాయణ మాట్లాడుతూ కోవిడ్ పై ముందస్తుగా ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని సూచించారు. తేలికపాటి దగ్గు, జలుబు, జ్వరాలు వచ్చిన రోగులు ముందస్తుగా ముఖానికి మాస్కులు ధరించి శానిటైజర్ ఉపయోగించాలన్నారు. స్థానికంగా గల ప్రభుత్వ వైద్య సేవలతో పాటు వారి సలహాలు సూచనలు తప్పక పాటించాలన్నారు. కోవిడ్ పరిస్థితిపై అధ్యయనంతో పాటు ముందస్తుగా ఆసుపత్రిలో బెడ్ సౌకర్యం, ఆక్సిజన్ ప్లాంట్ తదితర సౌకర్యాలపై అప్రమత్తం గా ఉన్నట్లు తెలిపారు. మారుమూల గ్రామాలలోని ప్రజలు సైతం కోవిడ్ బారిన పడకుండా ముందస్తు జాగ్రత్తలు పాటించాలని సమస్య తీవ్రం కాకమునుపే ప్రభుత్వ ఆసుపత్రిలో చేరి వైద్య సేవలు పొందాలని సూచించారు. ఈ మాక్ డ్రిల్ లో డాక్టర్లు, నర్సులు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

# మదనపల్లెకి చేరిన అయోధ్య రామమందిరం పవిత్రమైన అక్షింతలు



**మదనపల్లె,మేజర్ న్యూస్ :** జనవరి 24వ తేదీన ప్రతిష్టాత్మకంగా నిర్మించిన అయోధ్య నూతన రామమందిరం ప్రారంభోత్సం కాబోతుంది. ఇందు లో భాగంగా అయోధ్య రామమందిరం యొక్క అక్షింతలు మదనపల్లి నీరుగట్టువారి పల్లి శ్రీవరసిద్ధి వినాయక స్వామి దేవస్థానానికి చేరుకు న్నాయి. దీంతో ఆంధ్రప్రదేశ్ రెడ్డి సంఘం గౌరవ అధ్యక్షులు,తిరుమల గ్రానైట్ అధినేత వి.కృష్ణవేణి వరదా రెడ్డి గారి నారదా రెడ్డి దంపతులు శుక్రవారం ఉదయం 8.30 నిమిషాలకు భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహించి గుడి చుట్టూ మూడు ప్రదక్షిణలు (ధ్వజస్తంభం)తో కలిపి ప్రదర్శనలు చేశారు.అనంతరం మదనపల్లి ఎస్బిఐ కాలనీలోని వినాయక గుడి దగ్గరికి ఊరేగింపుగా భజన భక్తాదుల (గుడి వ్యవస్థాపకులు రాజుగారి దంపతులు)తో చేరుకొని పూజలు నిర్వహించారు.ఈ కార్యక్రమం ప్రపంచంలోని హిందూ బంధువులందరికీ చేరి శ్రీరామచంద్రుని కృపకుపాత్రులు కావాలని ఆయన పిలుపునిచ్చారు.అయోధ్య రామ మందిరం అక్షింతలకు పూజలు నిర్వహించడం తమ పూర్వజన్మ సుకృతమని ఆయన వెల్లడించారు.ఈ కార్యక్రమంలో ప్రజలు,భక్తులు పాల్గొన్నారు.

# మండల స్థాయిలోనే పరిష్కారం

**(మొదటి పేజీ తరువాయి)**జేసి అధికారులకు సూచించారు. అనంతరం వివిధ సమస్యలతో వచ్చిన ప్రజల నుంచి జాయింట్ కలెక్టర్, రాజంపేట ఆర్డిఓలు అర్జీలు స్వీకరించి పరిష్కారం కొరకు వాటిని సంబంధిత శాఖల జిల్లా అధికారులకు ఎండార్స్ చేశారు. అర్జీదారుడు సంతృప్తి చెందేలా నాణ్యతగా సమస్యలను సత్వరం పరిష్కరించాలని సూచించారు.జగనన్నకు చెబుదాం కార్యక్రమంలో అందిన కొన్ని విజ్ఞప్తులులి రాజంపేట మండలం మందపల్లికి చెందిన ఏ. వెంకట కృష్ణ కుమార్ గ్రామస్తులు తమ గ్రామంలో ఉన్న రెండు కరెంటు పోల్స్ దాదాపు ఆరు నెలల నుంచి వంగిపోయి పడిపోయే పరిస్థితుల్లో ఉన్నవి. వాటిని మార్పించాలని సంబంధిత లైన్మెన్ మరియు ఏఈ కి తెలిపిన ఇప్పటివరకు ఎలాంటి చర్యలు తీసుకోలేదు. సదర్ పోల్స్ ను మార్పించాలని జాయింట్ కలెక్టరుకు అర్జీ సమర్పించారు. రాజంపేట మండలం వరదయ్య గారి పల్లెకు చెందిన కే. విశ్వనాథ్ నా కుమారుడు సందీప్ రెండవ తరగతి చదువుతున్నాడు. అమ్మ ఒడి అర్హుల జాబితాలో నా కుమారుడి పేరు ఉన్న కూడా లబ్ధి అందలేదు. పరిశీలించి తగు చర్యలు తీసుకొని అమ్మఒడి లబ్ధి మంజూరు చేయవలసిందిగా జాయింట్ కలెక్టరుకు అర్జీ సమర్పించారు. రాజంపేట మండలం ఊటుకూరు మజరా వెంకట రాజంపేట గ్రామానికి చెందిన పి.సుజాత దినసరి కూలిగా జీవనం సాగిస్తున్నాను. నాకు ఇద్దరు పిల్లలు. గ్రామంలో మాకు ఇల్లు లేదు. పక్కా ఇల్లు మంజూరు చేయించవలసిందిగా జాయింట్ కలెక్టరుకు అర్జీ సమర్పించారు.ఈ కార్యక్రమంలో మొత్తంగా దాదాపు 100 దరఖాస్తులు అందాయి. వాటిని సంబంధిత అధికారులు పరిశీలించి ప్రజలు సంతృప్తి చెందేలా కాల పరిమితిలోపు నాణ్యతగా పరిష్కారం చూపాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు. అర్జీదారుల సమస్యల పరిష్కారంలో నిర్లక్ష్యం వహించిన వారిపై చర్యలు తీసుకోవడం జరుగుతుందని కలెక్టర్ పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో తహసిల్దార్ సుబ్రహ్మణ్యం రెడ్డి, ఎంపిడిఓ ఫణిరాజకుమారి, మున్సిపల్ కమిషనర్ జనార్దన్ రెడ్డి, వివిధ శాఖల జిల్లాఅధికారులు, మండల అధికారులు, సచివాలయ సిబ్బంది, ప్రజలు పాల్గొన్నారు.

# మోక్షసిద్ధి ప్రసాదించిన మహా పుణ్య క్షేత్రం

**(మొదటి పేజీ తరువాయి)**శ్రీ వల్లి దేవసేన సమేత సుబ్రమణ్య స్వామి కి ప్రత్యేక పూజలు జరుగుతాయన్నారు. సాయంత్రం 5.30 గంటలకు గరుడ సేవను నిర్వహిస్తామ న్నారు. నిత్య కళ్యాణం భక్తుల కోర్కెలు తీర్చే కొంగుబంగారంగా నిలిచి ఉన్న రామాపురం పుణ్యక్షేత్రం నిత్యం భగవన్నామ స్మరణతో పూజా కార్యక్రమాలు ఎంతో విశిష్టత నిర్వహించడం జరుగుతుందన్నారు. భక్తులు ఈ ఆలయంలోని హరిహరాదులను దర్శిం చుకున్న వారికి మహా పుణ్యఫలం లభిస్తుంది అన్నారు. పెద్ద సంఖ్యలో వైకుంఠ ఏకాదశికి భక్తులు తరలిరావాలని పేర్కొన్నారు.

# ఆదర్శంగా జగన్ పాలన

**(మొదటి పేజీ తరువాయి)** జగన్ పాలనలో బ్యాక్ బోన్‌క్లాస్‌గా బిసిలు అభివృద్ధి చెందాం న్నారు. బడుగు,బలహీన వర్గాల సాధికారత, అభివృద్ధిని యాత్రల ద్వారా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ వివరిస్తోందన్నారు.ఎస్సి, ఎస్టీ, బీసీ, మైనార్టీల అభివృద్ధికి సంకేతంగా, విజయవంతంగా సామాజిక సాధికార బస్సుయాత్రలు జరుగుచున్నా యన్నారు. స్వాతంత్ర్యం వచ్చిన తరువాత ముఖ్యమంత్రి గా వైఎస్ జగన్ అధికారంచేపట్టి నాలుగున్నరేళ్ల పాలనా కాలంలో బడుగు, బలహీన వర్గాలకు అత్యధిక ప్రాధాన్యత ఇచ్చి వారి సంక్షేమం, అభివృద్ధికి క్రుషి చేస్తున్నారన్నారు .బిసి లు ఉన్నత పదవులుకు సుప్రీం కోర్ట్ జడ్జి పదవికి పనికి రారని అప్పట్లో చంద్రబాబు కేంద్రానికి లేఖరాసా రని, దళితుల్లో ఎవరు పుట్టాలని కోరుకుం టారని, నాయీ బ్రహ్మణుల తోక కత్తిరిస్తానని చంద్రబాబు మాట్లాడి బిసి, ఎస్ సి ల మనోభావాలును దెబ్బతీసారని ఆయన గుర్తు చేశారు .అర్హతే ఆధారంగా జగన్ పాలనలో సంక్షేమ ఫలాలు అందుతున్నాయన్నారు. రూ 2.50 లక్షల కోట్లనిధులును ప్రజలకు నేరుగా సంక్షేమ పలాలును ఇప్పటివరకు అందించా రని, ఇందులో డెబ్బైశాతం బడుగు,బలహీన, మైనారిటీ వర్గాలు లబ్దిపొందారన్నారు. ఈనెల 28న రాయచోటి లో జరగనున్న బిసి సాధికారిక బస్ యాత్రను పార్టీ శ్రేణులు విజయవంతం చేయాలని శ్రీకాంత్ రెడ్డి కోరారు. కార్యక్రమంలో మండల కన్వీనర్ యదుభూషన్ రెడ్డి, ఎస్ కె ఖాదర్ మోహిద్దీన్, మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ ఆవుల నాగభూషన్ రెడ్డి,సింగల్ విండో అధ్యక్షుడు వేదమూర్తి రెడ్డి, వైస్ ఎంపిపి శ్రీనివాసులు, మాజీ ఎంపిపి బండి చిన్నరెడ్డి, మాజీ వైస్ ఎంపిపి రమేష్ రెడ్డి, గుమ్మా అమరనాథ రెడ్డి, పప్పిరెడ్డి మహేశ్వర రెడ్డి,సర్పంచులు మిట్టపల్లె లక్ష్మీదేవి, దీప్తి, ఉమాపతి రెడ్డి, కేశవ రెడ్డి, ఉమా ప్రభాకర్,జానకి రామంజులు రెడ్డి, బాబాపకృద్దీన్, దేరంగుల నారాయణ,క్రిష్ణా రెడ్డి,మల్లికార్జున నాయుడు, ఎంపీటీసీలు చిన్నరెడ్డి, గడ్డం చంద్ర ప్రకాష్ రెడ్డి, చిన్న రెడ్డి, అరుణ, పేరం అన్న పూర్ణమ్మ,మాజీ ఎంపీటీసీ దాసరి చిన్నరెడ్డి, పూలికుంట హరినాథ రెడ్డి, రాష్ట్ర వడ్డెలు కార్పొరేషన్ డైరెక్టర్ వల్లేపు నగేష్,వాటర్ షెడ్ చైర్మన్ లు బండి బసి రెడ్డి, నల్లాబత్తుని రమణా రెడ్డి,మద్దిరాల భానుమూర్తి రెడ్డి, శివగంగి రెడ్డి, ఆంజనే యరెడ్డి, మోడెం వెంకటేష్, రమణ, వేంకటాద్రి, వెంకట నారాయణ రెడ్డి, బట్టిరమణ, కోఆప్షన్ బావఫ్రుద్దీన్,నిజామోద్దీన్, వెంకట నారాయణ రెడ్డి, మహబూబ్ బాషా, మధుసూదన్ రెడ్డి, గేట్ నాయుడు, శ్రీహరి నాయుడు, తదితరులు పాల్గొన్నారు.

## కాలవపల్లిలో వికసిత్ భారత్ సంకల్ప యాత్ర

**ములకలచెరువు, మేజర్ న్యూస్:** ములకలచెరువు మండలంలో శుక్రవారం కాలవపల్లిలో వికసిద్భారత్ సంకల్పయాత్ర పెద్ద పాల్యం, సోంపల్లి పంచాయతీలో నిర్వహించి కేంద్ర ప్రభుత్వం ప్రజలకు అందించే పథకాలను గురించి వివరిస్తూ కార్యక్రమం ప్రారంభించారు. కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కోపరేటివ్ కన్వీనర్ సెల్ జాయింట్ కన్వీనర్ బి గోపాల్ రెడ్డి ,అసెంబ్లీ కన్వీనర్ అన్నలదేవి మంగరాజు, మండల అధ్యక్షుడు పి.వి. జయరాం రెడ్డి ,జిల్లా ఉపాధ్యక్షుడు గోరంట్ల రమేష్ ,యాత్ర కోఆర్డినేటర్ మనోహర్ గౌడ్ ,కిసాన్ మోర్చా అధ్యక్షుడు సుధాకర్, భాస్కర్ రెడ్డి, వెంకట్ శివ, యువమోర్చా నాయకుడు సోమశేఖర్,సర్పంచ్ మహబూబ్ బాషా, ఎంపీటీసీలు, మండల స్థాయి అధికారులు, ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.



## కర్ణాటక మద్యం పట్టివేత...



**బి. కొత్తకోట, మేజర్ న్యూస్:** బి. కొత్తకోట మండలం గొల్లపల్లి గ్రామపంచాయతీ చీకుచెట్టుపల్లి సమీపంలో అక్రమంగా తరలిస్తున్న కర్ణాటక మధ్యాన్ని స్వాధీనం చేసుకుని ముగ్గురిని అరెస్టు చేసినట్లు ట్రైన్ డీఎస్పి ప్రశాంత్ తెలిపారు. పోలీసుల కథనం మేరకు... మండలంలోని చీకుచెట్టు పల్లి సమీపంలో సుంకరవారిపల్లి కి చెందిన పి. రమేష్ బాబు, ఎన్. గణపతి, జల్వార్ అలీ, కర్ణాటక మద్యం తరలిస్తూ పట్టుబడ్డారు. నిందితుల నుంచి సుమారు రూ.50వేలు విలువైన 1152 టెట్రా మద్యం ప్యాకెట్ల ను స్వాధీనం చేసుకొని నిందితులను అరెస్టు చేసినట్లు డీఎస్పీ ప్రశాంత్ తెలిపారు. ఈ తనిఖీల్లో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## కోడి పందెం ఆడుతున్న ఇద్దరు అరెస్టు

**మదనపల్లి మేజర్ న్యూస్ :**కోడి పందెం ఆడుతున్న ఇద్దరినీ పోలీసులు అరెస్టు చేశారు. అరెస్టుకు సంబంధించి మదనపల్లి ఒకటవ పట్టణ ఏఎస్ఐ ఆదినారాయణ కథనం మేరకు వివరాలు ఇలా ఉన్నాయి.. పట్టణంలోని నీరు గట్టు వారి పల్లి మారుతి నగర్ వద్ద పెద్ద ఎత్తున కోడిపందెం ఆడుతున్నట్లు ముందస్తు సమాచారం అందింది అన్నారు. ఈ మేరకు సిబ్బందితో వెళ్లి కోడి పందెం ఇస్తారం పై దాడులు నిర్వహించగా పలువురు పరారు కాగా, ఇద్దరు పట్టుబడడంతో వారి వద్ద రు.1,050, రెండు పందెం కోళ్లు స్వాదీనం చేసుకుని నిందితులను స్టేషన్కు తరలించి విచారణ అనంతరం వారిపై కేసు నమోదు చేసి అరెస్టు చేశామని చెప్పారు.

## వికచిత భారత్ సంకల్ప యాత్ర కార్యక్రమం





**పులివెందుల రూరల్ మేజర్ న్యూస్:** వికచిత భారత్ సంకల్ప యాత్ర కార్యక్రమంలో దేశవ్యాప్తంగా జరుగుతున్నటువంటి కార్యక్రమంలో కడప జిల్లా పులివెందుల మండలం ఎర్రబల్లి ఒకటవ పంచాయతీ నలపరెడ్డిపల్లి గ్రామంలో ఈ కొత్తపల్లి గ్రామంలో మన భారత ప్రధాని మంత్రి నరేంద్ర మోడీ ప్రవేశపెట్టిన పథకాలను ప్రతి ఒక్క గ్రామానికి ప్రజలకు తెలియాలని బిజెపి జిల్లా అధ్యక్షులు వంగల శశిభూషణ రెడ్డి మాట్లాడడం జరిగినది వికసిత భారత్ సంకల్ప యాత్ర ఈ కార్యక్రమంలో అధికారులు. మేడం సర్పంచ్ మౌనిక బిజెపి ఎస్సీ మోర్చా జిల్లా అధ్యక్షులు కోడి మూర్తి శ్రీరాములు రాష్ట్ర సాంస్కృత విభాగ కన్వీనర్ భాను ప్రకాష్ గారు కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షులు తేరా మహేశ్వర్ రెడ్డి బిజెపి ఎస్సీ మోర్చా స్టేట్ ఎగ్జిక్యూటివ్ నెంబర్ వై నవీన్ ప్రజా ప్రతినిధులు నల్లపురెడ్డి పల్లె గ్రామంలో ఏర్పాటు చేసిన మన గ్రామాలకు వస్తున్న సందర్భంగా గ్రామ ప్రజలందరూ వీటిని స్వదినియోగం చేసుకోని. అధికారుల సంక్షేమంలో మీకు పరిష్కరించే దిశగా మన భారత ప్రధాని నరేంద్ర మోడీ ఇస్తున్నటువంటి పథకాలను అధికారులను అడుగుతూ వారి విని వెంటనే స్పందించడం జరుగుతున్నది కనుక గ్రామంలో ఉన్నటువంటి ప్రజలందరూ వీటిని సద్వినియోగం చేసుకోవాలని అన్నారు.

## ఘనంగా గణిత దినోత్సవం

**సుండుపల్లె మేజర్ న్యూస్:** జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల టి సుండుపల్లి నందు ప్రధానోపాధ్యాయులు జయన్న ఆధ్వర్యంలో గణిత ఉపాధ్యాయులు హరి కుమార్, అబూబకర్ మరియు రామ్మోహన్ సహకారంతో విద్యార్థినీ విద్యార్థులు ఆనందోత్సాహాల మధ్య ఎంతో ఆహ్లాదకరమైన వాతావరణంలో గణిత మేధావి రామానుజన్ జయంతిని జాతీయ గణిత దినోత్సవం గా జరుపుకున్నారు ఉదయం నుంచి విద్యార్థులకు వ్యాసరచన మరియు వక్తృత్వ పోటీలతో పాటు వివిధ రకాల పోటీలు నిర్వహించి గెలిచిన వారికి బహుమతులు అందించడం జరిగింది ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల టి సుండుపల్లె ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు కూడా పాల్గొన్నారు.



# అంగన్వాడి కేంద్రాల మూత..పిల్లలకు అందని పౌష్టికాహారం






**చిట్వేలి మేజర్ న్యూస్:** అన్నమయ్య జిల్లా చిట్వేలి మండలం చిట్వేలి మండలంలో గత వారం రోజులుగా అంగన్వాడి సిబ్బంది ఉద్యోగ భద్రత జీతాల పెంపు కోసం చేస్తున్న సమ్మె రోజురోజుకు తీవ్రతరం అవుతున్న నేపథ్యంలో అనేక ప్రదేశాలలో అంగన్వాడి స్కూల్స్ మూతపడడం విద్యార్థుల పౌష్టికాహారం పై తీవ్ర ప్రభావాన్ని చూపుతున్నది ఎంతో ఉన్నత ఉద్దేశంతో ఏర్పాటు చేసిన ఐ సి డి ఎస్ ప్రాజెక్టుఅక్కడ పనిచేసే సిబ్బంది చేస్తున్న సమ్మె వల్ల వారిపైప్రభుత్వం నిర్లక్ష్య వైఖరి అవలంబించడం చివరగా పిల్లల పౌష్టిక ఆహారంపై పడుతున్నదని స్థానికులు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు గతి వారం రోజుల నుంచి తమ పిల్లలకు ఎలాంటి పౌష్టికాహారం రావడంలేదని పిల్లల తల్లిదండ్రులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు తక్షణమే ప్రభుత్వం జోక్యం చేసుకొని అంగన్వాడీల సమస్యలను పరిష్కరించి తిరిగి యధాస్థితిని పునరుద్ధరించవలసిందిగా ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నారు మండల కార్యాలయాల సముదాయం మధ్యనున్న పాఠశాల పరిస్థితి ఇలా ఉంటే గ్రామస్థాయిలో ఎలా ఉంటుందో అధికారులు ఎలాంటి చర్యలు తీసుకుంటున్నారు అర్థమవుతున్నది అని ప్రజలు తీవ్ర ఆగ్రహం ఆందోళన వ్యక్తం చేశారు ఏది ఏమైనాప్పటికీ అంగన్వాడీ స్కూల్స్ ను ప్రభుత్వం తెరిపించి పిల్లలకు సరైన పౌష్టిక ఆహారం అందే విధంగా చేయాలని ముక్తకంఠంతో ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నారు. సంబంధిత అధికారులను వివరణ అడగగా ప్రభుత్వం ప్రతిమయం సచివాలయాలలో పనిచేసే వెల్ఫేర్ అసిస్టెంట్లను ఇన్చార్జిల్గా వేయడం జరిగిందని వారు అంగనవాడి కేంద్రాల ను నడిపిస్తారని తెలియజేయడం జరిగింది మొత్తం మీద అంగన్వాడీ కేంద్రాల అనేక ప్రదేశాలలో పూర్తిగా మూతపడడం జరుగుతున్నది ఒకవేళ వారు తెరిచిన కొన్ని కేంద్రాలలో పౌష్టిక ఆహారం ఇవ్వడం లేదని విశ్వసనీయ సమాచారం.

# యువగళం అశేష జనవాహినితో విజయవంతం

**-వైసీపీలో వణుకు - టీడీపీ అధికారం లోకి రావడం ఖాయం**

**-మాజీ ఎమ్మెల్యే ఆర్ రమేష్ కుమార్ రెడ్డి**



**అన్నమయ్య బ్యూరో,మేజర్ న్యూస్:** నారా లోకేష్ బాబు చేపట్టిన యువగలం పాదయాత్ర అశేష జన వాహినితో విజయవంతం కావడం వైసీపీలో వణుకు ప్రారంభమైందని వచ్చే 2024 ఎన్నికలలో తెలుగు దేశం పార్టీ అధికారంలోకి రావడం ఖాయమని రాయచోటి నియోజక వర్గం తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ ఆర్ రమేష్ కుమార్ రెడ్డి ధీమా వ్యక్తం చేశారు, రాయచోటి పట్టణం బోస్ నగర్లోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో శుక్రవారం ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో రమేష్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి లోకేష్బాబు యువగలం పాదయాత్ర విజయవం తం కావడం జగన్రెడ్డి వెన్నులోవణుకు మొదలైందని అన్నారు. యువగలం ముగింపు సభకు వైసిపి ప్రభుత్వం ఎన్ని అడ్డంకులు సృష్టించిన అభిమానులు ,కార్యకర్తలు ప్రభంజనం లా తరలిరావడంతో వైసిపికి నిద్ర లేకుండా చేస్తుందన్నారు సభలో టిడిపి జనసేన పార్టీ అధ్యక్షులు చంద్రబాబు నాయుడు ,పవన్ కళ్యాణ్ రాష్ట్ర ప్రజలకు స్పష్టమైన సందేశాన్ని ఇచ్చారన్నారు. రాష్ట్రంలో జగన్మోహన్ రెడ్డి చేస్తున్న అవినీతి అరాచకాలు ప్రజలు తిప్పికొట్టే సమయం ఆసన్నమైంది అన్నారు గత నాలుగు సంవత్సరాల కిందట ఉన్న ధరలు ప్రస్తుతం ఉన్న ధరలు పరిశీలిస్తే డబల్ అయ్యాయి అన్నారు ఏ ప్రభుత్వంలో ఇలా ధరలు పెరగలేదు అన్నారు ఈ ప్రభుత్వములో ప్రజలు రైతులు ఉద్యోగులు పడుతున్న ఇబ్బందులు దారుణం అన్నారు ఇక జగన్ ప్రభుత్వ పతనానికి అంతిమ ఘడియలు ఆరంభమయ్యా యని లోకేష్ బాబు యువగళం పాదయాత్ర ముగింపుసభ జగన్ సర్కారుకు అంతిమ యాత్రకు నాంది పలుకుతుందని వైసీపీ తరిమి కొడతామనట్లుగా ప్రజలు సిద్ధంగా ఉన్నారని వైసీపీకి ఛాన్స్ లేదని ఆయన స్పష్టం చేశారు. కార్యక్రమంలో రాయచోటి టిడిపి నాయకులు పాల్గొన్నారు.

# హార్సిలీహిల్స్‌లో వైభవంగా శ్రీవారి పాదాల ఆవిష్కరణ మహోత్సవం






**బి. కొత్తకోట, మేజర్ న్యూస్ :** ప్రముఖ పర్యాటక కేంద్రం హార్సిలీహిల్స్ లోని మూడో ఘాట్ రోడ్డులో తిరుమల ఎత్తు ప్రాంతంలో శ్రీవారి పాదాల ఆవిష్కరణ మహోత్సవం శుక్రవారం అత్యంత వైభవంగా జరిగింది. సముద్రమట్టానికి 4,312 అడుగుల ఎత్తులో హార్సిలీహిల్స్ ఉంది. సముద్ర మట్టానికి తిరుమల 3,600 ఎత్తు ఉన్న హిల్స్ ఘాట్ రోడ్ లోని ప్రదేశంలో శ్రీవారి పాదాలను ఏర్పాటు చేసి ఆవిష్కరిం చారు. శ్రీవారి పాదాలతో పాటు స్థూపం పై భాగంలో గరుత్మంతుడు విగ్రహం ను ఇక్కడ ఏర్పాటు చేయడం విశేషం. ఈ ఆవిష్కరణ కార్యక్రమానికి విచ్చేసిన తంబళ్లపల్లె ఎమ్మెల్యే పెద్దిరెడ్డి ద్వారకనాథరెడ్డి, మదనపల్లి ఆర్డీవో మురళి, మాట్లాడుతూ హార్సిలీహిల్స్ ను అటు ఆధ్యాత్మికంగానూ, ఇటు పర్యాటక కేంద్రంగానూ మరింత అభివృద్ధి చేయడం లక్ష్యంగా వివిధ అభివృద్ధి పనులు చేపడుతున్నామని తెలిపారు. ఇందులో భాగంగా తిరుమల ఎత్తు పర్యాటకులకు అర్థమయ్యేలా పర్యాటకులలో ఆధ్యాత్మిక భావన పెంపొందేల శ్రీవారి పాదాలు ఏర్పాటు చేయడం జరిగిందని పేర్కొన్నారు. ఆంధ్ర ఊటీగా పేరుగాంచిన హార్సిలీహిల్స్ లో ఆహ్లాదకర వాతావరణం, ఆధునాతన వసతులతో కూడిన అతిథి గృహాలను సద్వినియోగం చేసుకొని ప్రకృతి అందాలను చూసేందుకు పర్యాటకులు రాక ను మరింత పెంచడమే లక్ష్యంగా వివిధ కార్యక్రమాలు చేపడుతున్నామని తెలిపారు. హార్సిలీహిల్స్ పై ఉన్న వివిధ ప్రభుత్వ శాఖల ఆధ్వర్యంలో మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టనున్నామని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో హార్సిలీహిల్స్ బిల్డింగ్ సొసైటీ కార్యదర్శి రాజేంద్ర ప్రసాద్ రెడ్డి, టూరిజం మేనేజర్ సాల్విన్ రెడ్డి, ట్రైనీ డీఎస్పీ ప్రశాంత్, ఎంపీడీవో శంకరయ్య, తహసీల్దార్ రఫిక్ అహ్మద్, మదనమోహన్ రెడ్డి, ప్రజా ప్రతినిధులు, టూరిజం, అటవీ శాఖ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

సూర్య
www.suryaa.com
KADAPA కడప జిల్లా ANNAMAIAH అన్నమయ్య జిల్లా
శనివారం
23 డిసెంబర్ 2023



## సర్వమానవాళికి మార్గదర్శంగా నిలుస్తున్న ఏసుప్రభువు..

– తెలుగుదేశం జనసేన పార్టీ ల నాయకులు..

**కడప బ్యూరో మేజర్ న్యూస్ :** సర్వ మానవాళికి మార్గదర్శింగా ఏసుప్రభు నిలుస్తున్నారని తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ వి ఎస్ అమీర్ బాబు తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు ఆలం ఖాన్ పల్లె లక్ష్మీ రెడ్డి జనసేన జిల్లా ఇన్చార్జ్ సుంకర శ్రీనివాసులు అన్నారు శుక్రవారం .టీడీపీ, జనసేన నేతల ఆధ్వర్యంలో కడప నగరంలోని ఆరోగ్య మాత చర్చిలోసెమీ క్రిస్మస్ వేడుకలు ఆమూరు బాలదాసు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు .తొలుత టీడీపీ జనసేన నేతలు విశ్వాసులతో కలిసి కేక్ కట్ చేశారు. అనంతరం దైవ సేవకులు క్రిస్మస్ ప్రాధాన్యత, ఏసు ప్రభువు అనుసరించిన మార్గాన్ని తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ టిడిపి అధినేత చంద్రబాబు నాయుడు, నారా లోకేష్, పవన్ కళ్యాణ్ ఆయురారోగ్యాలతో ఉండాలని ప్రత్యేక ప్రార్ధనలు నిర్వహించామన్నారు. మళ్లీ రాబోయే రోజుల్లో ఆ యేసు ప్రభు చల్లని దీవెనలతో చంద్రబాబు నాయుడు సీఎం కావాలని వారు ఆకాంక్షించారు. యావత్తు క్రైస్తవ సోదరులందరికీ క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో కడప జిల్లా అధికార ప్రతినిధి ఆమూరి బాలదాసు, కడప నగర ఉపాధ్యక్షులు 15వ డివిజన్ ఇంచార్జ్ కొండా సుబ్బయ్య,కడప నగర ఉపాధ్యక్షులు, ప్రముఖ న్యాయవాది లింగాల శివ శంకర్ రెడ్డి ,మాజీ వార్డు నంబర్ జయరాం రెడ్డి, పాలకొండ గుడి మాజీ చైర్మన్ బోగి రెడ్డి ఓబుల్ రెడ్డి ,తెలుగుదేశం పార్టీ రాష్ట్ర బీసీ సెల్ కార్యదర్శి కోవేల కుంట్ల శ్రీనివాసులు ,కడప తెలుగు యువత నగర అధ్యక్షులు మేకల వెంకటేష్ యాదవ్ , కడప జిల్లా ఉపాధ్యక్షులు కత్తి రవీంద్ర, కడప నగర మైనార్టీ అధ్యక్షులు ఇమ్రాన్,39 వ డివిజన్ నాయకులు ఇలియాస్,గౌస్‌పీరు,మురళి యాదవ్, నీటి సంఘం మాజీఅధ్యక్షులుఎల్లయ్య యాదవ్, శంకర్ యాదవ్, మాజీ ఎంపీటీసీ కుమారుడు మురళీమోహన్, రాష్ట్ర మైనార్టీ ప్రధాన కార్యదర్శి నాసర్ అలీ,6 వ డివిజన్ కొండాయ పల్లె తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు మామిళ్ళ శివ, పల్లె సుధాకర్ రెడ్డి, కడప తెలుగు యువత నగర ప్రధాన కార్యదర్శి హరినాథ్ రెడ్డి, మృత్యుంజయ కుంట రమేష్ బాబు, రాయల్ కరిముల్లా, జనసేన పార్టీ నాయకులు..బో రెడ్డి నాగేంద్ర రాయల్, నాగరాజు, సురేష్ బాబు, పత్తి విశ్వనాథ్, ఫ్రాన్సిస్, చార్లెస్, అజయ్ , మహిళా నాయకురాలు బీదోళ్ళ స్వర్ణలత, తాటగిరి నిర్మల , చిప్పగిరిమీనాక్షి,దేవి,అమరావతి,ఉమాదేవి, తెలుగు దేశం పార్టీ రాష్ట్ర నాయకులు, జిల్లా నాయకులు, నగర అనుబంధ సంఘాల అధ్యక్షులు ,క్లస్టర్లు, యూనిట్, డివిజన్ ఇన్చార్జులు వార్డు అధ్యక్షులు నగర నాయకులు కార్యకర్తలు అభిమానులు భారీ సంఖ్యలో పాల్గొని విజయవంతం చేశారు..

## యువగళం – నవశకం ముగింపు సభ నభూతో నభవిష్యత్తు

– టిడిపి రాజంపేట పార్లమెంటు అధికార ప్రతినిధి ఆర్.జే.వెంకటేష్



**మదనపల్లె,మేజర్ న్యూస్ :** యువగళం – నవశకం ముగింపు సభ నభూతో నభవిష్యత్తు అన్న రీతిలో సాగిందని టిడిపి రాజంపేట పార్లమెంటు అధికార ప్రతినిధి ఆర్.జే వెంకటేష్ కితాబునిచ్చారు.శుక్రవారం పట్టణంలోని నిమ్మనపల్లె సర్కిల్ టిడిపి కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఈనెల 20న విజయ నగరంలో నిర్వహించిన యువగళం పాద యాత్ర ముగింపు కార్యక్రమానికి కనివిని ఎరుగని రీతిలో జనం తరలివచ్చారని పేర్కొన్నారు. దీంతో వైకాపా నాయకుల వెన్నుల్లో వణుకు మొదలైంద న్నారు. ప్రభుత్వం ఎన్ని అడ్డంకులు సృష్టించినా ప్రజలు స్వచ్ఛందంగా హాజరై విజయవంతం చేశారన్నారు. దీంతో ప్రజల్లో చాలా మార్పు వచ్చిందన్నారు.జగన్ ప్రభుత్వాన్ని ఓడించి ఇంటికి పంపేందుకు సిద్ధంగా ఉన్నారని స్పష్టం చేశారు. ప్రజా వ్యతిరేకత,పథకాల అమలు, పాలకుల దౌర్జన్యంతో ప్రజలు విసిగి పోయార న్నారు.వచ్చే ఎన్నికల్లో వైసీపీ మళ్లీ అధికారంలోకి వస్తే బతకలేక రాష్ట్రం విడిచి వెళ్లిపోయే పరిస్థితి వస్తుందని పేర్కొన్నారు.ఇలాంటి పరిస్థితి రాకుండా ఉండాలంటే చంద్రబాబుముఖ్య మంత్రి కావాల న్నారు.కావున నాయకులు, కార్య కర్తలు సమన్వ యంతో పని చేయాలని పిలుపు నిచ్చారు.అనంతరం రాటకొండ మధుబాబు,అన్వర్‌బాషాలు మాట్లాడుతూ జగన్ పాలనపైప్రజలువిరక్తిచెందారని,ఇందుకు మూల్యం చెల్లించుకోకతప్పదన్నారు.విజయమ్మ, రామయ్య, శ్రీనివాసులు,ఒంటి కొండ రెడ్డెప్పలు పాల్గొన్నారు.



అధికారులకు వినతిపత్రం ఇస్తున్న దృశ్యం

## బిజెపి అభివృద్ధి ప్రచారం

**జమ్మలమడుగు,మేజర్‌న్యూస్ :** దేశ వ్యాప్తంగా ప్రజలకు మోదీ ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను తెలియచేసే కార్యక్రమంలో భాగంగా డిసెంబర్ 13వ తేదీ నుంచి మొదలైన వికసిత భారత్ సంకల్ప యాత్ర శుక్రవారంతో మైలవరం మండలంలో ముగిసింది.రాష్ట్ర బిజెపి ఉపాధ్యక్షుడు ఆది నారాయణ రెడ్డి ఆదేశాల మేరకు మైలవరం మండల బిజెపి అధ్యక్షుడు నగ ళ్ళ పాటి శ్రీనివాసులు ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం విజయవంతంగా కొనసాగింది.జమ్మలమడుగు నియోజవర్గం మైలవరం మండలంలోని వేపరాల గ్రామంకు చేరుకున్న వికసిత భారత్ సంకల్ప యాత్ర కార్యక్రమంలో ప్రభుత్వం తరుపున మండల అభివృద్ధి కార్యాలయం నుండి ఏఓ,,వెలుగు ఏపిఓ, హెల్త్ డాక్టర్ , హౌసింగ్ ఏఈ శివ శంకర్ రెడ్డి ,ఎన్ఆర్ ఈజీఎస్ ఎపిఓ ప్రసాద్, ఆర్ డ్బ్యు ఎస్ అధికారి చెన్నప్ప, ఐసిడిఎస్ న సూపర్వైజర్, వేపరాల సర్పంచ్ శ్రీదేవి, ఉప సర్పంచ్ మద్దకం రామచంద్రుడు అలాగే మాజీ మంత్రి ఏపీ బీజేపీ ఉపాధ్యక్షులు శ్రీ సి ఆది నారాయణ రెడ్డి సోదరులు ,జెడ్ఆర్‌యుసిసిసభ్యులు చదిపిరాళ్ల శివ నారాయణ రెడ్డి, ఏపీ బీజేవైఎం ఉపాధ్యక్షులు డాక్టర్ సి. రాజేష్ రెడ్డి ఆదేశాల ఈ కార్యక్రమంలో బిజెపి కన్వీనర్ సి జే.కొండయ్య , రాయలసీమ మైనారిటీ మోర్చా ఇంచార్జ్‌మహమ్మద్ రఫి, జమ్మలమడుగు సర్పంచుల సంఘం ప్రధాన కార్యదర్శి పల్లా రంగనాయకులు, మైలవరం మండలం బిజెపి అధ్యక్షులు ఎన్. శ్రీనివాసులు, మైలవరం మండలం కిసాన్ మోర్చా అధ్యక్షులు ఉండేల.పవన్ కుమార్ రెడ్డి, బిజెపి నాయకుడు పళ్ళ ప్రసాదు,కడప జిల్లా కార్యవర్గ సభ్యులు సువాండ్ల పాములేటి, గంజికుంట వెంకటేష్ ,4 వార్డ్‌సభ్యులు,కల్లేరమణ12వ వార్డ్ సభ్యులు, సీనియర్ పల్లా కృష్ణమూర్తి, కాటా బాలయ్య, కాటా సీతారామయ్యనాయకులు కార్యకర్తలు. పాల్గొన్నారు.



సమావేశానికి హాజరైన ప్రజలు

## ఘనంగా జాతీయ గణిత దినోత్సవం



**పోరుమామిళ్ల మేజర్‌న్యూస్:** స్థానిక బద్వేల్ జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల నందు ప్రపంచ ప్రఖ్యాత గణిత శాస్త్రవేత్త శ్రీనివాస రామానుజన్ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని జాతీయ గణిత దినోత్సవాన్ని శుక్రవార న అంగరంగ వైభవంగా జరుపుకోవడం జరిగింది.విద్యార్థులు అనేకంగా తయారు చేసినటువంటి గణిత మోడల్స్ ని వైఎస్ఆర్ జిల్లా విద్యాశాఖ అధికారి రాఘవరెడ్డి సందర్శించి ప్రశంసించారు. ప్రధానోపాధ్యాయులు జి. వెంకట సుబ్బారెడ్డి గణిత ఉపాధ్యాయులు దగ్గరుండి డియిఓకిఎగ్జిబిట్స్‌నుసవివరంగావివరించడం, విద్యార్థులతో మాట్లాడించడం మొదలగునవి ఒక మంచి ఆహ్లాదకర వాతావరణంలో జరిగింది. స్టాల్స్ లో ఏర్పాటు చేసినటువంటి ఎగ్జిబిట్స్ని పాఠశాల విద్యార్థులు అందరూ తిలకించి అవగాహన చేసుకోవడం జరిగింది. ఎగ్జిబిట్స్ని జడ్జెస్ జడ్జ్ చేసి వివిధ మంచి మోడల్స్ ని ఫస్ట్,సెకండ్, థర్డ్ ప్రైసెస్ గా నిర్ధారించడం జరిగింది. భోజనానంతరం విద్యార్థులు అందరిని సమావేశపరిచి శ్రీనివాస రామానుజన్ జీవిత విశేషాలు, ఆయన కనుగొన్న అనేక గణిత ఫార్ములాలని,గణితంలో ఆయన మేధస్సుని సవివరంగా విద్యార్థులకు వివరించారు.అనంతరం మొదటి,ద్వితీయ, తృతీయ బహుమతులకు ఎన్నికైనటువంటి విద్యార్థులకు ప్రైసెస్ డిస్ట్రిబ్యూషన్ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో పాఠశాలలోని ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులందరూ పాల్గొని కార్యక్రమాన్ని దిగ్విజయం చేశారు.



## ఆడుదాం ఆంధ్ర క్రీడా పోటీ సంబరాలు

– ఈనెల 26 నుంచి గ్రామస్థాయిలో ప్రారంభం

– నేడు గంగాయపల్లెలో 3 కే మారథాన్ – ఎంపీడీవో జయశ్రీ.




**వల్లూరు మేజర్ న్యూస్ :** ఆరోగ్యం వ్యాయామం మొదలగు అంశాలపై అవగాహన పెంచేదానికి గ్రామస్థాయి నుంచి రాష్ట్ర స్థాయి వరకు ఉన్న క్రీడాకారుల్లోని సామర్థ్యాన్ని గుర్తించి ప్రోత్సహించేందుకు ఆడుదాం ఆంధ్ర క్రీడా పోటీలను నిర్వహిస్తున్నట్లు ఎంపీడీవో పి జయశ్రీ తెలిపారు, ఈనెల 26వ తేదీ నుంచి 45 రోజులు పాటు ఈ క్రీడా పోటీలు జరుగుతాయన్నారు, సచివాలయం మండల నియోజకవర్గ రాష్ట్రస్థాయిలో క్రికెట్ కోకో కబడ్డీ వాలీబాల్ బ్యాడ్మింటన్ క్రీడ పోటీలు ఉంటాయన్నారు, అలాగే శనివారం ఉదయం 8 గంటలకు గంగాయపల్లెలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆటస్థలంలో 3 కే మారథాన్ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు అలాగే యోగాను కూడా నిర్వహిస్తామన్నారు, ఇందులో ప్రజా ప్రతినిధులు వివిధ ప్రభుత్వ శాఖల ఉద్యోగులు క్రీడ ఔత్సాహికులు విద్యార్థిని విద్యార్థులు సచివాలయం ఉద్యోగులు మండలంలోని అందరూ క్రీడా వ్యాయామ ఉపాధ్యాయులు ప్రింట్ ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులు పాల్గొనాలని తెలిపారు..

## రితిష్ రెడ్డి పాదయాత్రకు బ్రహ్మారథం పట్టిన ప్రజలు



**అట్లూరు, మేజర్‌న్యూస్ :** బద్వేల్ మాజీ ఎమ్మెల్యే విజయమ్మ తనయుడు యువనేత రితీష్ కుమార్ రెడ్డి చేపట్టిన పల్లెపల్లెకు రితీష్ అన్న పాదయాత్రలో భాగంగా గురువారం సాయంత్రం బద్వేల్ మండలం ఎల్లుగారిపల్లి క్యాంపు నుండి జోగిరెడ్డిగారిపల్లె, తిప్పనపల్లి, వెంకటశెట్టి పల్లి, రాజుపాలెం మీదగా అట్లూరు మండలంలోకి ప్రవేశించి ఎర్రబల్లి, సోమేశ్వరం,ఎస్ వెంకటాపురం మీదగా కొండూరు గ్రామం తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులుబొవిళ్ళ.నందగోపాల్ రెడ్డి, పంట పొలాల దగ్గర క్యాంప్ వరకు పాదయాత్ర సాగింది. బేస్ క్యాంప్ దగ్గర, కొండూరు గ్రామం నుండి భారీగా వలసలు, పర్వంకొనసాగిందని ప్రముఖరైల్వే కాంట్రాక్టర్ మంచూరు సూర్యనారాయణ రెడ్డి ఆదేశాల మేరకు ఎగువపల్లి గ్రామానికి చెందిన మాజీ సీనియర్ రిపోర్టర్ కుడుమల చిన్నపరెడ్డి ఆధ్వర్యంలో మనోహర్ రెడ్డి, నరసింహారెడ్డి, సుబ్బారెడ్డి ఐవారయ్య, తదితర పలు కుటుంబాలు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీని వీడి తెలుగుదేశం పార్టీలోకి మాజీఎమ్మెల్యే విజయమ్మ యువనాయకుడు రితీష్ రెడ్డిలఆధ్వర్యంలో చేరారు. అనంతరం వారు మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ బలోపేతానికి తమ వంతు కృషి చేస్తామని పేర్కొన్నారు మాజీ ఎమ్మెల్యే విజయం మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీలోకి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నుండి వలసలు కొనసాగుతున్నాయని తెలిపారు.శుక్రవారం కొండూరు, రెడ్డిపల్లి, అట్లూరు క్రాస్ రోడ్డు, అట్లూరు మెయిన్, ఆకుతోటపల్లె గ్రామంలో చేరుకోగా తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రాగానే సోమశిల ముంపు వాసుల సమస్యలను పరిష్కరిస్తామని రితీష్ రెడ్డి, బద్వేల్ నియోజకవర్గం అసెంబ్లీ అభ్యర్థి బొజ్జారోశన్న లుఅన్నారు.పాదయాత్ర వేములూరు గ్రామానికి చేరుకోగా ప్రముఖరైల్వే కాంట్రాక్టర్ సూర్యనారాయణరెడ్డి స్వాగతం పలికి గజమాలతో సత్కరించి బహిరంగ సభ నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడుతూ బద్వేల్ లో తెలుగుదేశం పార్టీకి పూర్వవైభవం తీసుకొచ్చేందుకు ప్రతి కార్యకర్త నాయకులు కృషి చేయాలని వచ్చే ఎన్నికల్లో సైకిల్ గుర్తుకు ఓటు వేసి నియోజకవర్గ అభ్యర్థి రోశన్నను భారీ మెజార్టీతో గెలిపించాలని అన్నారు. ఈ కార్యక్రమానికి మండల పార్టీ అధ్యక్షుడు మల్లికార్జునరెడ్డి, ప్రముఖ రైల్వే కాంట్రాక్టర్,ఆరవ శ్రీనివాసులు రెడ్డి, బోవిల్ల.నందగోపాల్ రెడ్డి, బోవిల్ల.అమర్నాథ్ రెడ్డి, బోవిల్ల. నరసింహారెడ్డి,బోవిల్ల.జై కృష్ణారెడ్డి జిల్లాపార్లమెంటు అధ్యక్షురాలు సుధా, మిత్తి కాయల.సునీత యాదవ్, ఝాన్సీ, లక్ష్మీదేవి, ఎస్సీ సెల్ అధ్యక్షులు కాకి ఋషికేశవ, బద్వేలమండల పార్టీ అధ్యక్షుడు టీవీఎస్ రవి,చిన్నపరెడ్డి, బోవిల్ల.సుధాకర్ రెడ్డి, గంగిరెడ్డి, బోవిల్ల.విష్ణువర్ధన్ రెడ్డితదితర తెలుగుదేశం పార్టీ నాయకులు పాల్గొన్నారు

# దుబాయిలో వైభవంగా ఏపీ సీఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డి పుట్టినరోజు వేడుకలు



**పులివెందుల మేజర్ న్యూస్ :** యున్కెటెడ్ అరబ్ ఎమిరేట్స్ దేశంలో వైఎస్ఆర్సిపి ఎన్ఆర్ఐ కమిటీ అడ్వైజర్ ప్రసన్న సోమిరెడ్డి, వైఎస్ఆర్సిపి యువ నాయకులు సింహాద్రిపురం మహమ్మద్ జిలాన్ భాష ,తరపట్ల మోహన్ ,రెడ్డయ్య రెడ్డి, శ్రీనివాస్ చౌదరి, సయ్యద్ నాసర్, చిల్లే తాతాజీ, పాస్టర్ యోహన ఆధ్వర్యంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు శ్రీ వైఎస్ జగన్మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలు భారత దేశం వెలుపల అత్యంత ఎక్కువ అభిమానులు మధ్య దుబాయ్ లో ఘనంగా నిర్వహించారు.వివరాలలోకి వెళితే, దుబాయ్ లో వైఎస్ఆర్సిపి కార్యకర్తలు ,జగనన్న అభిమానులు దుబాయ్ లో జగనన్న పుట్టినరోజు వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి వందలాది మంది జగనన్న అభిమానులు మరియు కార్యకర్తలు పాల్గొని ముఖ్యమంత్రి వర్యులు శ్రీ వైఎస్ జగన్మోహన్ రెడ్డి కి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమాల్లో భాగంగా జగన్మోహన్ రెడ్డి జన్మదిన పురస్కరించుకొని పలు సేవా కార్యక్రమాలను చేపట్టారు. వాటిలో భాగంగా జన్మదిన వేడుకల్లో పాల్గొన్న మహిళలకు చీరల పంపిణీ, సింహాద్రిపురం మహమ్మద్ జిలాన్ భాష మరియు పవన్ కుమార్ గార్ల ఆధ్వర్యంలో దాదాపు 150 మంది ప్రవాసఆంధ్రులకు ఏపీ ఎన్ ఆర్టిఎస్బీమాపథకంకు ఆర్థిక సహాయం చేశారు. దాదాపు 100 మంది ఇతర ఎమిరేట్స్లో నివసిస్తున్న కొత్తవారిని వైఎస్ఆర్సిపి పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు, కార్యక్రమానికి విచ్చేసిన వారందరికీ విందు భోజనాలు ఏర్పాటు చేశారు. ఈకార్యక్రమాల్లో భాగంగా ప్రసన్న సోమిరెడ్డి మహమ్మద్ జిలాన్ భాష ,మోహన్ తరపట్ల ప్రసంగిస్తూ ముఖ్యమంత్రి శ్రీ వైఎస్జగన్ మోహన్ రెడ్డి చేస్తున్న పాలనలో జరిగిన అభివృద్ధిని సంక్షేమ కార్యక్రామాలని వివరిస్తూ మళ్లీ వచ్చే 2024 ఎలక్షన్లలో పార్టీ కార్యకర్తలు అభిమానులు ఎటువంటి విభేదాలు లేకుండా, ఒకరినొకరు కలుపుకొని, ప్రతి ఒక్కరు ఒక సైనికుడిలా శక్తీ వంచన లేకుండా కృషి చేసి మళ్లీ వైఎస్ఆర్సిపి పార్టీని భారీ మెజారిటీతో గెలిపించుకుని మన వైఎస్జగన్ మోహన్రెడ్డి ప్రభుత్వాన్ని స్థాపించాలని పిలుపునిచ్చారు.కార్యక్రమాన్నివిచ్చేసి, విజయ వంతం చేసిన కార్యకర్తలకు అభిమానులకు అంద రికీ ధన్యవాదాలు తెలియజేశారు.ఈకార్యక్రమంలో బ్రహ్మానందరెడ్డిఓగూరి శ్రీనివాస్,పాస్టర్ అనిల్,కొల్లే రవికుమార్ , కటికితల ప్రకాష్ , పాలపర్తి నీలిమ, గోసంగిలక్ష్మి, విజయ , మేడిది శ్యామ్ , కళ్యాణ్, శ్యామ్ సురేంద్ర రెడ్డి గారు, వెంకట రమణా రెడ్డి , సయ్యద్ సలీమ్, షేక్ షోయబ్ , వెంకటప్పరెడ్డి ,ఆర్టిఏ జహీర్ ,గూడూరు విజయ్ రెడ్డి , మనోహర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా జాతీయ గణిత దినోత్సవ వేడుకలు



**వేంపల్లె మేజర్న్యూస్:** స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో జాతీయ గణిత దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. శుక్రవారం గణితశాస్త్ర విభాగం ఆధ్వర్యంలో ప్రిన్సిపాల్ డాక్టర్ సి.యోగా ంజనేయులు అధ్యక్షతన గణిత శాస్త్రజ్ఞుడు శ్రీనివాస రామానుజన్ జీవిత చరిత్ర గురించి అవగాహన కల్పించారు. అనంతరం గణిత శాస్త్ర విభాగధిపతి డాక్టర్ సుధాకర్ మాట్లాడుతూ అతి చిన్న వయసులోనే శ్రీనివాస రామానుజన్ "ప్లేన్ ట్రిగనామెట్రి ఏ సినాప్సీస్ ఆఫ్ ఎలిమెంటరీ రిజల్ట్స్ ఇన్ ప్యూర్ అండ్ అప్లైడ్ మ్యాథమెటిక్స్" పుస్తక గ్రంధంద్వారాఎన్నో సిద్ధాంతాలకు నిరుపణలను కనుగొన్నట్లు వివరించారు.అలాగే "ఇంగ్లాండ్ ప్రభుత్వం ఫెలో ఆఫ్ ది రాయల్ సొసైటీ, ఫెలో ఆఫ్ ది ట్రినిటీ" గౌరవాలతో మొదటి భారతీయునిగా సత్కరించబడినట్లు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ నాగేంద్ర, అధ్యాపకులు బాలగంగాధర్, రాజారెడ్డి, డాక్టర్ ఓబుల్ రెడ్డి, డాక్టర్ మల్లేశ్వరమ్మ, రాధిక, పిడి తేజేంద్ర, విద్యార్థులు పాల్గొన్నారు.

**లింగవివక్ష కొనసాగేందుకు వీలులేదు..**పురుష, స్త్రీల మధ్య లింగవివక్ష కొనసాగేందుకు ఇక విలేదని ప్రిన్సిపాల్ డాక్టర్ సి.యోగాంజనేయులు అన్నారు. శుక్రవారం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో మహిళా సాధికారత కన్వీనర్ డాక్టర్ నాగలక్ష్మిదేవి ఆధ్వర్యంలో గత నెల రోజులుగా కొనసాగుతున్న లింగవివక్ష,దానినిర్మూలనపైకార్యక్రమం ముగింపు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ శాస్త్ర సాంకేతిక విజ్ఞాన యుగంలో పురుష, స్త్రీల మధ్య వివిధ రంగాల్లో వ్యత్యాసాలు కొనసాగుతూ స్త్రీలు వివక్షకు గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అనంతరం చరిత్ర విభాగధిపతిబాలకొండగంగాధర్మాట్లాడుతూ సమాజం ఎంతో అభివృద్ధి సాధించినప్పటికి స్త్రీల పట్ల వివక్ష తగ్గడం లేదని, విద్యావంతులు, మేధావులు ఆలోచించాల్సిన అవసరం ఉందన్నారు.





**సంబేపల్లి హైస్కూల్లో**

**సంబెపల్లి మేజర్ న్యూస్ :** గణిత మేధావి రామానుజన్ జయంతి సందర్భంగా సంబేపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శుక్రవారం గణిత ఉపాధ్యాయులు రెడ్డయ్య రెడ్డి, విజయ సారధిరెడ్డిల ఆధ్వర్యంలో ఘనంగా జాతీయ గణిత దినోత్సవాన్ని నిర్వహించారు. ఉదయం ప్రార్థన సమయంలోరామానుజన్చిత్రపటానికి పూల మాలవేసి ఆయన చేసిన సేవలను స్మరించుకున్నారు. గణిత శాస్త్ర ప్రతిజ్ఞను చేశారు. అనంతరం పాఠశాలలో వివిధ గణిత నమూనాలు, ఫార్ములాలకు సంబంధించి విద్యార్థులు ప్రదర్శించిన వివిధ రకాల ప్రాజెక్టులు, గణిత నమూనాలతో కూడిన రంగవల్లులు పలువురిని ఆకర్షించాయి. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానో పాధ్యాయులు మడితాటి నరసింహారెడ్డి మాట్లాడుతూ గణితం పట్ల విద్యార్థులలో ఉన్న భయాన్ని పోగొట్టడానికి గణిత నమూనాలతో కూడిన ప్రదర్శనలు దోహదపడతాయన్నారు. గణిత నమూనాల ప్రదర్శనలో ప్రతిభ చూపిన విద్యార్థులకు బహుమతులు ప్రధానంచేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు మడితాటి నరసింహారెడ్డి, ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.





**బీరం శ్రీధర్ రెడ్డి అంతర్జాతీయ పాఠశాలలో**

చెన్నూరు మేజర్ న్యూస్: అపారమైన మేధస్సుతో చిన్న వయసులోనే భారతదేశపు కీర్తిని ప్రపంచ శిఖరాలపై ఎగురవేసిన మహాగణిత శాస్త్రవేత్త శ్రీ శ్రీనివాస రామానుజన్ పుట్టినరోజు వేడుక బీరం శ్రీధర్ రెడ్డి అంతర్జాతీయ పాఠశాలలో జాతీయ గణిత దినోత్సవం ఘనంగా నిర్వహించారు. మొదటగాశ్రీ రామానుజన్ చిత్రపటానికి జ్యోతి ప్రజ్వలన చేసికార్యక్రమాన్నిపాఠశాల, కళాశాల కరస్పాండెంట్ బీరం సుబ్బారెడ్డి, చైర్పర్సన్ సరస్వతమ్మ ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అన్ని శాస్త్రాలకు రారాజైన గణితం పట్ల పిల్లలు మక్కువ చూపాలని గణితంలో అపారమైన ఘనతను పొందాలన్నారు. గణిత శాస్త్రజ్ఞుల గురించి వారు సాధించినటువంటి ఫలితాల గురించి పిల్లలకు వారు చక్కగా వివరించారు. అనంతరం బీరం విద్యా సంస్థల డైరెక్టర్ బీరం స్వాతి, శ్రీకాంత్ లు మాట్లాడుతూ ప్రతిరోజు మన దినచర్య గణితంతోనే ప్రారంభమవుతుందని మనం చేసే ప్రతి పని ఏదో ఒక విధంగా గణితంతోనే ముడిపడిఉంటుందనిపిల్లలు గణితంలో రాణించగలిగితేవారుఅన్నిరంగాలలోఉన్నత స్థానాలు సాధిస్తారని అలాగే మన పాఠశాలలో ఎక్కువ శాతం విద్యార్థులు గణితం పట్ల మక్కువ చూపుతున్నారని తెలియజేశారు.విద్యార్థులు గణిత శాస్త్రానికి సంబంధించినఉపన్యాసాలు,పాటలు పాడి కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.ఈ కార్యక్రమంలో పాఠశాలప్రిన్సిపల్శ్వేతా , గణిత శాస్త్రఅధ్యాపకులుఉపాధ్యాయులు, ఉపాధ్యా యునిలు, వ్యాయామ శిక్షణ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# ఘనంగా నేషనల్ మ్యాథమెటిక్స్ డే వేడుకలు



**ప్రొద్దుటూరు , మేజర్న్యూస్ :** కడప జిల్లా ప్రొద్దుటూరు పరిధిలోని గోపికృష్ణ సెంట్రల్ స్కూల్ నందు ఈరోజు నేషనల్ మ్యాథమెటిక్స్ డే వేడుకను అంగరంగ వైభవంగా చేశారు. శ్రీనివాస రామానుజన్ పుట్టినరోజును పురస్కరించుకుని నేషనల్ మ్యాథమెటిక్స్ డే నిర్వహిస్తున్నట్లు పాఠశాల కరస్పాం డెంట్ కోనేటి ప్రదీప్ రెడ్డి అన్నారు. మ్యాథమెటిక్స్ డే సందర్భంగా ఎగ్జిబిషన్లో పాఠశాలలో6,7,8,9,తరగతులకుసంబంధించిన విద్యార్థు లతో మ్యాథమెటిక్స్ ప్రాముఖ్యతను తెలిపే ప్రాజెక్టును చేయించి వాటిని ప్రదర్శించారు. ఎగ్జిబిషన్ ను విద్యార్థుల తల్లిదండ్రులచే ప్రారంభింపచేశారు. వచ్చిన వారికి ఎగ్జిబిషన్లో విద్యార్థులు ప్రదర్శించిన ప్రాజెక్టుల వివరాలను విద్యార్థులు తెలియజేశారు.కార్యక్రమంలోవిద్యార్థులు తయారుచేసిన ప్రాజెక్టులు అందరినీ ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమానికి పాఠశాల ప్రిన్సిపల్ గంగయ్య కోనేటి సందీప్ రెడ్డి ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు తల్లిదండ్రులు పాల్గొన్నారు

**బి. కొత్తకోట, మేజర్ న్యూస్ :** బి.కొత్తకోట నగర పంచాయతీలో ఆదర్శ పాఠశాలలో జాతీయ గణిత శాస్త్ర దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. శుక్రవారం శ్రీ శ్రీనివాస రామానుజన్ జయంతిని పురస్కరించుకొని పాఠశాలలో విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహించి బహుమతులను అందజేశారు. ఈ సందర్భంగా గణిత ఉపాధ్యాయురాలు సాయి లీల మాట్లాడుతూ శ్రీనివాస రామానుజన్ అయ్యంగార్ భారతదేశానికి చెందిన గణిత శాస్త్రవేత్త 20వ శతాబ్దంలో ప్రపంచ ప్రఖ్యాతి గాంచిన గొప్ప గణిత మేధావులలో ఒకరని, శుద్ధ గణితంలో ఈయనకు శాస్త్రీయమైన శిక్షణ లేకపోయినా గణిత విశ్లేషణ సంఖ్య శాస్త్రం అనంతర శ్రేణులు అభిరామ భిన్నాలు లాంటి గణిత విభాగాలలోవిశేషమైన కృషి చేశారన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు నరేంద్రనాయక్, హనుమంత్ రెడ్డి, నూర్ మొహమ్మద్, స్వామినాథన్, సునీత, ఉష, జహీర్ ఖాన్, సురేంద్ర, దేవేంద్ర, తదితరులు పాల్గొన్నారు.



# జనహృదయ నేత మళ్లీ ముఖ్యమంత్రి కావాలి

## మైనార్టీ నాయకులు నూరుల్లాహ్ – ప్రత్యేక ప్రార్థనలు



**పులివెందుల మేజర్ న్యూస్ :**

ప్రజల కష్టాలను నష్టాలను స్వయంగా చూసిన జనహృదయనేత ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి రానున్న 2024 ఎన్నికలలో మళ్లీ ముఖ్యమంత్రి కావాలనిమైనార్టీ నాయకులు నూరుల్లాహ్మక్కాలోప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఈ కార్యక్ర మాల్లో భాగంగా శుక్రవారం మక్కా వెళ్లి అల్లాను దర్శించుకుని తిరిగి పులివెందులకు వచ్చినటువంటి నూరుల్లాహ్ కడప ఎంపీ అవినాష్ రెడ్డి నీ కలిసి మైనార్టీ నాయకుల తో కలిసి దుషాల్వాతో సత్కరించి మక్కా నుంచి తెచ్చిన పవిత్రమైన జమ్జమ్ నీళ్ళు ఖజూరాలు ఇచ్చి 2024 ఎన్నికల్లో వైసిపి ప్రభుత్వం ఘన విజయం సాధించాలని జగన్ అన్నే మళ్ళీ ముఖ్యమంత్రి కావాలని ప్రత్యేక ప్రార్థనలు చేసినట్లు ఎంపీ అవినాష్ రెడ్డికి తెలిపారు. ఈ కార్యక్రమాల్లో భాగంగా మున్సిపల్ ఇంచార్జ్ వైయస్ మనోహర్ రెడ్డి కి మున్సిపల్ చైర్మన్ వరప్రసాద్ సివిల్ సప్లై డైరెక్టర్ గంగాధర్ రెడ్డి కౌన్సిలర్ పార్నపల్లి.కిషోర్ మరియు వైసీపీ కార్యకర్తలతో కలిసి జమ్జమ్ నీళ్ళు ఖజూరాలు ఇచ్చి సంతోషాన్ని పంచుకున్నారు..ఈ కార్యక్రమంలో స్వర్ణకార సంఘం వైస్ చైర్మన్ నవీన్, డొనాల్డ్ ,కిరణ్, అహ్మద్, నూరు, సలాం , మహబూబ్ వైసీపీ కార్యకర్తలు స్వర్ణకార సోదరులు పాల్గొన్నారు..



## లిటిల్ ఫ్లవర్ లో మాథమేటిక్స్ డే వేడుకలు

### – ప్రతి విద్యార్థి నైపుణ్యం కలిగి..మహోన్నత స్థానాన్ని దక్కించుకోవాలి




సమావేశంలో మాట్లాడుతున్న డాక్టర్ ఎస్ఎఫ్ బాషా

**వేంపల్లె మేజర్‌న్యూస్:** జాతీయ గణిత దినోత్సవాన్ని పురస్కరించుకొని లిటిల్ ఫ్లవర్ హైస్కూల్ లో ప్రిన్సిపాల్ ముబీనా ఆధ్వర్యంలో మాథమేటిక్స్ డే వేడుకలు నిర్వహించారు. శుక్రవారం ఆ పాఠశాల క్రీడా మైదానంలో గణిత శాస్త్ర పితామహుడు డాక్టర్ శ్రీనివాస రామానుజన్ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. అలాగే దాదాపు 40 పైగా మాథమేటిక్స్ ప్రాజెక్టులను విధ్యార్థులు ప్రదర్శించారు. ఈ సందర్భంగా మాజీ జడ్పీటీసీ, పాఠశాల కరస్పాండెంట్ డాక్టర్ ఎస్ఎఫ్ బాషా మాట్లాడుతూ ప్రతి విద్యార్థి అన్ని రంగాల్లో నైపుణ్యం కలిగి..మహోన్నత స్థానాన్ని దక్కించుకోవాలని ఆకాంక్షించారు. డాక్టర్ శ్రీనివాస రామానుజన్ జీవిత చరిత్రను ఆధారంగా చేసుకుని, ఆయన అడుగుజాడల్లో నడవాలని సూచించారు. క్రమశిక్షణ, పట్టుదలతో దేనినైన సాధించవచ్చునన్న దృఢ సంకల్పం, ఆత్మవిశ్వాసంతో ముందుకెళ్లాలని, సేవాగుణాన్ని పెంపోదించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఆడుదాం ఆంధ్రా కార్యక్రమాన్ని విజయవంతం చేద్దాం

### మున్సిపల్ కమిషనర్ నరసింహారెడ్డి



**పులివెందుల రూరల్ మేజర్‌న్యూస్ :** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఆడుదాం ఆంధ్రా కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించుట లో బాగంగా మునిసిపల్ కమిషనర్ వి వి నరసింహ రెడ్డి పట్టణంలోని ప్రభుత్వ మరియు ప్రైవేట్ కళాశాలల వ్యాయామ ఉపాధ్యాయులతో కలిసి మునిసిపల్ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నందు సమావేశం నిర్వహించారు. ప్రారంభ కార్యక్రమంలో బాగంగా శనివారం ఉదయం 8.గం లకు స్థానిక గాంధీ సర్కిల్ నుండి వెంకటేశ్వర స్వామి గుడి వరకు 3 కె రన్ జరుగుతుందన్నారు. కార్యక్రమంలో సచివాలయం సిబ్బంది,వాలంటీర్లు, ప్రజలు స్వచ్ఛందంగాపాల్గొనివిజయవంతంచేయాలనిపిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలోసచివాలయ సిబ్బంది మున్సిపల్ అధికారులు తదితరులు పాల్గొన్నారు

**యర్రగుంట్ల మేజర్ న్యూస్ :** ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న ఆడుదాం ఆంధ్ర కార్యక్రమం ఈనెల 26వ తేదీ నుండి మొదలవుతాయని ఈ కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరూ జయప్రదం చేయాలని మున్సిపల్ కమిషన్ పగడాల జగనాథ్ తెలియజేశారు. శుక్రవారం మున్సిపల్ కార్యాలయం నందు విద్యాశాఖ క్రీడా శాఖ వారితో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ ప్రతి సచివాలయం నుంచి క్రీడాకారులను ఎంపిక చేసినట్లు గుర్తు చేశారు. ఎంపికైన వారందరితోనూ క్రికెట్, వాలీబాల్, కోకో, కబడి, బ్యాట్మెంటన్, క్రీడలను నిర్వహించాల్సిన బాధ్యతక్రీడా శాఖ వారు నిర్వహించాలని ఆయన కోరారు. ఈ సమావేశంలో మండలవిద్యాశాఖఅధికారిశివప్రసాద్,వ్యాయామ ఉపాధ్యాయులు నాగార్జున, రాజేశ్వరి, మాధవి, లత, మున్సిపల్ ఆర్వో గంగిరెడ్డి జూనియర్ అసిస్టెంట్లు దాశరధి, ఎలిజిబెత్ రాణి, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## నారాయణ ఒలంపియాడ్ పాఠశాలలో ఘనంగా నిర్వహించిన జాతీయ గణిత దినోత్సవం



**కడప మేజర్ న్యూస్ :** "గణితంతో– మానవ జీవితం ఉన్నతం – అని చాటుతూకడప ఎన్జీవో కాలనీలోని ఒలంపియాడ్ సి ఓ పాఠశాలలో గణిత దినోత్సవాన్ని శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈకార్యక్రమంలోవిద్యార్థినీ విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని, ఎన్నోరకాలైన గణిత నమునా ప్రాజెక్టు చేసి సమున్నతంగా, ఎంతో క్రొత్తగా, గణితోత్సాహులను అలరించే రీతిలో అద్భుతాలు తయారుచేశారు. ఈ కార్యక్రమానికి విచ్చేసిన కడప జిల్లా పాఠశాల ఏజీఎం శ్రీనివాసులు మన జీవితంలోగణితంఅనేదిఅపరిమిత మేధను సృజనాత్మకతను తీసుకు వస్తుందని,చెబుతూ విద్యార్థుల అందరిని అభినం దించి, శుభాంకాం క్షలు తెలియజేశారు. అలాగే పాఠశాలలఆర్ఐ కిరణ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ అందరిని అరలిరించే రీతిలో అద్భుతంగా ప్రాజెక్టు ఉన్నాయని ముచ్చట గొలిపేలాతయారు చేసిన అందరికీ శంభాకాంక్షలు తెలిపారు. అలాగే పాఠశాల ప్రిన్సిపల్.శ్రీ ఎస్. షరీఫ్ మాట్లాడుతూ అద్భుతాల నిలయం నారాయణ పాఠశాల అని, కార్యక్రమంలో పాల్గొన్న విద్యార్థులందరిని , అభినందించి ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో ఆది నుండి ముగింపు వరకు ఉండి విజయవంతం చేసిన గణితోపాధ్యాయులు సుబహాన్ సర్ , జగదీష్ సర్, పవన్ సర్, సర్ మరియు ఉపాధ్యాయులు, తల్లి దండ్రులు విద్యార్థులను అభినందించి శుభాకాంక్షలు తెలియజేసారు.

## ఘనంగా ముందస్తు క్రిస్టమస్ వేడుకలు




**పులివెందుల అర్బన్ మేజర్‌న్యూస్ :** పులివెందుల పట్టణ పరిధిలోని నారాయణ పాఠశాల నందు శుక్రవారం ముందస్తు క్రిస్టమస్ వేడుకలు ఘనంగా నిర్వహించారు, ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఏ జి ఎం చెన్నకేసవ రాజు విచ్చేసి ముందస్తు క్రిస్మస్ వేడుకలలో పాల్గొన్నారు.. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ క్రీస్తు పుట్టుక గురించి, మరియు ఆయన జీవితం గురించి పిల్లలకు చెబుతూ.. నీవలె నీ పొరుగువారిని ప్రేమించు, మరియు ఇతరులను క్షమించు. అని చివరగా అందరికి క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు క్రిస్టమస్ తాత వేషధారణ లో విచ్చేసిఅందరినిఆకట్టుకున్నారు,అనంతరంచిన్నారుల సాంస్కృతిక కార్యక్రమాలు ఎంతగానో అలరించాయి. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ సునీత రెడ్డి , ఉపాధ్యాయులు, విద్యార్థులు తల్లిదండ్రులు పాల్గొన్నారు

## మహిళ సంక్షేమాభివృద్ధే ప్రభుత్వ లక్ష్యం

**వేంపల్లె మేజర్ న్యూస్:** మహిళల సంక్షేమాభివృద్ధే ప్రభుత్వ లక్ష్యమని వేంపల్లె ఐసిడిఎస్ ప్రాజెక్ట్ సిడిపిఓ సునిత అన్నారు. శుక్రవారం మండల వ్యాప్తంగా వైఎస్ఆర్ సంపూర్ణ పోషణ కిట్లు పంపిణీ చేశారు. అనంతరం ఆమె మాట్లాడుతూ అంగన్వాడీ కేంద్రాల ద్వారా ప్రభుత్వం చిన్నారులకు, బాలింత–గర్భిణీ స్త్రీలకు పౌష్టికాహారం అందించేందుకు కృషి చేస్తుందన్నారు. వీటిని లబ్ధిదారులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ బి.నాగరత్న, మహిళా పోలీసులు వసంతదేవి, లక్ష్మిదేవి, వెల్ఫేర్ అసిస్టెంట్ స్వర్ణలత, ఏఎన్ఎం విజయ కుమారి, స్వయం సహాయక సభ్యులు పద్మావతి, గౌరి, శివమ్మ, లబ్ధిదారులు పాల్గొన్నారు.



లబ్ధిదారులకు వైఎస్ఆర్ సంపూర్ణ పోషణ కిట్లు పంపిణీ చేస్తున్న సిడిపిఓ వి.సునీత

## పాఠశాల అభివృద్ధికి కృషి చేస్తున్న పూర్వపు విద్యార్థి



**కాశినాయన మేజర్ న్యూస్ :** కాశి నాయనమండలం లోని రెడ్డికొట్టాల ప్రాథామికోన్నత పాఠశాల మాజీ విద్యా కమిటీ చైర్మన్ ఓ మాధవి కుమారుడు వినయ్ కుమార్ రెడ్డి తాను బాల్యంలో ఇదే పాఠశాలలో చదువు కునన్ను ఈ పాఠశాలలో విద్యాబోధన చేసిన ఉపా ధ్యాయులు ,ఈ పాఠశాల తన ఉన్నతికి అభివృద్ధికి ఎంతో తోరపడిందని నాకే కాదు ఇప్పుడు ఉన్నటువంటి ప్రస్తుత విద్యను అభ్యసిస్తున్న టువంటి విద్యార్థులందరికీ వారి యొక్క అభివృద్ధికి ఈ పాఠశాల ఎంతో ఉపయోగపడి మంచి కీర్తి సాధించాలని ఆశిస్తూ ఈ స్కూలుకు ఎప్పుడునా అవసరం వచ్చినా నేను సహాయాన్ని అందించడానికి సిద్ధంగా ఉన్నాను అని సభాముఖంగా తెలియజేశారు ఆయన తనవంతు పాఠశాలకు అవసరమైన 22 వేల రూపాయలు విలువ చేసే స్కానర్ కమ్ ప్రింటర్ ను ఆ పాఠశాల మాజీ విద్యా కమిటీ చైర్మన్ ఓ. మాధవి ఆమె కుమారుడు వినయ్ కుమార్ రెడ్డి వితరణగా అందజేశారు. శుక్రవారం వారు రాష్ట్ర పతి అవార్డు గ్రహీత దాదాపీర్, హెచ్. ఎం. రవీంద్ర బాబు చేతుల మీదుగా పాఠశాల కు ఇచ్చారు. ఈ సందర్బంగా మాధవి మాట్లాడుతూ తన కుమారుడు ఈ పాఠశాల లోనే దాదాపీర్ గురువు వద్ద ప్రాథమిక విద్య చదివాడని తాను కూడా పాఠశాల విద్యా కమిటీ చైర్మన్ గా పని చేశానని తెలిపారు. పాఠశాల కు ప్రింటర్ కమ్ స్కానర్ అవసరమని దాదాపీర్ ద్వారా తెలుసు కొని అందజేశా మన్నారు. విద్యార్థులు చక్కగా చదువుకొని అభివృద్ధి బాటలో పయనించాలన్నారు. పాఠశాల పరిసరాలు అందంగా ఆహ్లాదంగా ఉన్నాయని ప్రశంసించారు. పాఠశాల కు ప్రింటర్ అందించి నందుకు మాధవి మరియు ఆమె కుమారుడు వినయ్ కుమార్ రెడ్డికి ఉపాధ్యాయ బృందం ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమం లో ఉపాధ్యాయులు దాదాపీర్, మహేష్ కుమార్, పరిమళ జ్యోతి, విజయ లక్ష్మి, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

## సిఎం ఆశయాలను నెరవేర్చాలి

### – జేసిఎస్ కన్వీనర్ ఆర్.శ్రీనివాసులు(సర్పంచ్)

### – విద్యావ్యవస్థలో విప్లవాత్మక మార్పు తెచ్చిన ఘనత సిఎం జగన్



స్టడీ మెటీరియల్ పంపిణీ చేస్తున్న జేసిఎస్ కన్వీనర్ ఆర్.శ్రీనివాసులు

**వేంపల్లె మేజర్‌న్యూస్:** ప్రతి విద్యార్థి బాగా చదువుకొని ఉన్నత స్థాయికి చేరుకోవాలని, ఏపి సిఎం వైఎస్ జగన్ ఆశయాలను నెరవేర్చాలని వేంపల్లెమండలజేసిఎస్ కన్వీనర్ ఆర్.శ్రీనివాసులు (సర్పంచ్) అన్నారు. సిఎం జగన్ జన్మదిన వేడుకలు సందర్భంగా పదవ తరగతి విద్యార్థులకు స్టడీ మెటీరియల్ పంపిణీ చేశారు. స్థానిక జడ్పీ బాలికల, బాలుర ఉన్నత పాఠశాల, పాములూరు గ్రామ ఉన్నత పాఠశాలల్లో 10వ తరగతి చదువుతున్న 400 మంది పేద విద్యార్థులకు ఆయన సొంత నిధులతో స్టడీ మెటీరియల్ పంపిణీ కార్యక్రమం చేపట్టారు. అనంతరం ఆయన మాట్లాడుతూ దేశానికే ఆద ర్శంగా.. విద్యా, వైద్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ వహిస్తున్న ఏకైక ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డిని కొనియాడారు. అలాగే విద్యతోనే బంగారు భవిష్యత్తు దాగిందని, అందుకు సిఎం జగన్ విద్యావ్యవస్థలో అనేక విప్లవాత్మక మార్పులు తీసుకొచ్చారన్నారు. ప్రతి పేదవాడి కళ్ళల్లో ఆనందం చూడటమే సిఎం జగన్ ఆశయ లక్ష్యమని, ఆయన ఆశయ లక్ష్యాలను సాధిం చేందుకు ప్రతి విద్యార్థి కృషి చేయాలన్నారు. అంతే కాకుండాతమతల్లిదండ్రులకళలను సాకారం చేయాలనిఆకాంక్షించారు. కార్యక్రమంలో హెచ్ఎం శివమునెమ్మ, ఇంఛార్జి హెచ్ఎం చెరుకూరు శ్రీనివాసులు, ఉపాధ్యాయులు రామచంద్రారెడ్డి, రాజశేఖర్ తదితర బృందం, సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రజా వ్యతిరేకతను మూటగట్టుకున్న వైకాపా ప్రభుత్వం

– టిడిపి-జనసేన విజయానికి నవశకం సభే నాంది – మాజీ ఎమ్మెల్యే,టిడిపి నాయకులు షాజహాన్ బాషా



**మదనపల్లె,మేజర్‌న్యూస్ :** అధికారం చేపట్టి నాలుగేళ్ల పది నెలల కాలంలో అన్ని వర్గాల ప్రజల నుండి జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం తీవ్ర వ్యతిరేకతను మూటగట్టుకున్నదని మదనపల్లి మాజీ శాసనసభ్యులు,తెలుగుదేశం పార్టీ నాయకులు షాజహాన్ బాషా పేర్కొన్నారు.శుక్రవారం స్థానిక బెంగుళూరు బస్టాండ్ టిడిపి కార్యాలయం నందు ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో అయనమాట్లాడుతూయువగళం– నవశకం ముగింపు సభకు ప్రజా స్పందన అపూర్వంగా వచ్చిందని,రాష్ట్ర ప్రభుత్వం ప్రజలు రావడానికి ఎన్ని అడ్డంకులు సృష్టించిన జన సునామీల ప్రజలు తరలి వచ్చారన్నారు. ముఖ్య మంత్రి జగన్మోహన్ రెడ్డి ప్రజల విశ్వాసాన్ని కోల్పోయారని విమర్శించారు.దీంతో గత రెండు దశాబ్దాలుగా లేని ప్రజా వ్యతిరేకతనురాష్ట్ర ప్రభు త్వం మూటగట్టుకున్నదని ఎద్దేవా చేశారు.రానున్న సార్వత్రిక ఎన్నికల్లో ఏపీలో రానున్నది తెలుగు దేశం పార్టీ ప్రభుత్వ మేనని,కాబోయే ముఖ్యమంత్రి చంద్ర బాబు నాయుడేనని ధీమా వ్యక్తం చేశారు.తెలుగుదేశం మరియు జనసేన పార్టీల కలవడంతో విజయంపై గట్టి విశ్వాసం ప్రజల్లో ఉందన్నారు.ఎప్పుడు ఎన్నికలు వచ్చినా తెలుగుదేశం పార్టీకి ప్రజలు పట్టంకట్టి వైకాపాను సాగనంపడానికి సిద్ధంగా ఉన్నారన్నారు.తాను హైదరాబాద్ వెళ్ళే సమయంలో జరిగినరోడ్డు ప్రమాదంలో నియోజకవర్గంప్రజలఅశీస్సులతోనే క్షేమంగా బయట పడ్డానన్నారు.తాను ఎప్పటికి ప్రజలకు రుణపడి ఉంటానని పేర్కొన్నారు. నాదెళ్ల విద్యాసాగర్ బాలు స్వామిలు మాట్లా డుతూ మహా నాడును తలపించే విధంగా సాగిన మువగళం పాదయాత్ర ముగింపు బహిరంగ సభకు రాష్ట్రవ్యాప్తంగా అనూహ్య స్పందన రావడంతో 2024 ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీవిజయానికిసంకేతమన్నారు.ఈ కార్యక్రమంలో నాయకులు నాగూర్ వల్లి,నవీన్ చౌదరి, షంషీర్, పూలకుంట్ల హరి,వేమయ్య,నాదెళ్ల శివ, ఇంతియాజ్,సంఘం హరి,బాలమాలి శేఖర్,హసీనా పలువురు నాయకులు పాల్గొన్నారు.

# విద్యార్థుల భవిష్యత్తు బంగారు మయం కావడమే ప్రభుత్వ లక్ష్యం

**దువ్వూరు, మేజర్ న్యూస్ :** విద్యార్థుల భవిష్యత్తు బంగారుమయం కాడమే ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వ లక్ష్యమని మండల విద్యాశాఖ అధికారి భాస్కర్ తెలిపారు. మండల కేంద్రంలోని ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు 8వ తరగతి విద్యార్థులకు స్థానిక బైజూస్ ట్యాబులను పంపిణీ చేసినట్లు మండల విద్యాశాఖ అధికారి భాస్కర్ పేర్కొన్నారు. శుక్రవారం ఎంఈఓ భాస్కర్ సందర్భంగా మాట్లాడుతూ 8వ తరగతి విద్యార్థులకు రాష్ట్ర ముఖ్యమంత్రి జగనన్న పుట్టినరోజు సందర్భంగా బైజూస్ ట్యాబులు అందజేయడం జరిగిందన్నారు.ప్రతివిద్యార్థి ఉన్నత చదువులు చదవాలన్నదే సీఎం ఉద్దేశ్యం అన్నారు. అలాగే ప్రతి విద్యార్థులు దాగి ఉన్న ప్రతిభను బహిర్గతం చేసి సాంకేతిక శాస్త్ర రంగాల్లో వారి మేధస్సుకు పదును పెట్టించి భవిష్యత్తు బంగారుమయంచేయడమే ప్రభుత్వ లక్ష్యమని ఆయన అన్నారు. దువ్వూరు మండలంలో 2023 -24సంవత్సరాలగాను170 ట్యాబులు వచ్చాయని, వాటిని పాఠశాలకు6, కానుగుడూరు 6 చింత కుంట జడ్పీ హైస్కూల్ కు 25 గుడిపాడు జడ్పీ హైస్కూల్ కు 37 మాచనపల్లె జడ్పీ హైస్కూల్‌కు 46నీలాపురంజడ్పీహైస్కూల్‌కు 28 చల్లబసాయపల్లెజడ్పీహైస్కూల్‌కు22టేబుల్ పం పిణీ చేసినట్లు ఎంఈఓతెలిపారు. ఆయా పా ఠశాల ల ఉపాధ్యాయులు,విద్యార్థులు పాల్గొన్నారు.



నీలాపురంలో పాఠశాలలో పంపిణీ చేస్తున్న దృశ్యం

# బాబు షూరిటీ భవిషత్తు గ్యారంటీ కార్యక్రమంలో పాల్గొన్న పుట్టా



**మైదుకూరు మేజర్‌న్యూస్ :** మైదుకూరు నియోజకవర్గంలోనిచాపాడుమండలం చియ్యపాడు గ్రామములో రెండవ రోజు బాబు షూరిటీ భవిషత్తు గ్యారంటీఇంటింటిప్రచార కార్యక్రమంలో పాల్గొన్న మైదుకూరు టిడిపి ఇన్ ఛార్జ్ పుట్టా సుధాకర్ యాదవ్ ప్రతి ఇంటింటికీ వెళ్లి అక్కచెల్లమ్మలను, ప్రజలను కలసి బాబు ప్రకటించిన మ్యాని ఫోస్టోలోని మహాశక్తి పథకం గురించి వివరించడం జరిగినది. కుటుం బానికి సంవత్సరానికి మూడు సిలిండర్లు, మహిళలకు జిల్లా లో ఆర్టీసి లో ఉచిత ప్రయాణం,చదువుకునే పిల్లలకు ఒక్కరికీ 15 వేలు,నిరుద్యోగ భృతి 3 వేలు, మహిళకు నెలకు 15వందలుతదితరపథకాలను ప్రచారం చేశారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు అన్నవరం సుధాకర్‌రెడ్డితో పాటు గ్రామ నాయకులు,మండల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# కొల్లం గంగిరెడ్డికి ఘన సన్మానం

**రైల్వే కోడూరు మేజర్ న్యూస్:** రైల్వే కోడూరు పట్టణం లోని టోల్గేట్ ప్రధాన రహదారి ప్రక్కన ఉన్న ఎస్ ఎ ఎల్ సి నందు శుక్రవారం సాయంత్రం వైసీపీ సీనియర్ నాయకులు కొల్లం గంగిరెడ్డికి క్రిస్మస్ పండుగను పురస్కరించుకొని చర్చి సంఘ పెద్దలు ఘనంగా శాలువాతో గజమాలతోను సత్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తనపై క్రైస్తవులు చూపిస్తున్న అభిమానం ఎన్నటికీ మరువ రానిదని ఎప్పటికీ వారికి అండగా ఉంటానని కొల్లం గంగిరెడ్డి తెలిపారు.అదే విధంగా క్రిస్మస్ 25 న చర్చికి రావాలని సంఘస్తులు ఆయనను కోరారు. ఈ కార్యక్రమంలో పాలెం భాను కుమార్, సంతోష్, ప్రభాకర్ రాజారత్నం సాల్మన్, ఆకేపాటి రంగారెడ్డి, బాలిశెట్టి హరి, పఠాన్ మౌలా ,సంఘపెద్దలు తదితరులు పాల్గొన్నారు.



# ఆర్థిక సహాయం

**రైల్వే కోడూరు మేజర్ న్యూస్:** రైల్వే కోడూరు పట్టణంలోని ధర్మాపురానికి చెందిన తిరువీధుల జయశంకర్ అనారోగ్యంతో కారణంగా మృతి చెందారు. మృతిని కుటుంబానికి వైయస్సార్ బీమా మొదటి విడతగా ఆర్థిక సహాయం శుక్రవారం సర్పంచ్ బుడిగి శివయ్య, ఉపసర్పంచ్ తోట శివ సాయి అందజేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ వైసిపి అధ్యక్షుడు సిహెచ్. రమేష్ బాబు, ఏపీ టూరిజం మండల నాగేంద్ర, వార్డు సభ్యులు అహ్మద్ ఆజాద్, సచివాలయం – 2 అధికారి వెంకటరెడ్డి డైరెక్టర్ తది తరులు ఉన్నారు.



# మానసిక దృఢత్వానికి క్రీడలు అవసరం

క్రీడల్లో రాణిస్తే ఉద్యోగ అవకాశాలు – కర్నూలు రేంజ్ డీఐజీ సీహెచ్ వెంకటేశ్వర్లు



**సిద్ధవటం మేజర్‌న్యూస్ :** మానసిక దృఢత్వానికి క్రీడలు అవసరమని కర్నూలు రేంజ్ డీఐజీ సీహెచ్ వెంకటేశ్వర్లు తెలిపారు. మండలంలోని 11వ ఏపీఎస్పీ బెటాలియన్‌లో శుక్రవారం రాత్రి స్పోర్ట్స్ మీట్ ముగింపు వేడుకలు అట్టహాసంగా ముగిశాయి. ఈ సందర్భంగా డీఐజీ మాట్లా డుతూ క్రీడల్లో రాణిస్తే ఉద్యోగ అవకాశాలు లభిస్తాయన్నారు. సమిష్టి కృషి తోనే స్పోర్ట్స్ మీట్ వేడుకలు విజయవంతంగా ముగిశాయన్నారు. పోలీసుసిబ్బంది ఆరోగ్యంగా ఉండాలని విధి నిర్వహణ కష్టపడి, శ్రమించి అనారోగ్యాన్ని తరిమేయాలని పిలుపు నిచ్చారు. అనంతరం విజేతలకు బహుమతులు ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో కమాండెంట్ శ్రీనివాసరావు, అదనపు కమాండెంట్ ప్రభుకుమార్, అడిషనల్ కమాండెంట్ కేశవరెడ్డి, వెంకట్ రెడ్డి, జయప్రసాద్, డీఎస్పీ ప్రసాద్, బెటాలియన్ యూనిట్ వైద్యాధికారిణి దివ్య వాణి, ఆర్‌ఐలు, ఆర్ఎస్ఐలు, ఏఆర్ఎస్ఐలు, వైద్య సిబ్బంది, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# 2024 నూతన క్యాలెండర్ ఆవిష్కరణ




**ప్రొద్దుటూరు ప్రతినిధి మేజర్‌న్యూస్ :** స్థానిక పట్టణం నందు గాంధీ రోడ్డులో గాజులపల్లె పెద్ద సుబ్బయ్య,పెద్ద సుబ్బమ్మ సేవా సంస్థ గాజులపల్లె రామ చంద్రుడు ఆధ్వర్యములో కడప జిల్లా రచయితల సంఘం ప్రధాన కార్యదర్శి ప్రముఖ రచయిత, సాహితీరత్న జింకా సుబ్రహ్మణ్యం చేతుల మీదుగ స్థానిక గాంధీ రోడ్డులోని రాయలసీమ ఫర్నీచర్స్ నందు గాజులపల్లె శ్రీధర్ సమక్షములో శుక్రవారం2024 న్నుతన క్యాలెండర్‌ను ఆవిష్కరించారు.ఈ కార్యక్రమములోవిశ్రాంతఉద్యోగులుమున్సిపల్‌గురప్ప, విశ్రాంత మునిసిపల్ కమిషనర్ ప్రసాద్,స్టేట్ బ్యాంకు గోవిందరాజులు, అబ్దుల్ రహిమాన్, బ్యాంకు నరసింహులు,గుత్తి సుబ్బారాయుడు,ఆర్ అండ్ బి నరసింహులు, కుళ్ళు చిన్న సంజీవ రాయుడు,శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

# రామానుజన్ జీవితం యువతకు ఆదర్శం

– ట్రిపుల్ ఐటీ డైరెక్టర్ కుమారస్వామి

**వేంపల్లె మేజర్ న్యూస్**:గణితశాస్త్ర శాస్త్రజ్ఞుడు శ్రీనివాస రామానుజన్ జీవితం యువతకు ఆదర్శమని ఇడుపులపాయ ఆర్కేవ్యాలీ ట్రిపుల్ ఐటీ డైరెక్టర్ కుమారస్వామి గుప్తా అన్నారు. శుక్రవారం ఆయన జయంతి సందర్భంగా క్యాంపస్ లో చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ శ్రీనివాస రామానుజన్ అధ్భుత మేధావి అని కొనియాడారు. ఆయన జీవిత చరిత్ర, గణిత శాస్త్ర ప్రాముఖ్యతపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. అలాగే పోస్టర్ ప్రజంటేషన్, క్విజ్ కాంపిటేషన్, టాలెంట్ టెస్ట్ లలో విజేతలుగా నిలిచిన విధ్యార్థులకు బహుమతులు ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో హెచ్ఓడి రుద్ర రవి, అకాడమిక్ డీన్ రత్న కుమారి, ఇతర డీన్స్, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.




శ్రీనివాస రామానుజన్ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న డైరెక్టర్ కుమారస్వామి గుప్తా

# బద్వేలు బరిలో నేను ఉన్నా: నేతికొప్పుల శ్రీలత

**-త్వరలోనే నియోజకవర్గ ప్రజలతో సమావేశమవుతా..**

**-ప్రజా సమస్యలపై సంపూర్ణ అవగాహన**

**- బద్వేల్ నియోజకవర్గాన్ని ఆదర్శంగా తీర్చిదిద్దుతా...**



**కలసపాడు మేజర్ న్యూస్:** ఇటీవల జరుగనున్న సార్వత్రిక ఎన్నికల్లో రసవత్తరంగా పోటీ సాగుతుందని సమాచారం. కడప జిల్లాలోని శ్రీఅవధూత కాశినాయన మండలంలోని పెట్టిగుంట గ్రామ నివాసులైన నేతి కొప్పుల శ్రీలత తమ పోరుమమిల్లలో గురువారం ఆమె విలేకరులతో మాట్లాడుతూ, మేము ఉన్నత చదువులు చదువుకొని ఉద్యోగరీత్యా తిరుపతిలో నివాసం ఉంటున్నామని నేను దళిత మాల ఎస్సీ జన్మించాను. నేను రెడ్డి కులానికి చెందిన బిజివేముల శివారెడ్డి వివాహం. ఉద్యోగ రీత్యా తిరుపతిలో నివాసం ఉంటున్నామని, అసెంబ్లీఎన్నికలలో పోటీ చేసేందుకు ముందుకు వస్తున్నామని తెలిపారు బద్వేలు నియోజక వర్గంలోని కలసపాడు కాశినాయన పోరుమామిళ్ల బద్వేలు, బికోడూరు గోపవరం అట్లూరు మండలాల్లో బంధుగణం, స్నేహితులు ఉన్నారని, వారి ప్రోత్సాహంతో శాసనసభ ఎన్నికలలో పోటీచేసి విజయం సాధించి అన్నిరంగాల్లో వెనుకబడిన బద్వేల్ నియోజకవర్గ అభివృద్ధికి ప్రత్యేక ప్రణాళికతో కృషి చేస్తానని బద్వేల్ నియోజకవర్గ ప్రజలకు తెలియజేసుకుంటున్నాను. నాకు నియోజకవర్గంలోని ఓసి,బీసీ ముస్లిం,మైనారిటీ ఎస్సీ ఎస్టీ, కులాలు అదేవిధంగా దళితబడుగు బలహీనవర్గాల వారిఓట్లు సంపాదించుకోవడానికి ప్రణాళిక బద్ధంగా ముందుకు సాగుతామని పేర్కొన్నారు. ఎస్సీ నియోజకవర్గమైనందు వల్ల అభివృద్ధికి ఆమడ దూరంలో ఎక్కడవేసిన గొంగళిఅక్కడే అన్న చందంగా ఉందని రైతాంగం సాగునీటి వనరులు సక్రమంగా లేనందున ఎదుర్కొంటున్న పలుసమస్యలపట్ల నాకు సంపూర్ణ అవగాహన ఉందని నాకు అవకా శం వస్తే నియోజకవర్గం అభివృద్ధికి ప్రత్యేక ప్రణాళికతో ముందుకు సాగుతామని పేర్కొన్నారు. ఎస్సీ మాల కులానికి చెందిన కొత్తవ్యక్తి ఎమ్మెల్యే అభ్యర్థిగా తెరపైకిరావడం నియోజకవర్గ వ్యాప్తంగా చర్చనీయంశమైంది. కాశినాయన మండలం పిట్టిగుంట గ్రామానికి చెందిన బిజీవేముల శివారెడ్డి భార్య నేతి కొప్పుల శ్రీలత కుటుంబం ఉద్యోగరీత్యా తిరుపతిలో ఉంటున్నారు. ఆమె కుటుంబసభ్యులు ప్రభుత్వ ఉద్యోగులుకావటం, ఆర్థికంగా బలంగా ఉండటం, ఆమె బంధువర్గం కాశినాయన, కలసపాడు, పోరుమామిళ్ల, బి.కోడూరు, అట్లురు, గోపవరం,బద్వేలు మండలంలోని ప్రతి ఊరిలో బంధువులు ఉండడం, వారికి రాజకీయ నేపథ్యం ఉండడంతో వారిని ఆదర్శంగా తీసుకుని ప్రజలకు సేవచేయాలనే ఉద్దేశంతో ఆమె రాజకీయాల్లోకి వస్తున్నట్లు తెలిపారు. కుల ప్రాతిపదికన రాజకీయాలు నడుస్తున్న నేటి రాజకీయాలలో నియోజకవర్గ వ్యాప్తంగా బలమైన బంధువర్గం ఉండడం, రెడ్డి మాల కులస్తుల ఓట్లు నియోజకవర్గంలో 90 వేలు ఉండడంతో గెలు పు అవకాశాలు పుష్కలంగా ఉంటాయని భావిస్తున్నారు. ఏపార్టీనుంచి పోటీ చేసేది ఇంకా నిర్ణయించుకోలేదని, రెండు ప్రధాన కులాలలో బలమైన ఓటుబ్యాంకు కలిగిన నాకు వైసిపి,టిడిపి పార్టీలలో ఎవరు టికెట్ ఇచ్చినా పోటీ చేయడానికి సిద్ధంగాఉన్నట్లు తెలియజేశారు.


సూర్య

## పాఠకులకు విజ్ఞప్తి

**సూర్య పత్రికకు ప్రజలే మార్గదర్శకులు. నేటి దినపత్రిక సూర్యలో ప్రచురితమయ్యే కథనాలు, వార్తలు మీకు నచ్చిన, నచ్చని అంశాలను ఎప్పటికప్పుడు మా దృష్టికి తీసుకువస్తే మేము వార్తలను మరింత ఆసక్తికరంగా తీర్చిదిద్దడానికి వీలవుతుంది.**

**9885404140 ఫోన్ నెంబర్‌కు ప్రతి రోజూ ఉదయం 10 నుంచి సాయంత్రం 5 గంటల మధ్య మీ అభిప్రాయాలు తెలియజేయవచ్చు. మీరు చెప్పేది క్లుప్తంగా సూటిగా పద్ధతిగా వుండాలి. ఇప్పటికే చాలా మంది పంపుతున్న విమర్శలు, సూచనలు మాకు బాగా ఉపయోగప డుతున్నాయి. వారందరికీ కృతజ్ఞతలు.**

**అభిప్రాయాలు పంపదలిస్తే...**

**ప్రజా స్పందన, నేటి దినపత్రిక సూర్య**

**వైఎస్ఆర్ కడప, అన్నమయ్య జిల్లాలు**

**8074010854,9885404140**

**ఈ నెంబర్లకు సంప్రదించండి**



# విలేఖరులు కావలెను

**17 సంవత్సరాలుగా వెలువడుతున్న ప్రముఖ తెలుగు దినపత్రికలో పనిచేయడానికి మండల, నియోజకవర్గ, జిల్లా స్థాయిలో విలేఖరి, ఆర్.సి. ఇన్‌చార్జి, స్టాఫ్ రిపోర్టర్‌గా పని చేయడానికి వెంటనే దరఖాస్తు చేసుకోండి.**

**కడప జిల్లా**
కడప నియోజకవర్గంలో
కడప సిటీ, క్రైం
టౌన్, అర్బన్
జమ్మలమడుగు నియోజకవర్గంలో
జమ్మలమడుగు అర్బన్,
మైలవరం,
పెద్దముడియం

ప్రొద్దుటూరు నియోజకవర్గంలో
ప్రొద్దుటూరు రూరల్, అర్బన్
మైదుకూరు నియోజకవర్గంలో
చాపాడు, ఖాజీపేట,
బీ మఠం
బద్వేలు నియోజకవర్గంలో
బద్వేలు ఆర్సీ ఇన్‌చార్జ్
బద్వేలు టౌన్

**అన్నమయ్య జిల్లా**
రాయచోటిలో
రాయచోటి క్రైం, సంబేపల్లి
పీలేరు నియోజకవర్గంలో
గుర్రంకొండ
రాజంపేట నియోజకవర్గంలో
ఒంటిమిట్ట, వీరబల్లి
ఓబులవారిపల్లి, పెనగలూరు

మదనపల్లి నియోజకవర్గంలో
మదనపల్లి రూరల్, అర్బన్
తంబళ్లపల్లె నియోజకవర్గంలో
పిటియం
కడప వైఎస్సార్, అన్నమయ్య జిల్లాలలో అన్ని కేంద్రాల్లో పని చేయడానికి ఆసక్తి కలిగిన అనుభవజ్ఞులైన వారు సంప్రదించ వచ్చును.

సూర్య

**యన్.ఆరీఫ్ అలి** రీజినల్ మేనేజర్
**ఇర్షాద్ బేగ్** బ్రాంచ్ మేనేజర్

సెల్ :
80740 10854
98854 04140
76720 42522


# కేంద్ర ప్రభుత్వానికి కాంగ్రెస్ నిరసన సెగలు



**రాయచోటి, మేజర్ న్యూస్:** 97 మంది లోక్సభ నుంచి 46 మంది రాజ్యసభ నుంచి మొత్తం 143 మంది ఎంపీలను సస్పెండ్ చేసి భారత ప్రభుత్వం పార్లమెంటరీ ప్రజాస్వామ్యాన్ని అపహాసం చేసిందని డిసిసి అధ్యక్షుడు షేక్ అల్లాబకష్ విమర్శించారు.నూతన పార్లమెంటు బాధ్యత వైఫల్యం, 140 మంది ఎంపీల సస్పెన్షన్, ప్రధాని మోడీ నిరంకుశ నియంతత్వ ధోరణికి వ్యతిరేకంగా అన్నమయ్య జిల్లా కేంద్రం రాయచోటి కలెక్టర్ కార్యాలయం వద్ద శుక్రవారం జిల్లా కాంగ్రెస్ కమిటీ అన్ని విభాగాల అధ్యక్ష, కార్యదర్శులు, అన్ని నియోజకవర్గాల కన్వీనర్లతో కలిసి నల్ల కండువాలు ధరించి నిరసన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్లమెంటరీ ప్రజాస్వామ్య చరిత్రలో ఏ దేశంలోనూ 15 మంది చట్టసభ సభ్యులను సస్పెండ్ లేదని, బహిష్కరించలేదని ఆయన చెప్పారు. మోడీ నిరంకుశ నియంతత్వ ధోరణికి నిలువ దర్పణం బిజెపి పార్టీ అని ఆయనఘాటుగా విమర్శించారు. ఈ కార్యక్రమంలో మదనపల్లి నియోజకవర్గం నాయకుడు రెడ్డి భాష, రైల్వే కోడూరు నియోజకవర్గ నాయకురాలు గోసాల దేవి, రాష్ట్ర మైనార్టీ నాయకుడు మహమ్మద్ రఫీక్, డిసిసి మైనార్టీ చైర్మన్ ఆడిటర్ మన్సూర్ అలీ ఖాన్, కిసాన్ సెల్ అధ్యక్షుడు చెన్న కృష్ణ, జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఖాదరవల్లి, ఎస్సీ సెల్ అధ్యక్షుడు మంజునాథ, డిసిసి చీఫ్ సెక్రటరీ అమీర్ భాష, సెక్రెటరీ యహియా భాష,జిల్లా ఉపాధ్యక్షురాలు అఫ్రీన్, జనరల్ సెక్రెటరీస్ బషీర్ అహ్మద్, వెంకటరమణ, చలపతి, నాగరాజా, మండల అధ్యక్షులు రమణ, నూరుల్లా, చంద్రశేఖర్, చలపతి, తాలూకా మహిళా అధ్యక్షురాలు రమణమ్మ, మహబూబ్జాన్, లక్ష్మీ కళ, రఫీక్ తదితరులు పాల్గొన్నారు.

### మసగబారుతున్న పార్లమెంటరీ ప్రజాస్వామ్యం



మన నూతన పార్లమెంటుకు ఐదు అంచల పటిష్టమైన భద్రతా వలయానికి బీటలు పడ్డాయి. ఆ రక్షణ వలయాలను ఛేదించుకుని ఎదురు గుర్తు తెలియని దుండగులు పార్లమెంటులోనూ మరో ఇద్దరు పార్లమెంటు వెలుపల ప్రవేశించటం విస్మయాన్ని కలిగించింది. ఆ ఆగంతకుల ఉద్దేశం ఏమైనాప్పటికీ మన పార్లమెంటు సభ్యులకు, మంత్రులకు సభాపతికి రక్షణ కల్పించడంలో భద్రతా వైఫల్యం అనేది మరోసారి కొట్టొచ్చినట్లు కనబడుతోంది. ఈ దుండగులు సభలోకి అధికారికంగా బిజెపి ఎంపీ నుండి పాసులు సంపాదించి సజావుగా ప్రవేశించి విజిటర్స్ గ్యాలరీ నుండి సభలో దూకి, ఒక బెంచీ నుండి మరో బెంచీ పైకి లంఘించి గెంతుతూ పసుపు రంగు క్యాన్లతో పొగ పెట్టి, అధికార, ప్రతిపక్ష ఎంపీలను గడగడలాడించి, వీరంగం వేయటాన్ని మీడియాలో చూసి ప్రపంచమే ఆశ్చర్యపోయింది.

**-గోసాల దేవి**

**కోడూరు నియోజకవర్గం కాంగ్రెస్ మహిళా నాయకురాలు**

### ప్రజాస్వామ్య విలువలను కాలరాస్తున్నారు



పార్లమెంట్ ఉభయ సభల నుంచి విపక్ష సభ్యులను సస్పెండ్ చేయడం రివాజై పోయింది. ఇప్పటివరకు ఉపయోగంలో ఈ అంశంపై సస్పెండెంట్ అయినా సభ్యుల సంఖ్య 143 చేరుకుని రికార్డును సృష్టించటం ఆందోళన కలిగిస్తుంది. ఇంతవరకు మన కేంద్ర ప్రభుత్వం గత తొమ్మిదిన్నర సంవత్సరాలుగా దేశం ఎదుర్కొంటున్న అత్యంత కీలక విషయాల్లో ముఖ్యమైన రైతు సమస్యలు కాశ్మీర్ సమస్య మణిపూర్ సమస్య రాజ్యాంగ సత్త సంస్కరణలు ఏదైనా సరే పార్లమెంటులో చర్చలు జరపకుండానే బిల్లులు పాస్ చేసుకుంటూ తనకున్న సంపూర్ణ మెజార్టీతో నిరంకుశ పోకడతో ప్రజాస్వామ్య విలువలను హత్య చేస్తున్నదని విపక్షాలు ఆరోపిస్తుంటే ఆరోపిస్తున్నారు. ఇది ఇలా ఉండగానే విపక్షాలు క్రమశిక్షణ రాహిత్యంతో వ్యవహరిస్తున్నాయని కేంద్ర మంత్రులు ప్రతి విమర్శ చేస్తున్నారు. అసలు ఆ దుండగులకు పాసులు ఇచ్చిన బిజెపి ఎంపీ ని ఇంతవరకు పోలీసులు అరెస్టు చేయలనే లేదు. ఆ బిజెపి ఎంపి స్థానంలో కాంగ్రెస్ ఎంపీ గాని మరో విపక్ష పార్టీ ఎంపీ గాని పాసురు ఇచ్చి ఉంటే గనుక ఈ పాటికి పార్లమెంటులో భూకంపం వచ్చి, దుమ్మురేగేది.

**-రెడ్డి భాష, మదనపల్లి నియోజకవర్గం నాయకుడు**

### ప్రాణాంతర విషవాయువులను వెదజల్లి ఉంటే!



నరేంద్ర మోడీ కానీ, హోం శాఖ మంత్రి అమిత్ షా కానీ, పార్లమెంటు వెలుపల టీవీ ఛానల్ లో యధాలాపంగా మాట్లాడారు తప్పితే, సభా వేదికపై నోరు ఇవ్వకపోవడం ఏమిటి? అన్నది ఇక్కడ పెద్ద ప్రశ్న. పైగా ఈ సంఘటన పెద్ద విషయం కాదు అన్నట్టుగా బిజెపి నేతలు ప్రకటనలు చేయడం మరి విచిత్రం గా ఉంది. రంగు క్యాన్లకు బదులుగా ఆ దుండగులు ప్రాణాంతక విషవాయువులను వెదజల్లి ఉంటే? మారణ ఆయుధాలు తెచ్చి ఉంటే! మొత్తం పార్లమెంట్ సభ్యుల, మంత్రుల ప్రాణాలకు ఎంత ముప్పు దాపరించేది? ఇంత సీరియస్ విషయములో కూడా బాధ్యత గల దేశ ప్రధాని హోంమంత్రి సభలో నిజానిజాలను ప్రకటించి చర్చకు చేపట్టాల్సిందిపోయి ప్రతిపక్షాలపై ప్రతి విమర్శలు చేయడం వారి అసమర్ధ పాలనకు నిదర్శనం.

**-ఆర్.చెన్నకృష్ణ**

**అన్నమయ్య జిల్లా కిసాన్ సెల్ అధ్యక్షుడు**

### రక్షణ కల్పించడంలో భద్రత వైఫల్యం

దేశంలో ఒకే పార్టీ పాలన నెలకొల్పాలని ప్రధాని, బీజేపీ భావిస్తున్నాయని , అందుకే పార్లమెంటు నుంచి ఎంపీలను సస్పెండ్ చేశారు .141 మంది ఎంపీలు సస్పెండ్చేయబడ్డారు, ఎందుకంటే వారు పార్లమెంటులో సమాధి భద్రతా ఉల్లంఘనపై హోం మంత్రి నుండి ప్రకటన కోరుకున్నారు , చొరబాటుదారుల ప్రవేశాన్ని సులభతరం చేసిన బిజెపి ఎంపి స్కాట్-ఫ్రీగా ఉన్నారు మరియు ఇంకా ప్రశ్నించ బడలేదు. పార్లమెంటు భద్రత ఉల్లంఘన పై హోం మంత్రి అమిత్ షా ప్రకటన విడుదల చేయాలి. పార్లమెంటు సభ్యులు రక్షణ కల్పించడం లో భద్రత వేఫల్యం వాటిల్లింది.

**-ఆడిటర్ మన్సూర్ అలీ ఖాన్**

**అన్నమయ్య డిసిసి విభాగం చైర్మన్**



# విద్యార్థులకు ల్యాప్ ట్యాప్‌లు పంపిణీ చేసిన ఏకైక ముఖ్యమంత్రి మన జగనన్న...

**పీలేరు మేజర్‌న్యూస్ :** రాష్ట్రంలోని పాఠశాలల విద్యా ర్థులకు కోట్ల విలువ చేసే ల్యాప్ ట్యాప్ పంపిణీ చేసి ఇతర రాష్ట్ర ముఖ్యమంత్రులకు ఆదర్శ ముఖ్య మంత్రిగా నిలిచారని పీలేరు మండలం వైస్ ఎంపీపీ ఓబీసీ రాష్ట్ర కన్వీనర్ ఎన్ వ చలపతి శుక్రవారం తెలిపారు. ఈ ల్యాప్ ట్యాప్ ద్వారా విద్యా ర్థులకు నాణ్యమైన విద్య లభిస్తూ ఉందని బైజూస్ పాఠాలు విద్యార్థులకు విద్యాపరంగా పోటీ ప్రపం చంలో బైజూస్ అనేది దోహదపడుతుందని ఆయన తెలిపారు. కుటుంబాలలో ఆర్థిక పరిస్థితిని తెలుసు కున్న ముఖ్యమంత్రి విద్యా దీవెన అమ్మబడి వసతి దీవెన ద్వారా ఫీజు రియం బర్స్మెంట్ నాడు నేడు కింద నూతన భవన నిర్మాణాలు చేపట్టి అమలు చేస్తున్నారని సామాజిక స్వేచ్ఛ కల్పించడానికి రైతు భరోసా కేంద్రాల ద్వారా రైతులకు కావలసిన ఆర్థిక సహాయం సచివాలయాల ఏర్పాటు వాలంటీర్ల వ్యవస్థ ఇంటి వద్ద పెన్షన్, బియ్యం పంపిణీ, జగనన్న భూ హక్కు చట్టం వైయస్సార్ చేయూత వంటి విప్లవాత్మకమైన మార్పులు తెచ్చారని ఎన్ వి చలపతి తెలిపారు.



# శ్రీ కోదండ రామాలయం లో రేపు ఉత్తర ద్వార దర్శనం



**దువ్వూరు, మేజర్‌న్యూస్ :** దువ్వూరు మండల కేంద్రంలోని పాత దువ్వూరు లో వెలసిన శ్రీ కోదండరామ స్వామి దేవస్థానం నందు నేడు ముక్కోటి వైకుంఠ ఏకాదశి సందర్భంగా ఉత్తర ద్వారము ఏర్పాటు చేయడమైనది అని ఆలయ అర్చకులు భూమరాజు సురేంద్ర శర్మ తెలిపారు. శుక్రవారం అర్చకులు సురేంద్ర శర్మ మాట్లాడుతూ ఈ సందర్భంగా స్వామివారికి ప్రత్యేక అలంకారాలు, పూలమాలలు, తోమాలలు, గజమాలల అలంకారాలతో, ప్రత్యేక పూజ కార్యక్ర మాలు జరుగుతున్నాయని, కావున భక్తాదులందరూ డిసెంబర్ 23 శనివారంతెల్లవారుజామునుంచిజరుగు భక్తాదు లందరూ పాల్గొని తీర్థప్రసాదాలుసేకరించిస్వామికృపకుపాత్రులు ఆగుదురని కోరుతు న్నట్లు ఆలయ అర్చకులు, భూమరాజు సురేంద్ర శర్మ తెలిపారు.

# ఘనంగా యల్లంపల్లి ప్రశాంత్ పుట్టినరోజు వేడుకలు

– శుభాకాంక్షలు తెలిపిన బీజేపీ నాయకులు,కార్యకర్తలు



**మదనపల్లె,మేజర్‌న్యూస్ :** భారతీయ జనతా పార్టీ రాజంపేట పార్ల మెంట్ ప్రధాన కార్యదర్శి యల్లంపల్లె ప్రశాంత్ జన్మదిన వేడుకలు శుక్రవారం ఘనంగా నిర్వహించుకున్నారు. ఇందులో భాగంగా స్థానిక సొసైటీ కాలనీ నందు కేక్ కట్ చేసి యల్లంపల్లె ప్రశాంత్ ను శాలువ,పూలమాలతో ఘనంగా సన్మానించి,అయనకు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన విజయభారతి ఇంగ్లీష్ మీడియం హైస్కూల్ కరస్పాండెంట్ డాక్టర్ ఎన్. సేతూ మాట్లాడుతూ యల్లంపల్లి ప్రశాంత్ కు కలియుగ ఆరాధ్యదైవం శ్రీవారి ఆశీస్సులు ఎల్లవేళలా ఉండాలని,రాజకీ యంగా మరెన్నో ఉన్నత పదవులు అలంకరించి ప్రజలు మన్ననలు అందుకోవాలని ఆకాంక్షించారు. అనంతరం మాజీ పట్టణ అధ్యక్షులు బర్నే పల్లి రవి కుమార్ మాట్లాడుతూ రాజంపేట పార్లమెంట్ జిల్లా ప్రధాన కార్యదర్శిగా యల్లంపల్లి ప్రశాంత్ పార్టీని అభివృద్ధి పథంలో నడిపించడమే కాకుండా తాను మరెన్నో ఉన్నత పదవులు అలం కరించి ఉజ్వల భవిష్యత్తును అందు కోవాలన్నారు. భగవంతుడు ఆయురారోగ్యాలను ప్రసాదించాలని వేడుకున్నారు. ఈ కార్యక్ర మంలో బీజేపీ ఆర్టీఐ జిల్లా కన్వీనర్ దినేష్,కోసూరి భవాని,మల్లె నాయక్,శబరినాథ్,కార్యకర్తలు పాల్గొన్నారు.

# వివాహ వేడుకల్లో వైకాపా నాయకులు

నూతన వధూవరులను ఆశీర్వదించిన వైయస్ మనోహర్ రెడ్డి

**పులివెందుల మేజర్ న్యూస్ :** పులివెందుల పట్టణ పరిధిలోని విజే ఫంక్షన్‌హాల్ నందు శుక్రవారం జరిగినటువంటి వివాహ వేడుకలకు వైకాపా నాయకులు ముఖ్య అతిథులుగా హాజరై నూతన వధూవ రులను ఆశీర్వదించారు. వాటిలో భాగంగా పులిబందులలోని వి జె ఫంక్షన్ హాల్ నందు దిగువ పల్లెకు చెందిన వైయస్సార్సీపి నాయకుడు నారాయణరెడ్డి కుమార్తె వివాహ వేడుకలకు ముఖ్య అతిథులుగా మున్సిపల్ ఇంచార్జ్ మనోహర్ రెడ్డి చైర్మన్ వరప్రసాద్ ఏపీ సివిల్ సప్లై డైరెక్టర్ గంగాధర్ రెడ్డి లు హాజరై మూడుముళ్ల బంధంతో ఒకటి కాబోతున్న జంటకు శుభాకాంక్షలు తెలియజేస్తూ నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో అంకాలమ్మ దేవస్థానం చైర్మన్ బ్యాటరీ ప్రసాద్, మిల్ట్రీ ప్రసాద్, పోస్టల్ బాలయ్య, ఇతర వైకాపా నాయకులు నారా యణరెడ్డి కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



# వెలుగు సంస్థలో ఘనంగా ముందస్తు క్రిస్మస్ వేడుకలు



**మదనపల్లె,మేజర్‌న్యూస్ :** మదనపల్లె మండలం,కోళ్లబైలు పంచాయతీ, అమ్మచెరువు మిట్ట నందు గల వెలుగు సంస్థలో ముందస్తు క్రిస్మస్ వేడుకలు ఘనంగా నిర్వహించుకున్నారు. ఇందులో భాగంగా వెలుగు చిన్నారులు,సిబ్బంది క్రిస్మస్ ట్రీని ఏర్పాటు చేసి అలంకరించి యేసు క్రీస్తు జన్మదినాన్ని ఎంతో భక్తి శ్రద్ధలతో ప్రార్థనలు జరిపారు. వెలుగు ప్రిన్సిపాల్ లీనా కుమారి క్రిస్మస్ వేడుకను ప్రార్థనతో ప్రారంభించి గీతాలాపన చేసి,క్రీస్తు జననం గూర్చి బైబిలు వాక్యపఠనంతో ఈ కార్యక్రమాన్ని ముందుకు కొనసాగించారు. చిన్నారులు భక్తి పాటలు పాడి,నృత్య ప్రదర్శనతో అందరిని మంత్ర ముగ్ధులను చేశారు. వెలుగు సిబ్బంది అనుపమ ఒక పాట పాడగా వెలుగు సిబ్బంది స్వీటీ అసలు క్రిస్మస్ అంటే ఏమిటి,క్రిస్మస్ ను ఎందుకు జరుపుకుంటున్నామని వివరించారు. పిల్లలు,సిబ్బంది ఎంతో భక్తితో క్రిస్మస్ బోధనలు విని ఉత్సాహంగా పాల్గొన్నారు. అలాగే కేక్ కట్ చేసి అందరికి పంచి పెట్టారు. ఈ కార్యక్రమంలో వెలుగు కన్వీనర్ భాగ్యలక్ష్మి,అనుపమ,చిన్నారులు మరియు సిబ్బంది పాల్గొన్నారు

# వచ్చే ఎన్నికల్లో వైకాపాకు పతనం తప్పదు

– జనసేన పార్టీ రాయలసీమ కో-కన్వీనర్ గంగారపు రాందాస్ చౌదరి

**మదనపల్లె,మేజర్ న్యూస్ :** వచ్చే ఎన్నికల్లో అధికార వైకాపాకు పతనం తప్పదని జనసేన పార్టీ రాయలసీమ కో-కన్వీనర్ గంగారపు రాందాస్ చౌదరి పేర్కొన్నారు. శుక్రవారం మండలంలోని చీకలబైలు గ్రామంలో మేడిపల్లిలో జనంకోసం జనసేన – పల్లెబాట కార్యక్రమాన్ని జనసేన,టీడీపీ నాయకులు, కార్యకర్తలు వీరమహిళలతో కలసి నిర్వహించారు. ఈ సందర్భంగా గంగారపు రాందాస్ చౌదరి మాట్లాడుతూ ఈ అరాచక ప్రభుత్వం,చేతగాని ముఖ్యమంత్రి గురించి ప్రజలే ఈ ప్రభుత్వం పని అయిపోయిందని చర్చించుంటున్నారన్నారు. జనసేన అధినేత పవన్ కళ్యాణ్ వైసీపీ విముక్త ఆంధ్రప్రదేశ్ లక్ష్యంగా పనిచేస్తున్నారో,అదే విధంగా వైసీపీ విముక్త మదనపల్లి,వైసీపీ విముక్త రాజంపేట పార్లమెంట్ దిశగా తెలుగుదేశం నాయకుల తో ప్రస్తుత చీకలబలు సర్పంచ్ ప్రభాకర్,మాజీ ఎంపీటీసీ రాజన్న,మాజీ ఎంపీటీసీ శంకరప్ప,వార్డు మెంబెర్ కృష్ణవేణి తెలుగుదేశం,జనసేన కుటుంబ సభ్యులతో కలసి పర్యటించి గ్రామంలోని సమస్యలను అడిగి తెలుసుకొన్నారు. రాబోయే ఎన్నికల్లో జనసేన తెలుగుదేశం జెండా ఎగరావేయడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో రెడ్డెమ్మ,లవన్న,జంగాల గౌతమ్,గండికోట లోకేష్,జయ, చంద్రశేఖర,నాగవేణి,జనార్దన్,రమణయాదవ్,జోలపేట,సర్పంచ్ తమ్ముడు రవీంద్ర, నరసింహులు,జస్వంత్,లక్ష్మన్న,భూపతి చీకలబైలు గ్రామస్థులు పాల్గొన్నారు.



# మిట్స్ కళాశాలలో ఘనంగా జాతీయ గణిత దినోత్సవం



**కురబలకోట,మేజర్‌న్యూస్ :** మదనపల్లి ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్స్ (మిట్స్ కళాశాల) నందు శు క్రవారం జాతీయ గణిత దినోత్సవాన్ని ఘనంగా జరు పుకు న్నారు. ఈ సంద ర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్‌సి. యువరాజ్ మాట్లా డుతూ ఈ రోజు మనం మన దేశంలో అద్భుతమైన మేధావి శ్రీనివాస రామానుజన్ ను గుర్తుచేసుకొనే రోజని అన్నారు. అత్యంత చిన్నవయసులోనే గణిత శాస్త్రంలో తనకున్న పట్టును చాటుకున్న రామానుజన్ గణిత మేధావిగా ప్రసిద్ధి గడించారన్నారు. అనంతరం విభాగాధిపతి డాక్టర్ రమేష్ రెడ్డి మాట్లా డుతూ ఈ ప్రత్యేక దినోత్సవం నాడు విద్యా ర్థులకు గణితం యొక్క ప్రాముఖ్యతను తెలుసుకోవాలన్నారు. వినూత్న ఆలోచన ద్వారా నూతన ఆవిష్కరణలు వస్తాయని, సమాజానికి ఉపయోగపడే నూతన ఆవిష్కరణలకు నాంది అన్నారు. ఇందులో భాగంగా శ్రీనివాస రామానుజన్ చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో అసోసియేట్ డీన్ ఆర్అండ్‌డి డాక్టర్ తులసీరామ్ నాయుడు, అధ్యాపకులు విద్యార్థులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులకు నిర్వహించిన పోటీలలో గెలుపొందిన వారికి ప్రశంసా పత్రలను జ్ఞాపికలను అందజేశారు.

# సీఎం పర్యటన సందర్భంగా షాపులు మూసివేయించడం అన్యాయం

టీడీపీ జిల్లా అధికార ప్రతినిధి మన్నూర్ అక్బర్



**చెన్నూరు మేజర్‌న్యూస్:** కడపలో సీఎం పర్యటనలో భాగంగా సీఎం వేళ్ళు దారి లోని షాపులు ప్రభుత్వం యంత్రాంగం షాపులన్నీటిని మూయించి వేయడం చాలా అన్యాయమని టీడీపీ జిల్లా అధికార ప్రతినిధి మన్నూర్ అక్బర్ అన్నారు. శుక్రవారం ఆయన విలేఖరుల తో మాట్లాడుతూ సీఎం పర్యటన కార ణంగా షాపులు మూసివేస్తే యజమా నులు బాడుగా వారి దగ్గర పని చేసే కూలీలకు ఆరోజుటికి వ్యాపారం దెబ్బతుందని అట్టి వారికి ఒకరోజుకు 2000 లేదా వారి నష్టాన్ని బట్టి న్యాయం చేయాలనీ ప్రభుత్వ అధికారులను డిమాండ్ చేశారు. వైసీపీ ప్రభు త్వంలో నేరుగా ముఖ్యమంత్రిని కలుసుకొని తమ సమస్యలు చెప్పుకునేదానికి ప్రజలకు ఆస్కారం లేకుండా పోయిందని అసహనం వ్యక్తం చేశారు. జిల్లా పర్యటనకు సీఎం జగన్మోహన్ రెడ్డి రాకతో షాపు మసివేసిన ప్రతిషాపుకు 2000 రూపాయలు నష్ట పరిహారం ఇవ్వాలని డిమాండ్ చేశారు.

# సమగ్ర శిక్ష ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాలి

– ఎస్టియు జిల్లా అధ్యక్షుడు రమణారెడ్డి




**పోరుమామిళ్ల మేజర్ న్యూస్ :** పాఠశాలలకు,విద్యాశాఖ అధికారులకు మధ్య వారధిగా ఉండి విద్యారంగ అభివృద్ధికి విశేషకృషి చేస్తున్న సమగ్రశిక్ష ఉద్యోగుల సమస్యలు పరిష్కరిం చాలని ఎస్టీయు జిల్లా అధ్యక్షుడు పి. రమణారెడ్డి డిమాండ్ చేశారు. శుక్రవారం పోరుమామిళ్లలోని ఎస్టీయు భవన్ నందు నిర్వహించిన కార్యకర్తల సమా వేశంలో పాల్గొన్న రమణారెడ్డి మాట్లాడుతూ, న్యాయమైన డిమాండ్ల సాధనకోసం రాష్ట్రవ్యాప్తంగా సమగ్రశిక్షలో పని చేస్తున్న ఉద్యోగుల సమ్మెకు ఎస్టీయు సంపూర్ణమద్దతు ప్రకటిస్తుందని తెలిపారు. చాలీ చాలని వేతనాలతో పనిచేస్తూ,తీవ్ర ఇబ్బందులు పడుతున్న ఎంఐఎస్ కోఆర్డినేటర్లు, కంప్యూటర్ ఆపరే టర్లు, సీఆర్టీలు, ఎస్ఓలు,సిఆర్పీలు,అకౌంటెంట్లు,ఆర్ట్ అండ్ క్రాఫ్ట్ టీచర్లు,ఐఇఆర్టీలు,మెసెంజర్లు ను ప్రభుత్వం ఆదు కోవాల్సిన అవసరం ఎంతైనా ఉంద న్నారు. ఇచ్చిన హామీ మేరకు అర్హులైన వారందరినీ క్రమబద్ధీకరించి, కనీసవేతనం అమలు చేయాల న్నారు.. ఇప్పటికైనా ప్రభుత్వం స్పంది ంచి, సమగ్రశిక్ష ఉద్యోగుల సమస్య లపట్ల సానుకూలంగా స్పందించి,వారితో చర్చలు జరిపి,సమ్మెను విరమింప జేసేలా చర్యలు చేపట్టాల న్నారు. ఈ కార్యక్ర మంలో రాష్ట్రకమిటీకన్వీనం "వాకాచంద్రశేఖర్,జిల్లా కార్యవర్గసభ్యులు కుళ్లాయప్ప, నారాయణరెడ్డి,గురయ్య,పుల్లారెడ్డి,శీనివాసులు, అబ్దు ల్ ఉసేన్, రమణ, సుబ్బా రెడ్డి, మండల నాయకులు పుల్లయ్య,జయరామిరెడ్డి,బాలఓబయ్య, వెంకట సుబ్బ య్య, ప్రదీప్, భాష,బాలచెన్నయ్య పాల్గొన్నారు.

# ప్రభుత్వం అంగన్వాడీల సమస్యలను పట్టించుకోవడం లేదు..




**ప్రొద్దుటూరు ప్రతినిధి మేజర్ న్యూస్ :** అంగన్వాడీల సమ్మె 11వ రోజు సందర్భంగా సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి బి మనోహర్ అంగన్వాడీల సమ స్యలపై మాట్లాడుతూ అంగన్వాడీలను పట్టించుకోని ప్రభుత్వాలు ఎక్కడ బ్రతికి బట్ట కట్టలేదని మీరు అంగన్వాడీలకు ఇవ్వాల్సిన వేతనాలు పీఎఫ్ ఈఎస్ఐ రిటైర్మెంట్ బెనిఫిట్స్ పర్మినెంట్ చేయడము పట్టించుకోకపోతే మూడు నెలల కాలంలో నిన్ను ఇంటికిసాగనంపుతామనిహెచ్చరించారు ప్రొద్దుటూరు నాలుగు దిక్కుల హైవే లన్ని దిగ్బంధం చేశారు అనం తరం సిఐటియు జిల్లా కార్యదర్శి సత్య నారాయణ మాట్లాడుతూ జమ్మలమడుగు ప్రొద్దుటూరు రోడ్డు నందు రాజశేఖర్ రెడ్డి విగ్రహం వద్ద సాల్మన్ నాగలక్ష్మి సువార్త వారి ఆధ్వర్యంలో రాస్తారోకో కొర్రపాడు రోడ్డు టివిఆర్ పెట్రోల్ బంక్ వద్ద సత్యనారాయణ రమణమ్మ రాజి ఆధ్వర్యంలో రాస్తారోకో రిలయన్స్ పెట్రోల్ బంకు వద్ద సిఐటియు నాయకుడు ఓబులేష్ శేఖర్ అంగన్వాడీ యూనియన్ కార్యదర్శి సుబ్బలక్ష్మి సునీత వారి ఆధ్వర్యంలో రాస్తారోకో ఎర్రగుంట్ల వాసవి సర్కిల్లో ఏఐటిసి సుబ్బరాయుడు విజయ సిఐటియు డేవిడ్ సురేష్ అర్బన్ సెంటర్లో ఆధ్వర్యంలో రాస్తారోకో అంగన్వాడీల సమస్యలు పరిష్కరించే వరకు ఆందోళన చేస్తామని హెచ్చరించారు అనం తరము అన్ని ఏరియా నుంచి తాసిల్దార్ కార్యాలయం దగ్గర పిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ నా రెడ్డి తులసి రెడ్డి వచ్చి ఇండియా కూటమి అధికారంలోకి వస్తే అంగన్వాడీలకు18వేలరూపాయలు వేతనాలు చేసా_మని రిటైర్మెంట్ బెనిఫిట్స్ కల్పిస్తామని మీరు పెట్టిన డిమాండ్స్ అన్ని పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు.

# వెటర్నరీ లైవ్ స్టాక్ ఆఫీసర్ పోస్ట్‌కు గెజిటెడ్ స్థాయి కల్పించాలి

## – ఏపీసియంకు వినతి



**కడప సెవెన్ రోడ్స్ మేజర్‌న్యూస్ :** ఆంధ్రప్రదేశ్‌పశువర్ధక శాఖ డిపార్ట్మెంట్లో ప్యారా వేట్స్‌లో 5వ క్యాడర్ అయినటువంటి వెటర్నరీ లైవ్ స్టాక్ ఆఫీసర్‌పోస్ట్‌కుగెజిటెడ్ స్టేటస్ కల్పించాలనినంద్యాలరాజశేఖర్ జిల్లా చైర్మన్ ఆంధ్ర ప్రదేశ్ నాన్ గ్రాడ్యు యేట్ వెటర్నరీయన్స్ ఫెడరేషన్ వైయస్సార్ జిల్లా తరఫున విజ్ఞప్తి చేస్తున్నారు గతంలోఈపోస్టు ను వైయస్ రాజశేఖర్ రెడ్డి ఆంధ్ర ప్రదేశ్ ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు 300 పోస్టులను కొత్తగా ఇవ్వడం జరిగింది. ఆయన తనయుడైన టువంటి వైయస్ జగన్మోహన్ రెడ్డి ప్రస్తుత ముఖ్య మంత్రి ఈ పోస్టుకు గెజిటెడ్ స్టేటస్ ఇవ్వడం వల్ల దాదాపుగా వేల 60 మంది ఉద్యోగులు, విశ్రాంత ఉద్యో గులు, వారికుటు ంబ సభ్యులచిరకాలకోరికను ఈ ప్రభుత్వం నెరవేర్చి వారి మన్ననలు పొంద గలరు కావున గౌరవముఖ్యమంత్రి వైయస్ జగన్మో హన్ రెడ్డి మా చిరకాల కోరకను నెర వేరుస్తారని మనస్ఫూర్తిగా నమ్ముతూ వారికి విన్నపము తెలియ జేస్తు న్నాము.ఏపీ ఎన్జీవిఎఫ్ వైయస్సార్ జిల్లాఆధ్వర్యంలో వెటర్నరీ అసిస్టెంట్ అసోసియేషన్ ఏపీ లైవ్ స్టాక్ అసిస్టెంట్స్ సర్వీస్ అసోసియేషన్ ఏపీ జూనియర్ అండ్ వెటర్నరీ లైవ్ స్టాక్ ఆఫీసర్స్ అసోసియేషన్ జిల్లా కార్యవర్గ సమావేశం 24 12 2023 అనగా ఆదివారం ఉదయం 10 గంటలకు బహులార్ధ పశువైద్యశాల కడప నందు జరుగును కావున జిల్లాలోని కార్యవర్గ సభ్యులు తప్పక హాజరుకావాలని సభ్యులకు తెలియజేయడమైనది విద్యాసాగర్,ఎస్ చాం ద్బాషా, ఎన్ సాహిదా బేగం ,గోపాలకృష్ణ,శ్యామ్ రాజు పాల్గొన్నారు




# ఇచ్చిన మాట తప్పిన రాష్ట్ర ప్రభుత్వం

**పోరుమామిళ్ల మేజర్ న్యూస్** : ప్రతిపక్షంలో ఇచ్చిన హామీని జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక గాలికి వదిలేసారని,11రోజులుగా అంగన్వాడి కార్యకర్తలు సమ్మె చేపట్టారని, ప్రభుత్వం మొద్దు నిద్ర వీడి వారికి న్యాయమైన డిమాండ్ల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని ఎస్.ఎఫ్.ఐ జిల్లా ఉపాధ్యక్షులు వీరపోగు రవి డిమాండ్ చేశారు. పోరుమామిళ్ల మండలంలో జరుగుతున్న అంగన్వాడి సమ్మెలో ఎస్.ఎఫ్.ఐ జిల్లా ఉపాధ్యక్షులు వీర పోగు రవి సంఘీభావం తెలిపారు పోరుమామిళ్ల లోని అంబేద్కర్ సర్కిల్ వద్ద సర్కిల్ వద్ద అంగన్వాడి కార్యకర్తలు నిరసనరాష్ట్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఎమ్మార్వో ఆఫీస్ నుండి అంబేద్కర్ సర్కిల్ వరకు పెద్ద ఎత్తున ర్యాలీగా వచ్చి నినాదాలు చేశారు. అనంతరం రవి మాట్లాడుతూ గత 11 రోజులుగా అంగన్వాడీ కార్యకర్తలు సమ్మె చేస్తున్నప్పటికీ ప్రభుత్వానికి కనీసం చీమ కుట్టినట్లుగా కూడా లేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. జగన్మో హన్ రెడ్డి ఉన్నప్పుడు తల మీద చెయ్యి పెట్టి నేను విన్నాను నేను ఉన్నాను మీ జగనన్న వస్తేమీసమస్యలన్నీపరిష్కారం చేస్తాను అని నమ్మబలికి అధికారంలోకి వచ్చి నాలుగున్నర సంవత్సరం పూర్తయిన కనీసం ఇప్పుడున్న ధర కనుగుణంగా అంగన్వాడి కేంద్రాల అద్దెలు,గ్యాస్ ఫోక్ సామాను సంబంధించిన వాటి కూడా ఒక్క రూపాయి పెంచిన దాఖలులేవన్నారు. అంగన్వాడి ఆయాలుగా టీచర్లుగా 40ఏళ్లు పని చేశాక గ్రాడ్యుటిని ఇవ్వా ల్సిన బాధ్యత ప్రభుత్వానికి లేదా అని ప్రశ్నించారు. మాకు గౌరవ వేతనం కాదు కనీస వేతనం ఇవ్వాలన్నారు.సీఎం జగన్మోహన్ రెడ్డి స్పందించి 26 వేల రూపాయలు జీతాలు పెంచాలన్నారు. సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు ప్రకారం గ్రాడ్యుటిని అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్ర మంలో సిఐటియు జిల్లా కార్యదర్శి శ్రీనివాసులు, సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు విజయమ్మ, వ్యవసాయ కార్మిక సంఘం మండల అధ్యక్షులు వీరయ్య, అంగన్వాడి కార్యకర్తలు ఎస్.ఎఫ్.ఐ నాయకులు తదితరులు పాల్గొన్నారు

# ఆడుదాం ఆంధ్ర" కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి

## జాయింట్ కలెక్టర్ ఫర్మన్ అహ్మద్ ఖాన్

**రాజంపేట, ప్రతినిధి మేజర్‌న్యూస్ :** రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధతో నిర్వహిస్తున్న "ఆడుదాం ఆంధ్ర" క్రీడోత్సవాలను రాజంపేట మండల వ్యాప్తంగా విజయవంతం చేయాలని జాయింట్ కలెక్టర్ ఫర్మన్ అహ్మద్ ఖాన్ అధికారులను ఆదేశించారు.శుక్రవారం రాజంపేట ఎంపీడీవో కార్యాలయ హాలులో.. ఈనెల 26 నుంచి జిల్లా వ్యాప్తంగా చేపట్టిన "ఆడుదాం ఆంధ్ర" క్రీడోత్సవాల నిర్వహణపై రాజంపేట మండల పంచాయతీ కార్యదర్శులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జేసి మాట్లాడుతూ.. 15 ఏళ్లు పైబడిన అన్ని వయసుల వారిని క్రీడలలో భాగస్వామ్యం చేయడం ద్వారా శారీరక, మానసిక దృఢత్వం, ఆనందాన్ని సొంతం చేసుకోవడం, క్రీడా సంస్కృతిని విస్తృతం చేసే దిశగా ప్రభుత్వం క్రీడలను నిర్వహిస్తోంది. అందుకోసం గ్రామీణ స్థాయి నుండి.. రాష్ట్ర స్థాయి వరకు వివిధ దశల్లో క్రీడా పోటీలను నిర్వహిస్తోందన్నారు. అందులో భాగంగా పురుషులు, మహిళల కోసం క్రికెట్, కబడ్డీ, ఖోఖో, వాలీబాల్, బ్యాడ్మింటన్ 5 విభాగాల్లో వేర్వేరుగా గ్రామ సచివాలయ, మండల, నియోజకవర్గ, జిల్లా, రాష్ట్ర స్థాయిల్లో క్రీడా పోటీలు నిర్వహించడం జరుగుతోంద న్నారు. ఈ సందర్భంగా సచివాలయం వారీగా ఆయా క్రీడాంశాలలో నమోదు అయిన రిజిస్ట్రేషన్ సంఖ్య, క్రికెట్, కబడ్డీ, ఖోఖో, వాలీబాల్, బ్యాడ్మింటన్ లలో ఒక్కొక్క దానిలో ఏర్పాటు చేసిన టీముల సంఖ్య తదితరాలను ఆన్లైన్లో జేసి పరిశీలించారు. ఈ సందర్భంగా ప్రతి సచివాలయం పరిధిలో ఐదు క్రీడాంశాలలో రెండు టీములను తప్పనిసరిగా ఏర్పాటుచేయాలని,మైదానాలను సిద్ధం చేసుకోవాలని సూచించారు. క్రీడలలో మహిళలు ఎక్కువ సంఖ్యలో పాల్గొనేలా కృషి చేయాలన్నారు. అనంతరం వివిధ అంశాలలో పంచాయితీ కార్యదర్శులకు ఎంపీడీఓకు తగు సూచనలు జారీ చేశారు. ఆడుదాం – ఆంధ్రా క్రీడల పోటీలను ఎలాంటి చిన్న పొరపాట్లు జరగకుండా స్థానిక సర్పంచులు, ప్రజా ప్రతినిధులతో అధికారులు సమన్వయం చేసుకొని సమిష్టిగా విజయవంతం చేయాలని జేసి పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీవో ఫణి రాజకుమారి, తాసిల్దార్ సుబ్రమణ్యం రెడ్డి, మున్సిపల్ కమిషనర్ జనార్దన్ రెడ్డి, సచివాలయ పంచాయతీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

# వివాహ వేడుకలో ఎమ్మెల్సీ ఆర్. రమేష్ యాదవ్



**ప్రొద్దుటూరు, మేజర్‌న్యూస్ :** జిల్లా కేంద్రమైన కడప నగరం, రాజంపేట రోడ్డులోని మేడా కన్వెన్షన్ సెంటర్ నందు శుక్రవారం కడప, మాసినిమా సర్కిల్ వాస్తవ్యులు టీటీడీ బోర్డు మెంబర్ రాచుపల్లి వెంకట సుబ్బారెడ్డి (మాసీమ బాబు) కుమారుని వివాహ వేడుకలో పాల్గొన్న ఎమ్మెల్సీఆర్.రమేష్‌యాదవ్‌వధూవరులను ఆశీర్వదించారు.ఈ వేడుకలో దుగ్గిరెడ్డి రఘునాథరెడ్డి, ఇతర వైఎస్ఆర్సిపి నాయకులు పాల్గొన్నారు.

# మానవత ఆధ్వర్యంలో మధుమేహ ఆరోగ్య శిబిరం

## – మానవత ఛైర్మన్ బి.చక్రపాణి రెడ్డి

**వేంపల్లె మేజర్ న్యూస్:** మానవత స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో ఉచిత మధుమేహ ఆరోగ్య శిబిరాన్ని ఏర్పాటు చేసినట్లు ఛైర్మన్ బి.చక్రపాణి రెడ్డి తెలిపారు. ఈనెల 24, ఆదివారం స్థానిక శ్రీచైతన్య ఉన్నత పాఠశాల ఆవరణంలో ఉదయం 7.00 నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు ఉచిత వైద్యసేవలు అందిస్తున్నట్లు వెల్లడించారు. ప్రముఖ డాక్టర్ మోహన్ డయాబిటీస్ స్పెషలిస్ట్ సెంటర్ ద్వారా వివిధ రకాల మధుమేహ వ్యాధికి సంబంధించిన వైద్య పరీక్షలు ఉచితంగా చేయనున్నారని వివరించారు. మండల,పట్టణ ప్రజలు, చూట్టు ఉన్న గ్రామాల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

# ఈనెల 24న ఉచిత మెగా వైద్య శిబిరం

## – మండల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి

## – మాజీ జడ్పీటీసీ డాక్టర్ ఎస్ఎఫ్ బాషా



**వేంపల్లె మేజర్ న్యూస్:** ఈనెల 24వ తేదీన డా.బాషా హాస్పిటల్ ఆధ్వర్యంలో ఉచిత మెగా వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేసినట్లు మాజీ జడ్పీటీసీ డాక్టర్ ఎస్ఎఫ్ బాషా అన్నారు. శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ గ్యాస్ట్రిక్, జీర్ణాశయ సమస్యలు, లీవర్, కిడ్నీ, ప్రొస్టేట్, లైంగిక సంబధిత వ్యాధులు, చర్మ వ్యాధులకు ఆయా విభాగాల్లో నిష్ణాతులైన సూపర్ స్పెషాలిష్ట్ డాక్టర్లచే ఉచితంగా వైద్య పరీక్షలు నిర్వహించనున్నట్లు వివరించారు. అవసరమైన వారు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. స్థానిక బాషా హాస్పిటల్ నందు ఆదివారం ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు ఉచితంగా వైద్య సేవలు అందిస్తున్నట్లు తెలిపారు.

# సలార్ చిత్రం కోసం చందన్ థియేటర్‌లో ఎమ్మెల్యే కొరముట్ల

**రైల్వేకోడూరు మేజర్ న్యూస్ :** ప్రపంచ వ్యాప్తంగా ఫ్యాన్ ఇండియా యంగ్ రెబల్ స్టార్ ప్రభాస్ నటించిన సలార్ చిత్రం విడుదల సందర్భంగా శుక్రవారం పట్టణంలోని చందన్ థియేటర్ లో అభిమానులతో కలిసి సినిమా వీక్షించిన అనంతరం అన్నదాన కార్యక్రమంలో స్వయంగా పాల్గొని అభిమానులకు కార్యకర్తలకు నాయకులకు ప్రభుత్వ విప్ శాసనసభ్యులు కొరముట్ల శ్రీనివాసులు భోజనాలను వడ్డించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ సలహా మండలి చైర్మన్ పంజం సుకుమార్ రెడ్డి,స్టేట్ ఎగ్జిక్యూటివ్ మెంబర్ హేమనవర్మ, రాష్ట్ర ప్రచార కార్యదర్శి దుర్గా నాగేంద్ర, మార్కెట్ యార్డ్ చైర్మన్ సుబ్బరామరాజు, కొండూరు సుదర్శన్ రాజు, కంప రాజు నాగేంద్ర రాజు, అంజిరెడ్డి, వైసీపీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# అంగన్వాడి హక్కులపై పోలీసుల నిర్బంధం సరికాదు

### జగన్ ఇచ్చిన హామీలను అమలు చేయమంటే అంగన్వాడీలపై పోలీసుల దౌర్జన్యం ఏమిటి



**కడప బ్యూరో మేజర్ న్యూస్ :** 11 రోజులుగా శాంతియుతంగా సమ్మె చేస్తున్న అంగన్వాడీలతో చర్చలు జర పని రాష్ట్ర ప్రభుత్వం అంగన్వాడీల ఉద్యమానికి భయపడి సొంత జిల్లాకు జగన్ ధైర్యంగా రాలేక కడపలో పోలీసుల బందోబస్తు 26 వేలు ఇచ్చేవరకు సమ్మె విరమించే ప్రసక్తే లేదు, రాస్తారోకోకు వెళ్తున్న అంగన్వాడీలను అడ్డుకున్న పోలీసులు, రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికలకు ముందు అంగన్వాడి వర్కర్లకు వేతనాలు పెంచుతా మని ప్రతిపక్షంలో ఉన్నప్పుడు జగన్మోహన్ రెడ్డి హామీ ఇచ్చి నాలుగున్నర సంవత్సరం పూర్తయిన కనీసం అంగన్వాడీలతో చర్చలు జరిపి పరిష్కారం చూపకపోవడం రాష్ట్ర ప్రభుత్వం దుర్మార్గానికి పరాకాష్టగా మారిందని ఏపీ అంగన్వాడీ వర్కర్స్ హెల్పర్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి బి లక్ష్మీదేవి డివైఎఫ్ఐ నగర కార్యదర్శి డి. ఎం. ఓబులేసు ఆవేదన వ్యక్తం చేశారు, రూరల్ ప్రాజెక్ట్ కేంద్రం నుండి రాస్తారోకోకు వెళ్తున్న అంగన్వాడీలను అడ్డుకున్న పోలీసులు, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలో లక్ష మందికి పైగా అంగన్వాడీ టీచర్లు, ఆయాలు ఈనెల 12వ తేదీ నుండి నిరవధిక సమ్మె చేస్తున్నారు. తెలంగాణ రాష్ట్రం కంటే వెయ్యి రూపాయలు అదనంగా వేతనం పెంచుతామని గతంలో జగన్మోహన్ రెడ్డి గారు ఇచ్చిన హామీని అమలు చేయాలని, సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం గ్రాట్యుటీ చెల్లించాలని, మినీ సెంటర్లను మెయిన్ సెంటర్ గా మార్చాలనేవి ప్రధాన డిమాండ్లు. వీటితోపాటు కేంద్రంతో ముడిపడిన కనీస వేతనం 26 వేల రూపాయలు, అందరికీ పెన్షన్, తమను ప్రభుత్వ ఉద్యోగాలుగా గుర్తించాలనే డిమాండ్లు ఉన్నాయి. రాష్ట్ర ప్రభుత్వం వారి డిమాండ్లను చర్చల ద్వారా, సామరస్యంగా పరిష్కరించ వలసింది పోయి, చర్చలకు అని పిలిచి ప్రభుత్వం వారిని బెదిరించడానికి పూనుకుంది. దీనితో సరిపెట్టకుండా అంగన్వాడీ సెంటర్ల తాళాలు బద్దలు కొట్టించి, బయటి వారితో అక్కడ పనులు చేయించడానికి పూనుకుంది. తమ సమస్యలు పరిష్కారం చేయక పోవడం, బెదిరించడం, తాళాలు బద్దలు కొట్టించడం లాంటి చర్యలతో అంగన్వాడీల లోను, సాధారణ ప్రజల్లోనూ, లబ్ధిదారుల్లోనూ తీవ్ర వ్యతిరేకత వ్యక్తమవుతోంది. అనేక చోట్ల లబ్ధిదారులే స్వచ్ఛందంగా వచ్చి బలవంతంగా తాళాలు బద్దలు కొట్టడాన్ని అడ్డుకుంటున్నారు. అంగన్వాడీలు కోరుతున్నవేమీ గొంతెమ్మ కోర్కెలు కాదు. రాష్ట్ర రాజధానినో, ఎవరి ఆస్తులనో, ఇంకా ఏదైనా రాసిచ్చేమని వారు కోరడం లేదు.కేంద్ర స్త్రీ, శిశు సంక్షేమ శాఖ మంత్రి శ్రీమతి స్మృతి ఇరానీ ఈ సంవత్సరం మార్చి 23న పార్ల మెంటులో ఒక ప్రశ్నకు సమాధానంగా అంగన్వాడీల జీతభత్యాలకు సంబంధించిన కొన్ని వివరాలను వెల్లడించారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు 60: 40 నిష్పత్తిలో అంగన్వాడీలకు జీతాలు చెల్లిస్తాయని తెలిపారు. అందులో భాగంగా అంగన్వాడీ టీచర్లకు తెలంగాణ రాష్ట్రంలో 9,150, ఆయాలకు 5,550 రూపాయలు ఇస్తుండగా, ఆంధ్ర రాష్ట్రంలో ఇవి వరుసగా 7,000, 4,750 రూపాయలుగా ఉన్నాయి. ఇప్పటికే తెలంగాణ రాష్ట్రం కంటే మన రాష్ట్రంలో అంగన్వాడీ టీచర్ కు 2,150, ఆయాకు 800 రూపాయలు తక్కువ వేతనం రాష్ట్ర ప్రభుత్వం చెల్లిస్తోంది. జగన్ ఇచ్చినటువంటి హామీ మేరకు అదనంగా వెయ్యి రూపాయలు కలపడం అంటే టీచర్ కు 3,150 రూపాయలు, ఆయాకు 1,800 రూపాయలు అదనంగా ఈ ప్రభుత్వం ఇప్పటికే పెంచి ఉండాలి. పెరిగిన ధరలకనుగుణంగా కరువు భత్యం కింద మరో 3,630 రూపాయలు పెంచాలి. గత నాలుగున్నర సంవత్సరాలుగా అంగన్వాడీలు రాష్ట్ర ప్రభుత్వానికి ఎన్నిసార్లు మొరపెట్టుకున్నా ప్రభుత్వం వారి వేతనాలను మాత్రం పెంచలేదు. సుప్రీంకోర్టు 2022 ఏప్రిల్ 21న అంగన్వాడీ లందరికీ గ్రాట్యుటీ చట్టం 1972 ప్రకారం గ్రాట్యుటీ చెల్లించేలా మూడు నెలలలోగా చర్యలు తీసుకోవాలని తీర్పునిచ్చింది. సమ్మె చేస్తున్న కార్మికులను బెదిరించడం, వారి పనిని బయటి వారితో చేయించడం, సమ్మెను విచ్ఛిన్నం చేయడానికి ప్రయత్నించడం వంటివి పారిశ్రామిక వివాదాల చట్టం ప్రకారం నేరం. ఇటువంటి నేరాలకే నేడు రాష్ట్ర ప్రభుత్వం పూనుకుంటోంది. ఇవన్నీ చూస్తుంటే అంగన్వాడీలు కోరుతున్నవి వారి ప్రత్యేకమైన డిమాండ్లు ఏమీ కాదు. గతంలో జగన్ ఇచ్చిన హామీ అమలు చేయాలని, సుప్రీంకోర్టు తీర్పు అమలు చేయాలని మాత్రమే వారు కోరుతున్నారు. వీ టిని పరిష్కారం చేసే బాధ్యత ప్రభుత్వంపై ఉంది. కానీ దురదృష్ట కరంగా జగన్ ప్రభుత్వం ఆ పని చేయకుండా సమ్మె విచ్ఛిన్నానికి పూనుకోవడం ఏ రకంగానూ వాంఛనీయం కాదు. మహిళా సాధికారత అనేది కేవలం కొంతమందికి మంత్రి పదవులు ఇస్తేనే రాదు. మొత్తం మహిళలే పని చేస్తున్న అంగన్వాడీ రంగంలో ఇటువంటి చర్యలకు పాల్పడుతూ, మరోపక్కసాధికారతఅంటూ ప్రవచనాలు పలకడం దెయ్యాలువేదాలువల్లించినట్లే ఉంటుంది. ప్రజలకు కొన్ని పథకాలు ద్వారా లబ్ది చేకూరిస్తే సంతృప్తి పడిపోతారుఅనే భావం మన ప్రభుత్వంలో ఉన్నట్లు కనబడుతోంది. అంగన్వాడి నాయకులు నాగలక్ష్మి సంటెమ్మ స్వర్ణలత తదితరులు పాల్గొన్నారు..



## వికచిత భారత్ సంకల్ప యాత్ర కార్యక్రమం



**పులివెందుల రూరల్ మేజర్ న్యూస్ :** వికచిత భారత్ సంకల్ప యాత్ర కార్యక్రమంలో దేశవ్యాప్తంగా జరుగుతున్నటువంటి కార్యక్రమంలో కడప జిల్లా పులివెందుల మండలం ఎర్రబల్లి ఒకటవ పంచాయతీ నలపరెడ్డిపల్లి గ్రామంలో ఈ కొత్తపల్లి గ్రామంలో మన భారత ప్రధాని మంత్రి శ్రీ నరేంద్ర మోడీ ప్రవేశపెట్టిన పథకాలను ప్రతి ఒక్క గ్రామానికి ప్రజలకు తెలియాలని బిజెపి జిల్లా అధ్యక్షులు శ్రీ వంగల శశిభూషణ రెడ్డి మాట్లాడడం జరిగినది వికసిత భారత్ సంకల్ప యాత్ర ఈ కార్యక్రమంలో అధికారులు. మేడం . సర్పంచ్మానికబిజెపి ఎస్సీ మోర్చా జిల్లా అధ్యక్షులు కోడి మూర్తి శ్రీరాములు రాష్ట్ర సాంస్కృతి విభాగ కన్వీనర్ భాను ప్రకాష్ గారు కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షులుతేరామహేశ్వర్రెడ్డి బిజెపి ఎస్సీ మోర్చా స్టేట్ ఎగ్జిక్యూటివ్ నెంబర్ వై నవీన్ ప్రజా ప్రతినిధులు నల్లపురెడ్డి పల్లె గ్రామంలో ఏర్పాటు చేసిన మన గ్రామాలకు వస్తున్న సందర్భంగా గ్రామ ప్రజలందరూ వీటిని స్వదినియోగం చేసుకోని. అధికారుల సంక్షేమంలో మీకు పరిష్కరించే దిశగా మన భారత ప్రధాని శ్రీ నరేంద్ర మోడీ ఇస్తున్నటువంటి పథకాలను అధికారులను అడుగుతూవారి విని వెంటనే స్పందించడం జరుగుతున్నది కనుక గ్రామంలో ఉన్నటువంటి ప్రజలందరూ వీటిని సద్వినియోగం చేసుకోవాలని అన్నారు.



## నేలటూరులో తారు రోడ్డు పూర్తి

**- ఒక కోటి 95 లక్షలు డిఎంఎఫ్ నిధులు**



**దువ్వూరు, మేజర్ న్యూస్ :** మండలం పరిధిలోనినేలటూరు గ్రామంలో డిఎంఎఫ్ నిధులతో గ్రామంలో తారు రోడ్డు కాజ్ వేలు వేసినట్లు వైకాపా నాయకులు బొంతపల్లె వెంకట సుబ్బారెడ్డి తెలిపారు. రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి నేలటూరు గ్రామానికి వచ్చినప్పుడు గ్రామస్తులు కుందు నదికి భారీగా నీరు వచ్చినప్పుడు గ్రామం జలదిబ్బందమవుతుందని తెలిపారు. వెంటనే ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డి వెంటనే స్పందించి, గ్రామానికి రెండు కోట్లు నిధులు విడుదల చేశారు. ఆ నిధులతోనేలటూరు గ్రామంలో తారురోడ్డు, కాజ్వేలు వేసినట్లు వెంకట సుబ్బారెడ్డి తెలిపారు. గ్రామస్తులు ముఖ్యమంత్రి జగన్ రెడ్డికి ధన్యవాదాలు తెలుపుతున్నారు.

## సెమీ క్రిస్మస్ వేడుకల్లో పేదలకు చీరలు పంపిణీ

**మాల మహానాడు రాయలసీమ అధ్యక్షుడు ఇల్లూరి సురేష్.**

**కడప మేజర్న్యూస్ :** మాలమహానాడు ఆధ్వర్యంలో శుక్రవారంవైభవంగా సెమీ క్రిస్మస్ వేడుకలు ఘనంగా జరిగాయి. కడప దండుహరిజనవాడ సమీపంలోని కల్యాణమండపంలో మాలమహానాడు రాయలసీమ అధ్యక్షుడు ఇల్లూరిసురేష్ ఆధ్వర్యంలో సెమీ క్రిస్మస్ వేడుకలు జరగగా వృద్ధులు, మహిళలకు చీరలుపంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇమ్మాన్యుయేలు రూపంలో ఏసుక్రీస్తు మనకు తోడుగా ఉన్నారని ఆయన ఆశీస్సులతో అందరం చక్కగా జీవిస్తున్నామన్నారు. పేదలకు ఇతోధికంగా సాయం చేయడం క్రీస్తు వ్యాఖ్యన్నారు.అంతకుముందు పాస్టర్ సుధీర్ దైవ సందేశాన్ని అందించారు.ఈ కార్యక్రమంలో పాస్టర్ జాన్, మాల మహానాడు జిల్లా కార్యదర్శి సంజీవయ్య, ఉపాధ్యక్షుడు మణి లీగల్ సెల్ సలహాదారు ఓబులేసు, నాయకులు కుమార్,మస్తాన్, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.



# డ్రైవర్లకు పలు సూచనలను ఇచ్చిన ఆర్టీసీ డిఎం

**జమ్మలమడుగు మేజర్న్యూస్ :** జమ్మలమడుగు డిపో మేనేజర్ పీవీ ప్రవీణ్ గ్యారేజ్ నందు పనిచేయుచున్న సిబ్బందితో మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకు న్నారు. ఈ సందర్భంగా డిపో మేనేజర్ ప్రవీణ్ మాట్లాడుతూ ఎటువంటి పరిస్థితుల్లో నైనా బస్సులను మెరుగైన కండిషన్లో డ్రైవర్ సోదరులకు ఇవ్వాలన్నారు.అలాగే బస్సులకు సంబంధించిన ఏవైనా పరికరాలు అవసరమైతే తనను సంప్రదించాల్సిందిగా కోరారు. ఈరోజు జమ్మలమడుగు డిపో మేనేజర్ పీవీ ప్రవీణ్ గ్యారేజ్ నందు పనిచేయుచున్న సిబ్బందితో మాట్లాడి వెహికల్ బ్యాక్ హిస్టరీ రిజిస్టర్ లోని అర్ జి లు, బ్రేక్ సమస్యలు,టైరాడ్, పుల్ పుష్ రాడ్ ప్లే, ఎయిర్ లీకేజీ (వ్యాక్యూమ్ డౌన్) ఎయిర్ నాట్ బిల్డ్ అప్. బ్రేక్ వీక్,పుల్లింగ్/ క్యాచీంగ్.డ్యామేజ్ అయిన వెవల్డర్ రబ్బర్ లు , అరిగి పోయిన స్ప్రింగ్ బ్రాకెట్ లు, విరిగిన స్ప్రింగ్ బ్లేడ్ వెంటనే మార్చవలెను అన్నారు. లోపాలను తప్పని సరిగా అటెండ్ చేయవలెనని తెలిపారు.



ఆర్టీసీ సిబ్బందికి సూచనలు ఇస్తున్న డిఎం

# అంగన్వాడీల పోరు ఆగదు



**పోరుమామిళ్ల మేజర్న్యూస్ :** అంగన్వాడీ ఉద్యోగుల ఆందోళనలు పరిష్కరించక పోతే రాబోయే రోజు ల్లో సమ్మెను ఉధృతం చేస్తామని ఏఐటీయూసీ జిల్లాకార్యదర్శిపిడుగు మస్తాన్,సీపీఐ మండల కార్యదర్శి రవికుమార్,సిపిఎం నాయకులు శ్రీనివాసులు,వీరయ్య లు ఆగ్రహం వ్యక్తం చేశారు. కడపజిల్లా పోరుమామిళ్ళ తహశీల్దార్ కార్యాలయం ఎదుట వేతనాలు పెంచాలని, పదోన్నతులు కల్పించాలని అంగన్వాడీ ఉద్యోగులు గత 11రోజులుగావివిధ రకాలైన నిరసనలు, ఆందోళనలు,ఉద్యమాలు చేస్తున్నప్పటికీ ప్రభుత్వం నుండి స్పందించక పోవడంతో పట్టు వీడలేదు. వీరికి ఏఐటీయూసీ మద్దతు ప్రకటించింది. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ అంగన్వాడీ ఉద్యోగులు చేస్తున్న సమ్మె న్యాయమైన దన్నారు. అంగన్వాడి కార్మికులకు న్యాయమైన వేతనాలు అందే వరకు సమ్మెకొనసాగుతుందనిముఖ్యమంత్రి ఇచ్చిన హామీని అమలు చేయా లని కార్మికులు కోరుతున్నారన్నారు. తక్షణమే కనీస వేతనం అమలుచేసి సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు గ్రాట్యూటీ చెల్లించాలని ఎన్ని నిర్బందాలు చర్చలుచేయకుండాబెదిరింపులకు పాల్పడితే కార్మికులుఉద్యమాన్నిఉధృతం చేస్తామన్నారు. రాష్ట్రంలో ఉన్నలక్షమందిఅంగన్వాడీకార్మికులు తమ న్యాయమైన వేతనాల పెంపు పై నాలుగున్నర సంవత్సరాలుగా శాంతియుతంగా ఆందోళన చేస్తూ ప్రభుత్వానికి తెలియజేస్తున్నారని, అధికారులను మంత్రులను కలిసి విన్నవిస్తున్నారని అయినా కూడా ప్రభుత్వంలో చలనం లేదన్నారు.. న్యాయమైన వేతనాలు పెంచాలనిఅడిగితేసచివా లయం ఐకెపిసిబ్బందితోవారినివిడదీ యడం తగదన్నారు. సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు గ్రాట్యూటీ ని అమలుచేయాలనివారుడిమాండ్ చేశారు. సమస్యలుపరిష్కరించి సమ్మె విరమించాలణే ప్రయత్నం చేయకుండా గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న అధికారుల మధ్య విభేదాలు సృష్టించే పద్ధతి మానుకోవాలన్నారు.ఏమైనా సమస్యలు పరిష్కరించేంతవరకు ఎన్ని బెదిరింపులకు పాల్పడిన దౌర్జన్యం చేసిన సమ్మె కొనసాగుతుందని వారు అన్నారు.

# జిల్లా కేంద్రంలో ఘనంగా హై-టి సపోజ్ క్రిస్మస్ వేడుకలు

## - హాజరైన జాయింట్ కలెక్టర్ ఫర్మాన్ అహ్మద్ ఖాన్



**మదనపల్లె,మేజర్‌న్యూస్ :** అన్నమయ్య జిల్లా మైనారిటీ శాఖ ఆధ్వర్యంలో రాయచోటి జిల్లా కలెక్టర్ స్పందన హాలు నందు శుక్రవారం ఘనంగా హై - టి సపోజ్ క్రిస్మస్ వేడుకలు నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జిల్లా జాయింట్ కలెక్టర్ ఫర్మన్ అహ్మద్ ఖాన్ హాజరయ్యారు.ఈ సందర్బంగా అయన మాట్లాడుతూ క్రీస్తు ప్రేమ సహనం,ఆయన బోధనలను అనుసరించి ప్రజలు శాంతి మార్గంలో నడవాలని జాయింట్ కలెక్టర్ పేర్కొంటూ క్రైస్తవులకు క్రిస్మస్ పండుగ శుభాకాంక్షలు తెలిపారు.జిల్లా క్రిస్టియన్ మైనారిటీ అనుబంధ విభాగాల చైర్మన్ పాస్టర్ జాన్ బాబు మాట్లాడుతూ జిల్లాలో ఉన్న క్రైస్తవులకు పాస్టర్లకు ముందస్తు శుభాకాంక్షలు తెలపారు. జిల్లాలో 106 చర్చి పాస్టర్లకు గౌరవ వేతనంవారిఖాతాల్లోజమ చేసినట్లు స్పష్టం చేశారు. రాజంపేట పార్లమెంటు సభ్యులు పెద్దిరెడ్డి మిథున్ రెడ్డి,ఆరు నియోజకవర్గాల శాసనసభ్యుల సహకారంతో జిల్లాలో పలు కార్యక్రమాలు మరియు నియోజక వర్గాలలో క్రైస్తవులకు సమాధుల తోటకు స్థలం కేటాయించినట్లు ఆయన వివరించారు. అలాగే క్రిస్టియన్ కమ్యూనిటీ భవన నిర్మాణాలకు ప్రతి పాదనలు పంపుతున్నామని తెలిపారు.జిల్లాలో ఉన్న క్రైస్తవులకు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియజేస్తూ క్రిస్మస్ కేకును కట్ చేశారు.జిల్లా జాయింట్ కలెక్టర్ ఫర్మన్ అహ్మద్ ఖాన్ ను మైనారిటీ శాఖ అధికారి షేక్ ఇమ్రాన్, చర్చి పాస్టర్లను ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో పాస్టర్ నిరంజన్,పాస్టర్ చిట్టిబాబు ,పాస్టర్ అంజలి బాబు,రాష్ట్ర జాయింట్ సెక్రెటరీ వైఎస్ఆర్ పార్టీ అనుబంధ విభాగాల పి.వెంకటేశ్వరులు,జిల్లా ప్రధాన కార్యదర్శి మోజస్,పాస్టర్ అబ్రహం,పాస్టర్ దేవిడ్ రాజు పలువురు క్రైస్తవులు పాల్గొన్నారు.

# యువగళం - నవశకం సభ టిడిపి ప్రభంజనానికి నాంది

## - నియోజకవర్గం టిడిపి ఇంఛార్జ్ దొమ్మలపాటి రమేష్



**మదనపల్లె,మేజర్ న్యూస్ :** యువగళం - నవశకం సభ టిడిపి ప్రభంజనానికి నాంది అని మదనపల్లె నియోజకవర్గం టిడిపి ఇంఛార్జ్,మాజీ ఎమ్మెల్యే దొమ్మలపాటి రమేష్ పేర్కొన్నారు.శుక్రవారం పట్టణంలోని అన్నమయ్య సర్కిల్ నందు టిడిపి నాయకులతో కలిసి దొమ్మలపాటి రమేష్ విలేకరుల సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 20వ తేది జరిగిన యువగళం - నవశకం ముగింపు సభకు 5 లక్షలకుపైగా జనసందోహం హాజరయ్యారన్నారు. మునుపెన్నడూ లేనివిధంగా గొప్ప విజయవంతమయిందని,ఇది కేవలం యువగళం పాదయాత్ర ముగింపు కాదని,నూతన నవశకానికి నాందిగా అభివర్ణిం చారు.సీఎం జగన్ మోహన్ రెడ్డి తాడేపల్లి రాజభవనం తలుపులు బద్దలుకొట్టే వరకు సాగే యుద్ధం ఇది అన్నారు.వచ్చే శాసనసభ ఎన్నికల్లో టిడిపి - జనసేన కూటమి అధిక స్థానంలో విజయం సాధించి సరికొత్త చరిత్ర సృష్టించడం ఖాయమని ఆయన ధీమా వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో మదనపల్లి నియోజకవర్గ యువ నాయకులు దొమ్మలపాటి యశశ్వి రాజ్,తెలుగుదేశం పార్టీ నాయకులు చల్లా శ్రీనివాసులు, నరసింహులు, మునిరాజ, కృష్ణమూర్తి, విద్యాసాగర్,బాబు పాల్గొన్నారు.

# వృధున్ని అనాధ ఆశ్రమంలో చేరవేత



**వేంపల్లె మేజర్ న్యూస్:** ఓ అనాధ వృద్ధున్ని మానవత సభ్యులు శుక్రవారం సాయంత్రం వృద్ధాశ్రమంలో చేరవేర్చారు. వివరాల్లోకి వెళితే స్థానిక వైఎస్ఆర్ మెమోరియల్ పార్కు పక్కన పుల్లయ్య(66) అనే వృద్ధుడు నిస్సహాయ స్థితిలో పడి ఉండడం చూసి చలించిన మానవత సభ్యుడు డాక్టర్ అరుణ్ రాజు ఛైర్మెన్ బి.చక్రపాణిరెడ్డి, సహాయ ఛైర్మన్ కావలి క్రిష్ణతేజ, అధ్యక్షుడు చల్లా బాలాజీ దృష్టికి తీసుకొచ్చారు. దీంతో స్పందించిన సభ్యులందరూ చల్లా బాలాజీ సొంత వాహనం ద్వారా రాజీవ్ నగర్ కాలనీలోని మధర్ థెరిస్సా అనాధ వృద్దాశ్రమంలో నిర్వాహకుడు వెంకట సుబ్బయ్య ఆధ్వర్యంలో చేర్పించారు. ఈ కార్యక్రమంలో మానవత సభ్యులు సమీర్, మదార్, కోశాధికారి శ్రావణ్, మానవతవాదులు రామ, మళ్లీ తదితరులు పాల్గొన్నారు.

# అంగన్వాడీలకు జీతాలు పెంచాలని ర్యాలీలు

రైల్వే కోడూరు మేజర్ న్యూస్: రైల్వే కోడూరు పట్టణంలో ఐదు మండలాలకు సంబంధించిన ర్యాలీగా అంగన్వాడీలు వేతనాలు పెంచాలని, గ్రాడ్యుటీ అందించిన సిఐటియు ఆధ్వర్యంలో భారీ ర్యాలీ నిర్వహించారు. శుక్రవారం రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు రైల్వే కోడూరులోని గాంధీ విగ్రహం వద్ద రాస్తారోకో నిర్వహించారు. ముఖ్యమంత్రి ఇచ్చిన హామీ అమలు, కనీస వేతన 26 వేలు అందించడం, పేస్ యాప్ రద్దు చేయడం, నాణ్యమైన సరుకులు సరఫరా చేయడం, అంగన్‌వాడి సెంటర్ల లో తాళాలు పగలగొట్టిన వారిపై చర్యలుతీసుకోవాలనిడిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఐదు మండలాలకు సంబంధించిన అంగన్వాడీ టీచర్లు , సిఐటియు సిబ్బంది పాల్గొన్నారు.




# జిల్లాలో సూక్ష్మ నీటిపారుదల పై సమీక్ష నిర్వహించిన రాష్ట్ర స్థాయి అధికారి హరినాథ్ రెడ్డి



**అన్నమయ్య బ్యూరో,మేజర్ న్యూస్ :** అన్నమయ్య జిల్లాలో సూక్ష్మ నీటిపారుదలపై రాష్ట్రస్థాయి అధికారి హరినాధ రెడ్డి శుక్రవారం సూక్ష్మ నీటిపారుదల అధికారులతో మరియు నీటిపారుదల కంపెనీల ప్రతినిధులతో జిల్లా సూక్ష్మ నీటిపారుదల అధికారి వారి కార్యాలయం నందు సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా హరినాథ్ రెడ్డి మాట్లాడుతూ 2023-24 ఆర్థిక సంవత్సరానికి జిల్లా కలెక్టర్ వారి ద్వారా రాయితీ పై మంజూరు చేయబడిన సూక్ష్మ నీటిపారుదల పరికరాలను రైతులకు సత్వరవమే అందించి రైతుల తోటలలో అమర్చాలని ఆదేశించారు. అదేవిధంగా, సూక్ష్మ నీటిపారుదల పరికరాల కొరకు రైతు వాటగా చెల్లించే సొమ్మును మధ్యవర్తుల ప్రమేయం లేకుండా నేరుగా రైతులు వారి ఫోన్ పే ద్వారా లేదా బ్యాంక్ నుండీ జిల్లా సూక్ష్మ నీటిపారుదల ఆధికారి కి చెల్లించే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. రైతులకు సూక్ష్మ నీటిపారుదల పరికరాల పై పూర్తి స్థాయిలో అవగాహన కల్పించాలని, గ్రామ సచివాలయాలలో పనిచేసే ఉద్యాన, వ్యవసాయ సహాయకులకు మరియు ఉద్యాన అధికారులను ఆదేశించారు. డ్రిప్ నీటిపారుదల పై రైతులకు అవాగహన కల్పించి, ఎరువుల వాడకాన్ని తగ్గించి, తద్వారా పెట్టుబడులు తగ్గించి, నాణ్యమైన ఉత్పత్తులు, అధిక దిగుబడులు పొందే విధంగా రైతులకు అవగాహన కలిపించాలని ఆదేశించారు. నీటి లభ్యత తక్కువగా ఉన్న టువంటి రాయచోటి పరిసర ప్రాంతాల్లో పంటల మార్పిడి పై దృష్టి సారించాలని, కూరగాయలు పూలు, మిరపకాయ, ఉల్లి తదితర పంటలు డ్రిప్ నీటిపారుదల ద్వారా సాగు చేసేలా రైతులకు అవగాహన కల్పించాలన్నారు. ఆదాయం వచ్చే పంటలపై రైతులకు అవగాహన కల్పించి, రాయచోటిని ఉద్యానవన హబ్ గా మార్చాలని సూచించారు.ఈ కార్యక్రమంలో జిల్లా సూక్ష్మ నీటిపారుదల అధికారి, వేంకటేశ్వర రెడ్డి, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.



# ఎరుకల హక్కుల పోరాట సంఘం సభ్యులను కించపరచడం మంచిది కాదు



ఆర్‌డిఓ ఆఫీస్‌లో వినతిపత్రం ఇస్తున్న దృశ్యం

**జమ్మలమడుగు మేజర్‌న్యూస్ :** ఎరుకల హక్కుల పోరాట సమితి నాయకులు నాగస్వరం యువరాజు పట్ల అనుచిత వ్యాఖ్యలు చేసిన జమ్మలమడుగు మండల డిప్యూటీ తహసిల్దార్ వేణుగోపాల్ ని సస్పెండ్ చేయాలని దళిత ప్రజా సంఘాల ఆధ్వర్యంలో ఆర్డీఓ కార్యాలయం ముందు నిరసన వ్యక్తం చేశారు.అనంతరం దళిత ప్రజా సంఘాల నాయకులు ఆర్డీఓ కార్యాలయ తహసీల్దార్ నిజాముద్దీన్ కి వినతిపత్రం అందచేశారు.ఈ సందర్బంగా యస్సి,ఎస్టీ విజిలెన్స్ మరియు మానిటరింగ్ కమిటీ సభ్యులు మేకల ఆంజనేయులు,రెడ్డి సేవా సంఘం నాయకులు పొలకళ శివ ప్రసాద్ రెడ్డి,యమ్మర్పియస్ సీనియర్ నాయకులు సుబ్బగాళ్ళ నరసింహులు, మాల మహానాడు జిల్లా అధ్యక్షులు కుందవరం పుష్పరాజు మాట్లాడుతూ జమ్మలమడుగు పట్టణం ఎరుకుల కాలనికి చెందిన నాగస్వరం యువరాజు ప్రజా సమస్యల పట్ల డిప్యూటీ తహసీల్దార్ వేణుగోపాల్ కి ఫిర్యాదు చేశారని ఆయన పట్ల అనుచిత వ్యాఖ్యలు చేయడం ఆయన అగ్రవర్ణ అహంకారానికి నిదర్శనమని సభ్య సమాజం సిగ్గుపడేలా ఎరుకుల హక్కుల పోరాట సమితి నాయకుడు నాగస్వరం యువరాజు పట్ల అనుచిత వ్యాఖ్యలు చేసిన డిప్యూటీ తహసీల్దార్ వేణుగోపాల్ ని తక్షణమే సస్పెండ్ చేయాలని దళిత ప్రజా సంఘాల నాయకులు డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో దళిత ప్రజా సంఘాల నాయకులు ఓరుగంటి పెద్దులయ్య,షేక్ షరీఫ్,కందుల రాజేష్,చెవిటి బాలస్వామీ,సుధాకర్ తదితరులు పాల్గొన్నారు

# మానవత్వం చాటుకున్న ప్రొద్దుటూరు సిఐలు



**ప్రొద్దుటూరు , మేజర్‌న్యూస్ :** ప్రొద్దుటూరు సిఐలు ఇబ్రహీం, రమణారెడ్డిలు గురువారం రాత్రి కడప మీటింగ్ ముగించుకొని ప్రొద్దుటూరుకు వస్తున్న సమయంలో సిబిఐటి సమీపంలో లారీ ద్విచక్ర వాహనం యాక్సిడెంట్ జరిగి ఉంది ద్విచక్ర వాహనంలో వెళ్తున్న వారిలో ఒకరు అక్కడే మరణించగ మరో వ్యక్తి కి గాయాలు కావడంతో అక్కడే 15 నిమిషాలు అవుతున్న ఏ ఒక్క వాహనం కూడా అటుగా రాకపోవడంతో , తమ వాహనాన్ని ఆపి తమ వాహనంలో వెంటనే గాయపడిన యువకుడ్ని ప్రొద్దుటూరు ప్రభుత్వ హాస్పిటల్ కు తరలించి దగ్గరుండి వైద్యం అందించినట్లు సమాచారము

# ఘనంగా ముగిసిన మాథ్స్ డే,రామానుజం జన్మదిన వేడుకలు

**అన్నమయ్య బ్యూరో,మేజర్‌న్యూస్ :** అన్నమయ్య జిల్లా రాయచోటి పట్టణంలోని భాస్కర్ ఇంజనీరింగ్ కాలేజ్ లో శుక్రవారం నేషనల్ మ్యాథ మెటిక్స్ డే ఘనంగా నిర్వహించారు. అదేవిధంగా రామానుజం పుట్టినరోజు వేడుకలను ఘనంగా చేపట్టారు ఈ వేడుకల్లో ముఖ్య అతిథిగా రాయచోటి లోని ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల ప్రిన్సిపాల్ శివ శంకర్, సురేంద్ర బాబు , రామకృష్ణ రామచంద్ర రెడ్డి రవిసింహ శంకరయ్య భాస్కర్ ఇంజనీరింగ్ కళాశాల కరస్పాండెంట్ భాస్కర్ మరియు కళాశాల సిబ్బంది పాల్గొన్నారు.



## నూతన బ్రో కాపీ కేఫ్‌ను ప్రారంభించిన వైయస్ మనోహర్ రెడ్డి



**పులివెందుల రూరల్ మేజర్ న్యూస్ :** పులివెందుల పట్టణంలో బిఎస్ఎన్ఎల్ కార్యాలయం సమీపంలో నూతనంగా బ్రో కాఫీ కేఫ్ నుశుక్రవారం మున్సిపల్ ఇన్చార్జి వైఎస్ మనోహర్ రెడ్డి మున్సిపల్ చైర్మన్ వరప్రసాద్ లు రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. అంతకు ముందుగా బ్రో కాఫీ కేఫ్ ప్రొప్రైటర్స్ సద్దాం, బాబాలు వారికి ఘన స్వాగతం పలికి దుశాల వాళ్ళతో పూలహారాలతో సత్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ టీ కేఫ్ కు వచ్చే వారిని మర్యాదపూర్వకంగా మాట్లాడి రుచికరమైన టీ ని అందించాలన్నారు. వ్యాపారం దినదిన అభివృద్ధి చెందుతుందన్నారు. ఈ కార్యక్రమంలో అంకాలమ్మ దేవస్థానం చైర్మన్ ప్రసాద్, బలిజ సంఘ అధ్యక్షుడు గూడూరు ప్రసాద్, ఉస్మాన్, బాబయ్య, బాలుడు , బాలి రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## ఆర్పీఎఫ్, సిసి టివిలు ఏర్పాటు చేయాలి



**ప్రొద్దుటూరు, మేజర్‌న్యూస్ :** ప్రొద్దుటూరు రైల్వే స్టేషన్ లో ఆర్పీఎఫ్ మరియు సిసి టివి ఏర్పాటు చేయాలని గుంతకల్ డివిజనల్ రైల్వే సభ్యుడు షమీర్ బాషా శుక్రవారం డివిజనల్ సెక్యూరిటీ కమీషనర్ ని కలిసి వినతి పత్రం అందజేశారు. డీఎస్సీ అతి త్వరలో ఈ సమస్యల పరిష్కారం చేస్తామని హామీ ఇచ్చారని తెలిపారు.బయట నుండి వచ్చి మద్యం సేవిస్తున్నారని తాగిన తర్వాత వైన్ బాటిళ్లు అక్కడే పడేస్తున్నారని ప్రయాణీకులు చాలా ఇబ్బంధికి గురి అవుతున్నారని ఒక నేల కిందట తల్లి కూతురికి జరిగిన సంఘటన గురించి వివరించానని షామీర్ బాష డీఎస్సీ దృష్టికి తెలిపిన వెంటనే సానకులంగా స్పదించారని, రైల్వే ప్రయాణికులకు అన్నీ విధాలుగా అండగా ఉంటామని డీఎస్సీ భరోసా ఇచ్చారని వివరించారు.

## సమగ్ర శిక్షా కాంట్రాక్టు ఉద్యోగుల నిరవధిక దీక్షకు కాంగ్రెస్ సంఘీభావం

**రాయచోటి, మేజర్ న్యూస్:** విద్యాశాఖలో పని చేస్తున్న సమగ్ర శిక్ష ఉద్యోగుల సమస్యల పరిష్కారంలో రాష్ట్ర ప్రభుత్వం విఫలమైందని డిసిసి చీఫ్ సెక్రటరీ అమీర్ భాషా అన్నారు.శుక్రవారం కలెక్టరేట్ ఎదుట సమగ్ర శిక్ష కాంట్రాక్టు ఉద్యోగులు నిరవధిక దీక్షాశిభిరానికి వచ్చి వారికి కాంగ్రెస్ పార్టీ తరఫున ఆయన మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ ప్రజా వ్యతిరేక ప్రభుత్వంలో సకాలంలో జీతాలు కూడా చెల్లించలేని దుస్థితి ఏర్పడిందని చెప్పారు .చేసిన పనికి కనీస వేతనం కూడా అందడం లేదని తమ దుర్భర జీవితాన్ని రాష్ట్ర ప్రభుత్వానికి తెలియజేయాలని ఈనెల 20 నుండిఎస్ఎస్ఏచేయుచున్న సమ్మెకు ఇంతవరకు ప్రభుత్వం స్పందించకపోవడం బాధాకరం అన్నారు.ఈపీఎఫ్, ఈఎస్ఐ, మెరుగైన హెల్త్ స్కీము, ఖచ్చితమైన జాబ్ చాట్ ఇవ్వాలని, కారుణ్య నియామకాలు, మహిళా ఉద్యోగులకు చైల్డ్ కేర్ లీవులు మంజూరు చేయాలని పార్ట్ టైం జాబ్, టెంపరరీ జాబ్ చేయుచున్న వారికి కూడా కాంటాక్ట్ పద్ధతిలో తీసుకొని పెండింగ్ లో ఉన్న ఎక్స్గ్రేషియాను వెంటనే చెల్లించాలని ఆయన డిమాండ్ చేశారు.




## నేడు కరువు పై శాంతియుత నిరసన

### నియోజకవర్గ రైతులకు సాయినాథ్ శర్మ పిలుపు..



**కమలాపురం మేజర్‌న్యూస్ :** రైతులంతా తరలి వచ్చి తాండవిస్తున్న కరువు పరిస్థితులను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకు వెళ్లేందుకు శాంతి యుతంగా నిరసన తెలిపేందుకు తరలిరావాలని తెలుగు నాడు ప్రజాసేవ సమితి అధ్యక్షులు రాష్ట్ర మాజీ టిడిపి కార్యదర్శి కాశీభట్ల సత్య సాయినాథ్ శర్మ పిలుపునిచ్చారు, శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ నియోజకవర్గంలోని ఆరు మండలాల్లో కరువు పరిస్థితులు తీవ్ర రూపం దాల్చి పెట్టిన పెట్టుబడులు కూడా దక్కని పరిస్థితులు ఏర్పడ్డాయి అన్నారు, ఆరు మండలాలను కరువు ప్రాంతంగా ప్రభుత్వం ప్రకటించకపోవడం తీరని అన్యాయం అన్నారు, మూడు రోజులు పాటు కడప జిల్లా పర్యటనలో భాగంగా శనివారం వస్తున్న రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి నియోజకవర్గంలో ఉన్న విమానాశ్రయం నుంచి వెళ్తున్న సందర్భంగా రైతాంగమంతా తరలివచ్చి విమానాశ్రయం వద్ద కరువు పరిస్థితులను సీఎం దృష్టికి తీసుకువెళ్లి నిరసన కార్యక్రమం నిర్వహిద్దామన్నారు, గత మూడు నాలుగు ఎళ్లుగా పంటల బీమా రాకపోవడం అతివృష్టి అనావృష్టి కారణంగా రైతులు పెట్టిన పెట్టుబడులకు కనీస దిగుబడులు కూడా చేతికి అందకపోవడం తదితర సమస్యలతో రైతులు దిక్కుతోచని పరిస్థితిని ఎదుర్కొంటున్నారన్నారు, చేసిన అప్పులు తీర్చలేక గత వారం క్రితం ఇద్దరు రైతులు ఆత్మహత్య చేసుకున్నారని గుర్తు చేశారు, రైతు కూలీల సైతం దూర ప్రాంతాలకు సైతం వలసవెళ్లాల్సినపరిస్థితులు నెలకొంటున్నా యన్నారు, ఈ పరిస్థితి ఇలాగే కొనసాగితే కమలాపురం నియోజకవర్గంలో పాలమూరుగా తయారు కావడానికి ఇంకెన్ని రోజులో పట్టవన్నారు, రైతాంగ సమస్యలను తక్షణమే పరిష్కరించి నియోజకవర్గంలోని ఆరు మండలాలను కరువుగా ప్రకటించి పంట రుణాలను మాఫీ చేసి కొత్త రుణాలు మంజూరు చేయాలన్నారు, అలాగే ఉచితంగా ఎరువులు విత్తనాలు క్రిమి సంహారక మందులను అందించి రైతులను ఆదుకోవాలి అన్నారు..

## స్టేట్ బ్యాంక్ సేవలు సద్వినియోగం చేసుకోండి

### చీఫ్ మేనేజర్ శ్రీనివాసరావు

**పోరుమామిళ్ల మేజర్‌న్యూస్ :** మాబ్యాంక్ అందిస్తున్న సేవలను రైతులు, మహిళ సంఘాలసభ్యులు, కస్టమర్లు వినియోగించుకోవాలని స్టేట్ బ్యాంకురీజినల్ ఆఫీసు, చీఫ్ మేనేజర్(క్రెడిట్ యన్ పియె) గట్టే శ్రీనివాస రావు పేర్కొన్నారు. కడపజిల్లా పోరుమామిళ్ళరంగసముద్రం బ్రాంచ్ స్టేట్ బ్యాంక్ ఆధ్వర్యంలో పోరుమామిళ్ళ మండలం లోని కొత్రవాటిపల్లె, ముసలరెడ్డిపల్లె, దుగ్గాయపల్లె, సిద్ధనకిచ్చాయిపల్లె గ్రామాల రైతులు, మహిళా సంఘాల ప్రతినిధులతో కొత్రపాటిపల్లి సచివాలయ రైతుభరోసా కేంద్రంలో అంగరంగ వైభవం గాజాతీయ రైతు దినోత్సవాన్ని నిర్వహించారు.ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులకు స్టేట్ బ్యాంక్ ఆధ్వర్యంలో విరివిగా లోన్లు,ఇతర సేవలు అందిస్తున్నామన్నారు. అందరూ సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో రంగసముద్రం బ్యాంక్ మేనేజర్ నరేంద్ర పాల్గొని, రైతులను ద్దేశించి మాట్లా డుతూ ఈ సమాజం లో రైతుల యొక్క ప్రాముఖ్యతను, వారి సేవలను కొనియడారు. వివిధ స్కీం లను వివరించారు. కొద్ది మంది రైతలను, మహిళా రైతుల ను ఈసందర్భంగా శాలువాల తో, పుష్పగుచ్చా లలో ఘనంగాసన్మానిం చారు.ఈకార్యక్రమంలో కొత్రపాటి పల్లె సర్పంచ్ , స్టేట్ బ్యాంక్,వారి సిబ్బంది పాల్గొన్నారు.



## ఘనంగా ఇసుకనూతనపల్లి కుమార్ జన్మదిన వేడుకలు

### – కురవంక సర్పంచ్ పసుపులేటి చలపతి ఆధ్వర్యంలో సంబరాలు

**మదనపల్లె,మేజర్‌న్యూస్ :** మదనపల్లి పట్టణం,ఇసుకనూతనపల్లికి చెందిన యువ నాయకులు కుమార్ జన్మదిన వేడుకలు గురువారం రాత్రి అంగరంగ వైభవంగా జరిగాయి.కురవంక సర్పంచ్ పసుపులేటి చలపతి సమక్షంలో చిప్పిలిలోని ఆయన నివాస గృహంలో భారీగా కేక్ కటింగ్ నిర్వహించారు. వరుణ్,విష్ణు,ఉమా మహేష్ ఆధ్వర్యంలో ఈ కేక్ కటింగ్ కార్యక్రమం ఘనంగానిర్వహించారు.అక్కడేబాణాసంచాపేలుళ్లపేల్చి సంబరాలు జరుపుకున్నారు.కురవంక సర్పంచ్ చలపతి,మాజీ సర్పంచ్ పార్వతమ్మ దంపతులకు కుమార్‌కేక్ తినిపించి వారి నుండి ఆశీర్వాదం పొంది జన్మదిన శుభాకాంక్షలు అందుకున్నారు.అదేవిధంగా బెంగళూరు రోడ్డులోని పెట్రోల్ బంకు వద్ద జంగాలరాజేష్‌ఆధ్వర్యంలోకేక్ కటింగ్ జరిగింది.కేక్ ను కుమార్ కు తినిపించి శుభాకాంక్షలుతెలిపారు.ఇక్కడకూడాపెద్దఎత్తునసంబరాలునిర్వహించారు. కుమార్‌పుట్టినరోజువేడుకల్లోబోయకొండఆలయకమిటీమాజీ సభ్యులు కను గొండ,సీనియర్‌పాత్రికేయులువి.విరాజు,శ్రీధర్‌పలువురుయువకులు పాల్గొన్నారు.



## 38 వ రోజు బాబు షూరిటీ.. భవిశ్యత్తుకు గ్యారెంటీ ,సంక్షేమం. అభివృద్ధి చంద్రబాబుతోనే సాధ్యం..



**ప్రొద్దుటూరు ప్రతినిధి మేజర్‌న్యూస్ :** సంక్షేమం, రాష్ట్రాభివృద్ధి మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుదుతోనే సాధ్యం అని మాజీ ఎమ్మెల్యే నంద్యాల వరదరాజుల రెడ్డి తెలిపారు. శుక్రవారం బాబు షూరిటీ.. భవి శ్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమంలో భాగంగా 38వ రోజు ఆయన మున్సిపాల్టీ పరిధిలోని 2వ వార్డు బుడాయపల్లె, బొల్లవరం విధులలో తెలుగుదేశం పార్టీ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాల ముందస్తు మేనిఫెస్టోను ఇంటింటా వివరించి కరపత్రాలు అందించారు. రాబోయే ఎన్నికలలో తెలుగుదేశం పార్టీకి ఓటు వేసి మరొక్కసారి చంద్రబాబును ముఖ్యమంత్రిని చేసుకోవాలన్నారు. చంద్రబాబు అన్ని వర్గాల ప్రజలను దృష్టిలో పెట్టుకొని సూపర్ సిక్స్ పథకాలను ప్రవేశపెట్టారని అన్నారు. ఈ కార్యక్రమంలో యువనాయకులు నంద్యాల కొండారెడ్డి, మాజీ ఎమ్మెల్సీ ఇచ్చులపులయ్య, మాజీ మున్సిపల్చైర్మెన్ ఆసం రఘురామిరెడ్డి, సిద్ధారెడ్డి, నాగమునిరెడ్డి, ఘంటసాల వెంకటేశ్వరు, బచ్చల వీర ప్రతాప్. సాణ్యం నాగమునిరెడ్డి, శ్రీధర్రెడ్డి, ధనిరెడ్డి శ్రీనివాసులరెడ్డి, గంగుల భాస్కర్రెడ్డి, రాజేశే టెడ్డి శివరామిరెడ్డి, గొంగది. భాస్కర్ రెడ్డి, దస్తగిరిరెడ్డి, పెద్దనరసింహారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## దయ్యం బాబాయ్" సినిమా పోస్టర్ ను ఆవిష్కరించిన ఎమ్మెల్సీ ఆర్. రమేష్ యాదవ్

**ప్రొద్దుటూరు, మేజర్ న్యూస్ :** పట్టణంలోని శ్రీరాముల పేటలోని ఎమ్మెల్సీ కార్యాలయంలో ప్రముఖ నవలా రచయిత, సామాజిక కార్యకర్త, జర్నలిస్ట్ అయిన ఖలందర్ దర్శకత్వంలో ఈ సినిమా రూపొందుతోన్న దయ్యం బాబాయ్– ఓ తాగుబోతు దయ్యం గాడి కథ పోస్టర్ ను ఎమ్మెల్సీ రమేష్ యాదవ్ శుక్రవారం ఆవిష్కరించారు. కామెడీ హర్రర్ ఎంటర్టైన్మెంట్ సినిమాగా రూపొందిస్తున్నామని, ఇందుకుగాను" నా సీమ సినీ ఫ్యాక్టరీ" అనే సంస్థను స్థాపించి, ఒక టీం ద్వారా పక్కా ప్రణాళిక ప్రకారం ఈ సినిమాను ఐదు నెలల కాలంలో రూపొందించి, వెబ్ సిరీస్ గా రిలీజ్ చేయనున్నామనీ, ట్యాలెంట్ ఉన్నవారిని ప్రోత్సహిస్తామని, ఖలందర్ అన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ రమేష్ యాదవ్ మాట్లాడుతూ పరుగు లాంటి జీవన ప్రయాణంలో హాస్యం అనేది ఒక టానిక్ లా పనిచేస్తుందని, దయ్యం బాబాయ్ అనేది ఓ కామెడీ ఎంటర్టైనర్ గా రూపొందించబడడం తనకు చాలా సంతోషంగా ఉందని అంటూ దీనికి సంబంధించి అన్ని రకాల సహాయ సహకారాలను తాను అందిస్తానని అన్నారు. అనుకున్న విధంగా, గొప్పగా ఈ సినిమా ఖలందర్ చేతులమీదుగా రూపొందుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో రవి ఆచారి, సెల్వం సుధాకర్, ముజమ్మిల్, ముస్తాఖ్ పాల్గొన్నారు.



# జనవరి 4న ఈశ్వర దేవి ఆరాధన మహోత్సవాలు



**చిట్వేలి మేజర్ న్యూస్ :** అన్నమయ్య జిల్లా చిట్వేలి మండలం మండల కేంద్రంలోని అగ్రహారం గ్రామంలో జనవరి 4వ తేదీ శ్రీ పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వాముల వారు మనమరాలు ఈశ్వరి దేవి ఆరాధన మహోత్సవాలు ప్రారంభమవుతా యని నిర్వాహకులు తెలియజేశారు. అమ్మ మాల ధరించిన వారు 42 రోజులపాటు ఎంతో నిష్టతో అతి పవిత్రంగా అమ్మను ఆరాధిస్తూ 42వ రోజుఅగ్రహారం గ్రామంలోని రంగయ్య స్వాముల వారిచే నిర్మితమైన ఈశ్వరమ్మ ఆశ్ర మానికి అత్యంత భక్తితో రాష్టం నలుమూలల నుంచి భక్తులు వస్తారని వచ్చిన భక్తాదులందరికి సరైన వసతులు కల్పించవలసిన బాధ్యత చిట్వేలి పుర ప్రజల పైన ఉందని ఈశ్వరమ్మ ఆరాధన మహో త్సవాలురాష్ట్రవ్యాప్తంగాకెఎస్ అగ్రహారం కేంద్రంగా జరుగుతాయని ఆధ్యాత్మిక కేంద్రానికి ఈశ్వరమ్మ ఆశ్రమానికి రాష్టస్థాయిలో గుర్తింపు ఉంది కాబట్టి ఉత్సవాలను జయప్రదం చేయవలసిందిగా నిర్వాహకులు ప్రతి ఒక్కరికి విజ్ఞప్తి చేశారు యోగి అఖిలానంద స్వామి మరియు వారి శిష్యులు సిద్ధాంత స్వామి ఒంగోలు వారి ఆశీస్సులతో రంగయ్య స్వాముల వారి అనుగ్రహముతో ఉత్సవాలు జరుగుతాయని నాలుగు ,ఐదు తేదీలలో కార్యక్రమాలు ఉంటాయని ప్రతి ఒక్కరు కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయవలసిందిగా విజ్ఞప్తి చేశారు కె ఎస్అగ్రహారం మరియు నగిరిపాడు పంచాయతీలోని కుమ్మరిపల్లి వద్ద వెలసిన రంగయ్య స్వాములు వారి ఆశ్రమాలలో కార్యక్రమాలు వైభవంగా జరుగుతాయి అని నిర్వాహకులు తెలియజేశారు

# ప్రొద్దుటూరు రైల్వేస్టేషన్ కన్సల్టేటివ్ మెంబరుగా భూమిరెడ్డి భాస్కర్ రెడ్డి నియామకం



**ప్రొద్దుటూరు, మేజర్న్యూస్ :** ప్రొద్దుటూరు రైల్వేస్టేషన్కన్సల్టేటివ్ మెంబర్గా పట్టణానికి చెందిన, జిల్లా ఉపాధ్యక్షులు భూమిరెడ్డి భాస్కర్ రెడ్డి ని నియమించారని శుక్రవారం ఆయన ఒక ప్రకటనలో తెలిపారు. తనపై నమ్మకంతోతననుఈ పదవిలో నియమించి నందుకుగానూ కేంద్ర రైల్వే మంత్రి మాన్యశ్రీ అశ్వని వైష్ణవ్ కి, బి.జె.పి. జాతీయ కార్యదర్శి సత్యకుమార్ కి, రాష్ట్ర అధ్యక్షురాలు దగ్గుపాటి పురంధేశ్వరికి, జిల్లా అధ్యక్షులు వంగళ శశిభూషణ్ రెడ్డికి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కర్నాటి యల్లారెడ్డికి, జిల్లా ప్రధాన కార్యదర్శి జంగిటి సుబ్బారెడ్డికి ఈ సందర్భంగా ఆయన ధన్యవాదములు తెలిపారు.

# గణితంలో కనీస పరిజ్ఞానాన్ని పెంచుకోవాలి



## ప్రభుత్వ మహిళా కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ సలీం భాష

**కడప మేజర్ న్యూస్ :** గణిత శాస్త్రంలో కనీస పరిజ్ఞానాన్ని పెంచుకోవడం వల్ల ఉద్యోగ వ్యాపారం స్వయం ఉపాధి పొందడానికి ఉపయోగపడుతుందని కోటిరెడ్డి ప్రభుత్వ మహిళా కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ వి సలీం భాష అన్నారు శుక్రవారం గణిత శాస్త్ర నిపుణుడైన శ్రీనివాస రామానుజన్ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు డిసెంబర్ 22న గణిత శాస్త్ర దినోత్సవం జరుపుకోవడం ఆనవాయితీగా వస్తుందన్నారు గణిత శాస్త్రంలో శ్రీనివాస రామా నుజన్ చేసిన కృషి గురించి ఆయన ఆవి ష్కరణలను గణిత శాస్త్రంలో గొప్ప ఆలోచనలను తెలియజేశారు గణిత శాస్త్రం చదవడం వల్ల విద్యార్థులకు మార్కుల పరంగానే కాకుండానిజజీవితంలోకూడా చాలా ఉపయోగ కరంగాఉంటుందన్నారు ప్రతి విద్యార్థి తప్పనిసరిగా గణిత శాస్త్రంలో కనీస జ్ఞానాన్ని సంపాదించు కోవాలన్నారు గణిత శాస్త్ర విభాగాధిపతి డాక్టర్ గురువిరెడ్డి స్టూడెంట్ యూనియన్ వైస్ ప్రెసిడెంట్ డాక్టర్ జి విజయలక్ష్మి మాట్లాడుతూ లాజికల్ థింకింగ్ అలవర్చుకొని విద్యార్థులు తమ మేధస్సును మరింత పదును పెట్టుకోవాలన్నారు మ్యాథమెటిక్స్ విద్యార్థులు అంతా శ్రీనివాస రామానుజన్ ను ఆదర్శంగా తీసుకొని గణిత శాస్త్రంలో మరింత ప్రతిభను చాటాలన్నారు ఈ కార్యక్రమంలో డాక్టర్ కే శాలిని మాల్యాద్రి విద్యార్థులు పాల్గొన్నారు

